

## మావోయిస్టుల అంతం..
# అమిత్ షా పంతం

మార్చి 2026 నాటికి
మావోయిస్టులను నిర్మూలిస్తామని పునరుద్ఘాటన

- అడవిలో అణువణువు గాలిస్తున్న భద్రతా బలగాలు
- దండకారణ్యంలో ఎన్‌కౌంటర్ల జోరు
- పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్న మావోయిస్టులు
- అరణ్యంలో ఆత్మరక్షణలో అన్నలు

➤ 4వ పేజిలో..

www.ninadam.co.in

# నినాదం

TELANGANA

బుధవారం 12- 2 - 2025 | సంపుటి : 21 | సంచిక : 147

నిఖార్సైన జర్నలిజం

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

పేజీలు : 12 + 8
వెల : రూ. 7/-

## కండ్ల ముందే ఇసుక నిధి
# సర్కారు చూపేది?



మడక క్వారీ వద్ద శిథిలమైన టిజిఎండీసి వే బ్రిడ్జి,కంటెయినర్


## రాష్ట్రానికి రూ.600 కోట్ల గండి



- రెండేళ్లుగా రీచుల ఆదాయం గుండు సున్నా..
- సియం ఆశయానికి టీజీఎండీసి మంగలం
- వెయ్యి ఎకరాల పొలాల్లో ఇసుకమేటలు.
- కొంటెతనమెవరిది...?

“అంగట్లో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని” అన్న సామెతలా ఉంది ప్రస్తుతం ఈ వ్యవహారం. ఇసుకమేటలు ప్రభుత్వాదాయానికి ఎంతో దోహదపడుతున్న విషయం తెలిసిందే. రీచ్‌ల ద్వారా వచ్చే ఆదాయంతో రాష్ట్రం కొన్ని అభివృద్ధి పనులు చేయగలుగుతున్నదనేది కూడా నిజమే. అయితే ఓ రెండు నియోజకవర్గాల పరిధిలో ఉన్న ఇసుకమేటల వల్ల ఆదాయం రాకపోగా, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ఆరు వందల కోట్ల రూపాయల గండి పడ్డట్టుగా తెలుస్తుంది . వెయ్యి ఎకరాల పొలాల్లో పోసి ఉంచిన ఇసుక నిలువల వల్ల ఆ పొలాలు సర్వనాశనం కాగా.., అధికారుల ఆదేశాలు సైతం ఇక్కడ అమలు కావడం లేదు. రెండేళ్లుగా ఇసుక నిలువలు అలాగే ఉన్నా ఎందుకో రీచ్ ల ద్వారా ఇసుక తరలింపు జరగడం లేదు. అసలేం జరుగుతున్నది. ప్రభుత్వ ఆదాయానికి అడ్డుపడుతున్నది ఎవరు...? ఈ వ్యవహారంలో కొంటెతనం ఎవరిది...?

( ప్రత్యేక ప్రతినిధి, నినాదం)



**మహానగరవాసులపై**
### నిర్మాణభారం

హైదరాబాద్ జంటనగరాల్లోని గృహ నిర్మాణదారులకు వీలైన మేర వ్యయాన్ని తగ్గించాలనే సియం రేవంత్ రెడ్డి సంకల్పానికి ఇక్కడి ఈ క్వారీలు నిలిచిపోవటంతో విఘాతం గలిగింది. అప్పటివరకు టన్నుకు రూ1100 నుండి రూ 1200 లకు లభించిన ఇసుక, రూ2000 నుండి రూ 2500 ల వరకు పెరిగింది.దీంతో హైదరాబాద్ జంటనగరాలకు చెందిన వినియోగదారులకు ఇది భారంగా మారి నిర్మాణ రంగం కుంటుపడింది.

పెద్దపల్లి,మంథని నియోజక వర్గాల్లోని ఇసుక క్వారీలలో రెండేళ్లుగా ఎలాంటి ఆపరేషన్స్ జరగడం లేదు. ఈ నేపథ్యంలో ఇసుక కాంట్రాక్టర్లు టీజీఎండిసి అధికారులు అక్కడ కనబడడం లేదు.ఇసుక నిల్వలకోసం సుమారు వేయి ఎకరాలు ఇచ్చిన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇంత జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు.కోట్లాది రూపాయల ఆదాయాన్ని ఎందుకు ఫణంగా పెడుతున్న దనేది అందర్నీ కలవరపెడు తున్న ప్రశ్న.

**క్వారీకి 40 ఎకరాలు.**

మానేరు నది పారుతున్న ప్రాంతాలలో ప్రభుత్వం కొన్ని ఇసుక క్వారీలకు అనుమతిం చింది. అందులో పెద్దపల్లి, మం థని క్వారీలు కూడా ఉన్నాయి. ఈ క్వారీల వద్ద ఇసుక వేలం నిర్వహించి ప్రభుత్వం ఆన్లైన్ ద్వారా ఇసుకను ప్రజలకు పంపిణీ చేస్తుంది. ఇందుకుగాను ప్రభుత్వానికి భారీగా ఆదాయం వస్తుంది. ఈ నేపథ్యంలో ఈ ఇసుక నిల్వల కోసం ఆ ప్రాంతానికి చెందిన రైతులకు నుండి ఒక్కో క్వారీ కి 40 ఎకరాలు చొప్పున అధికారులు రైతుల నుండి భూమిని సేకరించారు. దాదాపు 25 క్వారీలు అక్కడ ఏర్పాటు చేయగా వేయి

➤ 2వ పేజిలో..

భారీ ఇసుక మేటలతో నిండిన గుండ్లపల్లి పంటపొలాలు

## హౌసింగ్ భూముల రక్షణకు
# ద్విముఖ వ్యూహం

### రెండు సంస్థల నుంచి
### 18 ఎకరాలు స్వాధీనం
### రూ. 25కోట్లతో ప్రహరీల నిర్మాణం




ప్రభుత్వ భూములను అక్రమంగా కబ్జా చేసే కబ్జాదారుల ఆటలికసాగవు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హౌసింగ్ బోర్డు, డెక్కన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ( దిల్) భూముల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ద్విముఖ వ్యూహాన్ని అవలంభిస్తుంది. ఒకవైపు ఉన్న భూములను పరిరక్షిస్తూనే మరోవైపు గతంలో ఆక్రమణలకు గురైన భూములను తిరిగి దక్కించుకునేందుకు నడుం బిగించింది. అలాగే ఈ దిశగా ఇప్పటికే చేపట్టిన చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. అల్పాదాయ, మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి వర్గాలకు ఇళ్లు నిర్మించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం హౌసింగ్ బోర్డును ఏర్పాటు చేసింది. హౌసింగ్ బోర్డు , దిల్ పరిధిలో వేల ఎకరాల భూములు ఉన్నాయి. ప్రధానంగా హైదరాబాద్ , రంగారెడ్డి, మేడ్చల్ పరిధిలోనే ఐదు వందల ఎకరాల వరకూ ఉన్నాయి.

- హైదరాబాద్, (నినాదం)

➤ 3వ పేజిలో..



Mangalpally Sy.No 162 (package No.9) South Division

## రైతుల కోసం
## ఎంతటి పోరాటాలైనా
# సిద్ధం
### మాజీ మంత్రి తన్నీరుహరీశ్‌రావు

**సిద్దిపేట, (నినాదం):** రైతుల కోసం ఎంతటి పోరాటాలు చేయటానికైనా సిద్ధంగా ఉన్నామని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని హరీష్‌రావు ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రైతుల కోసం తాము నిరంతర పోరాటం కొనసాగిస్తామని, రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. మంగళవారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం సలేంద్రి గ్రామంలో రంగనాయక సాగర్ కాలువను పరిశీలించారు. కాలువలో ప్రవహిస్తున్న గోదావరి జలాలను చూసి సంతోషించారు. రైతులకు సాగునీరు అందడంపై హర్షం వ్యక్తం చేస్తూ, కాలువ పక్కన ఆగి సెల్ఫీ దిగారు. అనంతరం స్థానిక రైతులతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెట్టుపల్లి గ్రామంలోని పొద్దుతిరుగుడు (సన్‌ఫ్లవర్) తోటలను సందర్శించి,



➤ 2వ పేజిలో..

**కులగణనలో పాల్గొని వారు**
## బీసీలపై
# ప్రేమనా..?

### ముందు కులగణనలో పాల్గొనండి

కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు పత్రాలను పంపిన మంత్రి పొన్నం



**కరీంనగర్, (నినాదం):** బీసీలపై ప్రేమ కురిపిస్తున్న బీఆర్ఎస్ నేతలు, మాజీ ముఖ్యమంత్రి, మంత్రులు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ముందుగా కులగణనలో పాల్గొనాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా కులగణన దరఖాస్తులను వారికి పంపారు. ఈ సందర్భంగా మంగళవారం కరీంనగర్‌లో మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ముందు మీరు కులగణనలో పాల్గొని.. అప్పుడు మాట్లాడాలన్నారు. బలహీన వర్గాలకు న్యాయం జరగడం ఇష్టం లేదా అని ప్రశ్నించారు. బీజేపీ, బీఆరెస్‌కు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉందా.. చేతగకపోతే నోరు మూసుకుని కూర్చోవాలన్నారు.

# చెల్లి కవితను చూసి నేర్చుకోవాలి

### కేటీఆర్‌తోపాటు ఆయన ఫ్యామిలీ దరఖాస్తుపై మంత్రి రీ కౌంటర్



**హైదరాబాద్, (నినాదం):** సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే మళ్లీ నిర్వహించాలంటే.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు ఆయన ఫ్యామిలీ దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే మళ్లీ నిర్వహించాలంటూ కేటీఆర్.. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి కొండా సురేఖ మంగళవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. రీ సర్వే అని కేటీఆర్ అంటున్నారని.. అయితే ఆయన తన చెల్లి కల్వకుంట్ల కవితను చూసి నేర్చుకోవాలని సూచించారు.

➤ 2వ పేజిలో..



## మధ్యప్రదేశ్‌లో
# ఘోర రోడ్డు ప్రమాదం..

➤ 2వ పేజిలో..

### మినీ బస్సును ఢీకొట్టిన సిమెంట్ ట్రక్కు.... ఎనిమిది మంది మృతి

**ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం రేవంత్**

హైదరాబాద్ నుంచి కుంభమేళాకు వెళ్లి వస్తున్న మినీ బస్సు సిమెంట్ ట్రక్కును ఢీకొట్టిన సంఘటనలో ఎనిమిది మంది మృతి చెందారు.. ఈ సంఘటన మధ్యప్రదేశ్‌లో జరిగింది. మృతులు నాచారంలోని కార్తికేయ నగర్, రాఘవేంద్రనగర్ వాసులుగా తెలుస్తోంది. మృతులు నవీన్, బాలకృష్ణ, సంతోష్, శశికాంత్, రవి, ఆనంద్, మల్లారెడ్డిలుగా గుర్తించారు. మొత్తం మూడు బస్సుల్లో కుంభమేళాకు యాత్రికులు వెళ్లారు. ప్రమాదానికి గురైన బస్సు నెం. ఏపీ29 డబ్ల్యూ 1525గా గుర్తించారు. ప్రమాద సమయంలో మినీ బస్సులో మొత్తం 14మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలియగానే ఘటన స్థలానికి జబల్‌పూర్ ఎస్పీ, కలెక్టర్ చేరుకున్నారు.

- హైదరాబాద్, (నినాదం)

## ఆఫీసుల్లో ఫైళ్ల క్లియరెన్స్‌లో
# వేగం పెంచాలి
### పనుల్లో పారదర్శకత పాటించండి..



### ఫైళ్లు పెండింగ్‌లో ఉండకూడదు
### అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు సీరియస్

**అమరావతి, (నినాదం):** ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ–ఆఫీసులో ఫైళ్లు క్లియరెన్సులో వేగం పెరగాలని, ఫైళ్లు ఎక్కడికక్కడ క్లియర్ కాకుండా ఆగిపోతున్నాయనేదానిపైన కార్యద ర్శులు, శాఖల విభాగాధిపతులు సమీక్ష చేసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఆలస్యానికి గల కారణాలు తెలుసుకుని వాటిని తొల గించి ఫైళ్లు త్వరితగతిన పరిష్కారం చేయాలన్నారు. ఫైళ్లలో ఆర్థిక, ఆర్థికేతర అనే రెండు రకాల ఫైళ్లుంటాయని, ఆర్థికేతర ఫైళ్ల పరిష్కారంలో ఫైళ్లు ఎట్టి పరిస్థితిలోనూ పెండింగ్‌లో ఉండకూడదన్నారు. ఆర్థిక పరమైన ఫైళ్లు అయితే ఆయా శాఖల్లోని బడ్జెట్ తదితర అంశాలను సమీక్షించుకుని ఫైళ్లను త్వరితగతిన సమీక్షించాలన్నారు.

➤ 5వ పేజిలో..

## జేఈఈ మెయిన్
# ఫలితాలు విడుదల..
### వెబ్‌సైట్‌లో స్కోర్ కార్డ్స్



**న్యూఢిల్లీ, (నినాదం):** జేఈఈ మెయిన్స్ 2025 సెషన్–1 ఫలితాలు విడుదలయ్యాయి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఫలితాలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫలితాలను చెక్ చేసుకుని స్కోర్ కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఎన్టీఏ తెలిపింది.

➤ 4



**బడ్జెట్ కసరత్తులో**
## ఆర్థికమంత్రి
# కేశవ్ బిజీ

కొత్త అయినా రాజకీయ అనుభవంతో కసరత్తు

➤ 4వ పేజిలో..

## మూడురెట్లు పెరిగిన
## శిలాజేతర ఇంధన వినియోగం

➤ 2వ పేజిలో..



సౌర ఉత్పత్తి సామర్థ్యం రెట్టింపుతో మూడోదేశంగా గుర్తింపు
వార్షికోత్సవాలను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ

**పాతబస్తీలో మెట్రో విస్తరణ**
# ఆపాలి

పురాతన కట్టడాలకు ప్రమాదమంటూ వ్యాజ్యం
17కు విచారణ వాయిదా వేసిన హైకోర్టు

02



## ఉపఎన్నికలు
# ఖాయం
### మాజీ సీఎం కేసీఆర్

➤ 2వ పేజిలో..



**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ జోస్యం చెప్పారు. స్టేషన్ ఘన్‌పూర్‌లో ఉప ఎన్నిక వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఉప ఎన్నికల్లో కడియం శ్రీహరి ఓటమి తప్పదని ఆయన స్పష్టం చేశారు. తాడికొండ రాజయ్య మళ్లీ ఎమ్మెల్యేగా గెలుస్తారన్నారు.

## పేలిన మందు పాతర..
ముగ్గురు సైనికుల మృత్యువాత..!

02

**అకునూర్ సెక్టార్ ప్రాంతంలో ఘటన**



# సిఎంతో మందకృష్ణ భేటీ
### ఎస్సీవర్గీకరణ నివేదకలో లోపాలున్నట్లు వెల్లడి

**హైదరాబాద్, (నినాదం):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం సీఎం రేవంత్‌తో ఆయన భేటీ అయ్యారు. వర్గీకరణ పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించారని కృతజ్ఞతలు తెలిపారు. అయితే కొన్ని లోపాలు ఉన్నాయంటూ ఆయన సిఎం దృష్టికి తీసుకుని వెళ్లారు.

➤ 2వ పేజిలో..



**Summer Effect**



## భానుడి
# భగభగలు
### పలు ప్రాంతాల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, (నినాదం):** వేసవి ప్రారంభానికి ముందే సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఉదయం 8 గంటల నుంచే భానుడు దంచి భగ్గభగమంటున్నాడు. చాలా ప్రాంతాల్లో 35 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కాగా, రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్‌తో పాటుగా.. తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో రాబోయే మూడు నుండి 5 రోజుల పాటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని చెప్పారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 38 డిగ్రీల సెల్సియస్‌కు, ఇతర జిల్లాల్లో 40 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగే అవకాశం ఉందన్నారు.

02

సంపాదకీయం

### అవినీతి రాజకీయాలను

# ప్రజలే పాతరేయాలి !

వివిధ కేసుల్లో ఉన్న ప్రజాప్రతినిధులను తక్షణం రాజకీయాలకు దూరంగా చేయాల్సిన అవసరాన్ని తాజాగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రజాస్వామ్యవాదులను, లేదా భారత ప్రజలను హెచ్చరించింది. చట్టాలు చేసే ప్రజాప్రతినిధులు నేరస్తులు అయివుంటే ఆ చట్టాలు ఎలా ఉంటాయో ఊహించుకోవాలి. చట్టాలను తుంగలో తొక్కుతున్న వైనం చూస్తున్నాం. కోర్టు తీర్పులను కాలరాస్తున్న నేతలను చూస్తున్నాం. ఇలాంటి సమయంలో సుప్రీం ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ప్రజలకు కనువిప్పు కావాలి. అవినీతి, క్రిమినల్ రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలంతా చైతన్యం కావాలి. మాకొద్దీ దగుల్బాజీ రాజకీయమని నినదించాల్సి ఉంది. మరో అన్నా హజారే లాగా ఉద్యమించాల్సి ఉంది. ప్రజలు తమ దేశం కోసం లేదా అవినీతి లేని రాజకీయం కోసం కొంత సమయం వెచ్చించాల్సి ఉంది. చిన్న లంచం తీసుకుంటేనే అరెస్ట్ చేసి బొక్కలో వేస్తున్న మనం..ఇప్పుడు క్రిమినల్ కేసులు, డబ్బులు స్వాహా చేసిన వారిని, ప్రజాధనం లూటీ చేసిన వారిని రాజకీయాల్లో కొనసాగించడం అవసరమా అన్నది చర్చించాలి. ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతంపై సుప్రీం కోర్టులో సోమవారం విచారణ జరిగింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సమర్పించిన నివేదికను ధర్మాసనం పరిశీలించింది. 42 మంది లోక్‌సభ ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, కొన్ని చోట్ల ప్రజాప్రతినిధులపై 30 ఏళ్లుగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అమికస్ క్యూరీ తన నివేదికలో పేర్కొన్నారు. దేశంలో చాలా చోట్ల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు లేవన్నారు. నిజానికి చట్టాలు చేసే పార్లమెంట్, అసెంబ్లీలో క్రిమనల్స్ లేదా కేసులు ఉన్నవారు మంచి చట్టాలు చేస్తారని అనుకోవడానికి లేదు. బెయిల్‌పై ఉన్న జగన్ ఐదేళ్లు సిఎంగా పాలన చేశారు. ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేశారు. తొమ్మిదిన్నరేళ్లు సిఎంగా ఉన్న కెసిఆర్ అనేక ఆర్థిక అవతవకలకు పాల్పడ్డారు. ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయనే అన్నాహజారే జనలోక్‌పాల్ బిల్లు తేవాలని డిమాండ్ చేశారు. కానీ కోర్టు కేసుల్లో ఉన్న నేతలు మళ్లీ మళ్లీ ఎన్నికవుతూ...ఈ సదాశయాన్ని తుగంలో తొక్కారు. తమ విలాసాలకు డబ్బులు విచ్చలవిడిగా ఖర్చు చేశారు. అందుకు కేజ్రీవాల్ నివాసం, విశాఖలో జగన్ కట్టించిన విలాసవంతమైన భవనాలే నిదర్శనం. ప్రజలు తిండికి, గుడ్డకు కష్టపడుతుంటే ..ప్రజాధనంతో జల్సాలు చేసే నేతలు దేశానికి అవసరమా అన్నది ప్రజలే ఆలోచించాలి. ఇకపోతే కేసులు ఎదుర్కొంటున్న నిందితులు ఏళ్లుగా విచారణకు రాకపోవడం, పదేపదే వాయిదాలు కోరుతుండటం జాప్యానికి మరో కారణమని నివేదికలో పొందుపరిచారు. దీనిపై సుప్రీం కోర్టు ధర్మాసనం స్పందిస్తూ క్రిమినల్ కేసులుంటే ఉద్యోగంలో చేరేందుకే అనర్హులని, అలాంటిది ప్రజా ప్రతినిధులుగా ఎలా అర్హులవుతారని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, దానికి అనుగుణంగా ఉన్నత పరిష్కారం ఆలోచించాలని కూడా సూచించింది.

సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికి కొన్ని ర ష్ట్రాల్లో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయకపోవడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. నిజానికి సుప్రీం వెలిబుచ్చిన అభిప్రాయాన్నే ఆనాడు అన్నాహజారే వెలిబుచ్చారు. రాజకీయ అవినీతిని తరిమేందుకు ప్రత్యేక కోర్టులు లేదా జనలోక్÷–పాల్ రావాలని డిమాండ్ చేశారు. నేను అవినీతికి వ్యతిరేకమని అంటున్న మోడీ కూడా దీనిగురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇకపోతే రాజకీయ నేతలు తెలివిలో ఆరితేరారు. లాలూప్రసాద్పై కేసు రాగానే ఆయన భార్యను రంగంలోకి దింపారు. తరవాత కుమారుడు రంగంలోకి దిగాడు. శిక్షపడిన వారిని పార్టీ పదవుల్లో ఉండరాదని చెబితే వారు తమ భార్యల ద్వారానో, మరెవరి ద్వారానో రిమోట్ కంట్రోల్‌తో పార్టీని నడిపిస్తున్నారు. అందువల్ల అన్ని రకాల పరిస్థితులను ఊహించి, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, మేం తీసుకునే నిర్ణయం లోపభూయిష్ఠంగా ఉండరాదు. అలా ఉంటే తీర్పు ఎలాంటి ప్రభావం చూపకపోగా, వ్యవస్థపై ప్రజలు మరింతగా విశ్వాసం కోల్పోతారని కూడా సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. అందుకే రాజకీయాలు నేరమయం కావడం తీవ్ర అంశమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. క్రిమినల్ కేసుల్లో దోషిగా తేలినవారు పార్లమెంటుకు ఎలా వస్తారని విస్మయం వ్యక్తం చేసింది. 42 శాతం మంది సిటింగ్ సభ్యులపై పెండింగ్ కేసులుండడం సిగ్గుచేటని తెలిపింది. శిక్షపడ్డ ప్రజాప్రతినిధులపై కేవలంఆరేళ్ల పాటే అనర్హత వేటు వేసి వదిలేస్తే ఎలా అని కూడా సంశయించింది. వారిపై శాశ్వత వేటు వేయాలి.. చట్టాలు చేసేవారు పవిత్రంగా ఉండాలని వ్యాఖ్యానించింది. దోషిగా తేలిన వ్యక్తి రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా ఉండడం సరైనదేనా అని కూడా ప్రశ్నించింది. సుప్రీం అభిప్రాయం ప్రకారం నేరాలకు పాల్పడి శిక్ష పడ్డ రాజకీయ నేతలు చట్టసభల్లో పోటీ చేయకుండా శాశ్వతంగా నిషేధం విధించడం అవసరం. అప్పుడే మన ప్రజాస్వామ్యంలో కళంకితును దూరం చేయగలం. ఈ విషయంలో మూడు వారాల్లోగా అభిప్రాయాన్ని తెలపాలంటూ సుప్రీంకోర్టు కేంద్రాన్ని, ఎన్నికల కమిషన్‌ను ఆదేశించిన నేపథ్యంలో వారి అభిప్రాయం ఎలా ఉన్నా ప్రజలు ముఖ్యంగా ఓటేస్తున్న ఓటర్లు చర్చించాలి. క్రిమినల్ కేసుల్లో ఉన్నవారిని నెత్తికి ఎత్తుకోవాల్సిన అవసరం ఉందా అన్నది విచారణ చేయాలి. రాజకీయాలు నేరమయం కావడం తీవ్రమైన అంశంగానే చూడాలి. చట్టసభల ప్రతినిధులపై కేసుల విచారణ వేగవంతం చేయాల్సిందే. నేరచరిత్ర ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలను శాశ్వతంగా చట్టసభల్లో ప్రవేశించకుండా వేటువేయాలనే సుప్రీం అభిప్రాయానికి అనుగుణంగా ఓటర్లు స్పందించాలి. జనం స్పందించాలి. నేరమయ రాజకీయాలకు పాతరేయాలి. ప్రతిపాదనపై కేంద్రం, ఎన్నికల కమిషన్ స్పందించాలని కోరినా అల ఆజరుగుందని అనుకోవడానికి లేదు. వారు సానుకూలంగా స్పందిస్తారని ఆశించడం కూడా అత్యాశే అవుతుంది. అదేదో ప్రజలే చేయాలి. నేరమయ రాజకీయ నేతలను దూరంగా పెట్టే చైతన్యంతో సాగాలి.

# స్వావలంభన దిశగా భారత ప్రగతి పయనానికి స్వదేశీ వస్తు మేళా

**(11 - 16 ఫిబ్రవరి 2025 : కరీంనగరంలో నిర్వహిస్తున్న భారీ "స్వదేశీ మేళా" శుభ సందర్భంగా)**

ప్రపంచ మానవాళి కళ్లు తెరవక ముందే భారతంలో విద్య, వైద్యం, వైజ్ఞానిక రంగాలు పరుగులు పెట్టాయి. ప్రపంచానికి నాగరికతను నేర్పిన భారతం, నేడు ప్రపంచీకరణ వరదలో కొట్టుకుపోతూ, దేశీయ ఉత్పత్తులకు ఆదరణ కరువు అవుతున్న వేళ ఇలాంటి స్వదేశీ మేళాలు నిర్వహించడం ముదావహం. డిజిటల్ యుగంలో భూమి కుగ్రామంగా మారడంతో పాటు దేశ సరిహద్దులు రేఖలుగానే మిగిలి పోయాయి. అంతర్జాల వలలో చిక్కిన ప్రపంచ మానవుడు భూగ్రహాన్ని స్మార్ట్‌ఫోన్ తెరపై చుట్టేస్తున్నాడు. విదేశీ వస్తువులు దేశీయ మార్కెట్లను ముంచేస్తూ, భారతీయ హస్తకళలతో పాటు స్వదేశీ ఉత్పత్తులను వింగేస్తున్నాయి. దేశీయ ఉత్పత్తులకు, చేతివృత్తుల అపూర్వ కళాఖండాలకు పట్టం కట్టడానికి, చేనేత కళాకారుల కళ్లల్లో ఆనందభాష్పాలు చూడడానికి, మన వాళ్లు తయారు చేసిన వస్తువులను మనమే కొనడం ద్వారా దేశీయ మార్కెట్ ఊపందుకోవడానికి, మన దేశ ఆర్థికాభివృద్ధికి దోహదపడాలనే సదుద్దేశంతో 22 నవంబర్ 1991లో సాంఘిక–సాంస్కృతిక–ఆర్థిక సంస్థగా 'స్వదేశీ జాగరన్ మంచ్' వేదిక ద్వారా స్వదేశీ వస్తువుల అమ్మకాలను ప్రోత్సహించడానికి "స్వదేశీ మేళా"లను ప్రధాన పట్టణాల్లో నిర్వహించడం జరుగుతున్నది. దేశీయ ఉత్పత్తులను వెలుగులోకి తేవడంతో పాటు మన సంస్కృతి వారసత్వాలను పరిచయం చేసే ప్రయత్నాలు కూడా జరగడం హర్షదాయకం.

**కరీంనగరంలో 11 - 16, 2025 స్వదేశీ మేళా:**

ఇదే ఉద్దేశంతో నేడు దేశ రాజధాని సమీపాన "సూరజ్‌కుండ్ అంతర్జాతీయ హస్తకళల మేళా"ను 07 – 23 ఫిబ్రవరి 2025 వరకు పక్షం రోజులు నిర్వహిస్తున్న వేళ కరినగరంలో ఫిబ్రవరి 11–16, 2025 మధ్య ప్రతిష్ఠాత్మకంగా 'స్వదేశీ మేళా'ను భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. సనాతన, స్వదేశీ, స్వావలంభన, సహకారిత లక్ష్యాల ఆధారంగా స్వదేశీ మేళా ద్వారా దేశంలో తయారు చేయబడిన వ్యవసాయ, వస్త్ర, హస్తకళల, వంటకాలు, ఆయుర్వేద ఔషధాలు/వైద్య శిబిరాలు, ఎఎస్ఎంఈ ఉత్పత్తులు, ఉద్యోగ నియామకాలు మొదలగు ఉత్పత్తులను ఒకే ప్రదేశంలో వివిధ స్టాల్స్ ఏర్పాటు చేసి మార్కెటింగ్ చేయడానికి "స్వదేశీ మేళా" స్వదేశీ వస్తు వినియోగదారులకు, దేశీయ ఉత్పత్తిదారులకు మధ్య సరైన వారధిగా పని చేస్తున్నది. విదేశీ వస్తువులను బహిష్కరిస్తూ స్వాతంత్ర్య పోరాటం చేసిన భారత నేలలో స్వదేశీ ఉత్పత్తులకు ఊతం ఇవ్వడానికి "స్వదేశీ మేళా" కరీంనగరం నిర్వహణ కమిటీ భారీ ఏర్పాట్లు చేసింది. దేశీయ వస్తు విక్రయాలతో పాటు సనాతన భారత సాంస్కృతిక వైభవాలు ఉట్టిపడే విధంగా మేళా ప్రధాన వేదిక గుండా ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖులచే ఇంటర్/డిగ్రీ/పిజీ విద్యార్థి యువతకు దేశీయ భావజాల అవగాహన సదస్సులు, దాదాపు 100 కంపెనీల్లో 5,000లకు పైగా మేళా ప్రాంగణంలో ఉద్యోగ నియామకాలు లాంటివి నిర్వహించడానికి స్థానిక అంబేద్కర్ స్టేడియంలో భారీగా ఏర్పాట్లు చేయబడ్డాయి. సనాతన, సాంప్రదాయ, పురాతన, వినోదాత్మక, విజ్ఞానదాయక, హస్తకళాకారుల నైపుణ్య ఉత్పత్తులను విక్రయించే మాధ్యమంగా స్వదేశీ మేళా నిర్వహించడం జరుగుతున్నది.

స్వదేశీ మేళా దర్శిద్దాం – దేశీయ ఉత్పత్తులను ఆదరిద్దాం:

మనవైన పారిశ్రామిక ఉత్పత్తులు, మన సాహిత్యం, మనవైన రుచికరమైన వంటకాలు, సాంప్రదాయ వస్తువులు, చేనేత వస్త్రాలు, హస్తకళారూపాలు లాంటివి ప్రజలకు పరిచయం చేయడం, శాస్త్రసాంకేతిక ఉపకరణాలు, ఐటి/ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, బ్యాంకింగ్–జీవిత భీమా, గ్రామీణ ఉత్పత్తులు, గృహోపకరణాలు, ఫర్నీచర్, ఆటోమొబైల్స్, వైద్య ఆరోగ్యం, రియల్ ఎస్టేట్, ప్రభుత్వ శాఖలు, టూరిజమ్ సేవలు, డెయిరీ ఉత్పత్తులు, సౌందర్య సాధనాలు, ఆధ్యాత్మిక వస్తువులు, దేశీయ ఆహార పదార్థాలు మొదలగు ఉత్పత్తుల విక్రయాలను ప్రోత్సహించడం జరుగుతున్న వేళ మనదైన "స్వదేశీ మేళా"ను సందర్శించి, అద్భుత కళాఖండాలు, దేశీయ ఉత్పత్తులను కొని దేశీయ ఉత్పత్తిదారులను ఆదుకుందాం, విదేశీ వస్తువులను దూరం పెడదాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

## మావోయిస్టుల అంతం..

# అమిత్ షా పంతం

### మార్చి 2026 నాటికి మావోయిస్టులను నిర్మూలిస్తామని పునరుద్ఘాటన

**"మార్చి 2026 నాటికి ప్రభుత్వ నిషేధిత మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పదే పదే ప్రకటిస్తున్నారు. హోం మంత్రి ప్రకటనకి తగినట్లుగానే కూంబింగ్ ఆపరేషన్‌లో దూసుకపోతున్న భద్రతా బలగాలు వరుస ఎన్‌కౌంటర్స్‌తో వణుకు పుట్టిస్తూ మావోయిస్టులను మట్టుబెడుతున్నారు. ప్రతీ ఎన్‌కౌంటర్‌లో రెండు అంకెల సంఖ్యలో మావోయిస్టులు మరణిస్తున్నారు. దీనికితోడు అరెస్టులు, లొంగుబాట్లు అడవిలో అన్నలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. చూస్తుండగానే మావోయిస్టుల సంఖ్య తగ్గుతోంది. అడపాదడపా ఎదురుకాల్పుల్లో ఒకరిద్దరు జవాన్లు కూడా చనిపోతున్నప్పటికీ భారీ నష్టం చవిచూస్తున్న మావోయిస్టులు కగార్ ఆపరేషన్ ప్రభావంతో కనుమరుగయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అయితే ఇది తాత్కాలికమా శాశ్వతమా అనేది కాలమే నిర్ణయిస్తుంది "**

- **అడవిలో అణువణువు గాలిస్తున్న భద్రతా బలగాలు**
- **దండకారణ్యంలో ఎన్‌కౌంటర్ల జోరు**
- **పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్న మావోయిస్టులు**
- **అరణ్యంలో ఆత్మరక్షణలో అన్నలు**


ఫైల్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, (నినాదం):** మావోయిస్టుల నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వాలను సమన్వయం చేసుకుంటూఅటవీ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. లొంగుబాట్లు, అరెస్టులు, ఎన్‌కౌంటర్ల త్రిముఖ వ్యూహంతో కేంద్ర ప్రభుత్వం ఆశించిన ఫలితాలను సాధిస్తోందని చెప్పవచ్చు. ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, మహారాష్ట్ర, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు దండకారణ్యాన్ని స్థావరంగా చేసుకొని దశాబ్దాల కాలంగా సమాంతర పాలన సాగించి, పాలక ప్రభుత్వాలకు సవాల్ విసిరిన మావోయిస్టులను అంతం చేయడం కోసం ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా నడుం బిగించారు. ఆ మేరకు కగార్ ఆపరేషన్ ప్రారంభించి పక్కా వ్యూహాలతో ముందడుగు వేస్తోంది. ఎప్పటికపుడు నిఘావర్గాలు అందించే సమాచారంతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ గత ఏడాది నుంచి పూర్తి స్వేచ్ఛతో భద్రతా బలగాలు దూకుడు పెంచి కూంబింగ్ నిర్వహిస్తున్న కారణంగా దండకారణ్యంలో వరుస ఎన్‌కౌంటర్లు చోటుచేసుకొని మావోయిస్టులకు కోలుకోలేని ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. కాల్పుల్లోఅగ్రనేతలు సైతం మృతిచెందడంతో మావోయిస్టు పార్టీ ఆత్మరక్షణలో పడినట్లు తెలుస్తోంది. వరుస ఎన్‌కౌంటర్ల మరణాలు, లొంగుబాట్లు, అరెస్టులతో మావోయిస్టు పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతున్నట్లు స్పష్టమౌతోంది. మావోయిస్టుల కంచుకోటగా భావించే ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలోకి సైతం భద్రతా బలగాలు అడుగు పెట్టడంతో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు నడుమ జరుగుతున్న యుద్ధం తుదిదశకు చేరుకున్నట్లుగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే 2026 మార్చి నాటికి మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదివారం జరిగిన ఎన్‌కౌంటర్ సందర్భంగా పునరుద్ఘాటించారు. నిత్యం అడవిలో జరుగుతున్న యుద్ధంలో మావోయిస్టులపై భద్రతా బలగాలు పైచేయి సాధించడం పట్ల ధీమాతోనే మావోయిస్టుల అంతం.. అమిత్ షా పంతంగా కనిపిస్తోంది.

దండకారణ్యంలో ఉండలేని పరిస్థితి

అడుగడుగునా ప్రత్యేక క్యాంపులు పెట్టి అధునాతన ఆయుధాలు చేతపట్టి రేయింబవళ్లు కీకారణ్యంలో సైతం భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టడంతోనే వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్నట్లుగా తెలుస్తోంది. ప్రస్తుత స్థితిని బట్టి చూస్తే మావోయిస్టులు దండకారణ్యంలో కూడా ఉండలేని పరిస్థితులు కనిపిస్తున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం 2024లో 219 మంది నక్సలైట్లు చనిపోగా, ఇక అరెస్టులు, లొంగుబాట్లు కలిసి సుమారు 1000కి పైగానే ఉండవచ్చని తెలుస్తోంది. ఉక్కిరిబిక్కిరి స్థితిలో మావోయిస్టుల ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. మందుపాతరలు పేల్చినపుడు మాత్రమే మావోయిస్టులు పైచేయి సాధిస్తున్నారు. పోరాట పంథాలో భాగంగా తాడోపేడో తేల్చుకోవడం కోసం మావోయిస్టులు యుద్ధానికి దిగితే భారీ సంఖ్యలో మోహరిస్తున్న భద్రతా బలగాలు, వారి చెంత ఉన్న అధునాతన ఆయుధ సంపత్తి ముందు నక్సలైట్లు నిలబడలేక పడిపోతున్నారు. నాలుగు దిక్కుల నుంచి భద్రత బలగాలు చుట్టుముట్టడంతో మావోయిస్టులు తప్పించుకోలేకపోతున్నారు అలా రోజురోజుకి మావోయిస్టుల సంఖ్య తగ్గిపోతోంది. పరిస్థితులు అనుకూలంగా లేనపుడు ఎదురొడ్డి పోరాడినా ఫలితం దక్కడంలేదనే భావనతో కొంతకాలం దండకారణ్యంలో యుద్ధానికి విరామం ఇచ్చి ఉద్యమ పటిష్ఠత, కొత్త రిక్రూట్‌మెంట్స్ కోసం అనువుగా ఉండే సరిహద్దు రాష్ట్రాలకు కొన్నాళ్లపాటు వలస వెళ్ళే ప్రయత్నాలు చేయగా మావోయిస్టుల వ్యూహాన్ని నిఘా వర్గాలు ముందుగానే పసికట్టడంతోనే తెలంగాణ, ఒరిస్సా బోర్డర్లలో భారీ ఎన్‌కౌంటర్లు చోటుచేసుకొని అగ్ర నేతలు సైతం మృతి చెంది పార్టీకి తీరనినష్టం జరిగినట్లుగా సమాచారం. అరణ్యంలో తలదాచుకోలేని స్థితుల్లో భవిష్యత్తు కార్యాచరణపై చర్చించడం కోసం రెండు మూడు రాష్ట్రాల టీమ్‌లు సమావేశమైన సందర్భంగా ఆదివారం ఎన్‌కౌంటర్ జరగడంతో 31 మంది మావోయిస్టులు మృతిచెందడం మావోయిస్టు పార్టీకి మరో కోలుకోని దెబ్బ. ఇలా ప్రతీ ఎన్‌కౌంటర్‌లో రెండు అంకెల సంఖ్యలో మావోయిస్టులకు నష్టం జరుగుతోంది. వ్యయప్రయాసలు పడి మావోయిస్టులు సంపాదించిన ఆయుధాలు సైతం భద్రతా బలగాల పరమౌతున్నాయి. ఎడాపెడా ఎదురుదెబ్బలతో మావోయిస్టులు కోలుకోలేక పోతున్నారు. వరుస ఎన్‌కౌంటర్ల విజయాలతో జవాన్లు దూసుకపోతున్నారు. కేంద్ర హోం మంత్రి ప్రకటించినట్లుగా మరో ఏడాదిలో మావోయిస్టులకు ముగింపు పడుతుందా అనేది మావోయిస్టు ప్రభావిత భద్రాద్రి జిల్లాలో చర్చనీయాంశమైంది....

# హెచ్‌ఐవి టెస్ట్ చేయించుకున్న బ్రిటన్ ప్రధాని

**అందరూ ముందుకు రావాలని**

**ప్రధాని కీర్ స్టార్మర్ పిలుపు**



**లండన్:** బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ హెచ్‌ఐవీ పరీక్షను చేయించుకున్నారు. జీ7 నాయకుల్లో బహిరంగంగా హెచ్‌ఐవీ పరీక్ష చేయించుకున్న మొదటి ప్రధాని స్టార్మర్ అని ఆయన కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈసందర్భంగా దేశ ప్రజలంతా ముందుకొచ్చి టెస్టులు చేయించు కోవాలని పిలుపునిచ్చింది. 'హెచ్‌ఐవీ పరీక్ష వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని స్టార్మర్ హెచ్‌ఐవీ టెస్టు చేయించుకున్నారు. టెరెన్స్ హిగ్గిన్స్ సంస్థతో కలిసి ర్యాపిడ్ హోమ్ టెస్టు చేయించుకున్నారు' అని ఓ ప్రకటనలో పేర్కొంది. హెచ్‌ఐవీ పరీక్ష ఎంతో ముఖ్యమైనదని, ఇందులో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందని స్టార్మర్ వెల్లడించారు. క్షణాల్లో జరిగిపోయే ఈ పరీక్షను వారం రోజులపాటు ఉచితంగా పొందవచ్చన్నారు. 2030 నాటికి కొత్త హెచ్‌ఐవీ కేసులు నమోదుకాకూడదనే లక్ష్యాన్ని చేరుకునేందుకు.. ప్రజలు ముందుకొచ్చి టెస్టు చేయించుకోవాలని కోరారు. 2030 నాటికి ఒక్క హెచ్‌ఐవీ కేసు నమోదు కాకూడదనే లక్ష్యానికి స్టార్మర్ కట్టుబడి ఉన్నట్లు ప్రధాని కార్యాలయం తెలిపింది. దీనికి సంబంధించి ఈ ఏడాదిలో ఒక యాక్షన్ ఎ÷–లాన్ సైతం రూపొందించినట్లు వెల్లడించింది.

## బడ్జెట్ కసరత్తులో

# ఆర్థికమంత్రి కేశవ్ బిజీ

**కొత్త అయినా రాజకీయ అనుభవంతో కసరత్తు**

**గత ప్రభుత్వ తప్పులపై కన్నేసి అడుగులు**



**అమరావతి, (నినాదం):** కొత్తగా ఏపిలో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం 2025–26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు సిద్ధం అవుతోంది. ఆర్థికమంత్రిగా పయ్యావుల కేశవ్‌కు ఇదీ తొలి సవాల్ కానుంది. గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం లేకున్నా..రాజకీయంగా సుదీర్ఘకాలం ఉన్న అనుభవం ఉంది. అప్పులకుప్పగా ఉన్న ఏపిని గట్టెక్కించడంతో పాటు, అనేక రంగాలను గాడిలో పెడుతున్న తరుణంలో బడ్జెట్ రూపకల్పనపై కసరత్తు ముమ్మరంగా జరుగుతోంది. వివిధ శాఖలకు చెందిన మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వంకనుక ఆయన తన విశేష అనుభవంతో సూచనలు సలహాలు ఇస్తున్నారు. ప్రధానంగా అభివృద్ధి పక్కకు పోకుండా, సంక్షేమం జారిపోకుండా కత్తిమీద సాములా ఇప్పుడు మంత్రి కేశవ్ కసరత్తు చేస్తున్నారు. ఆయా శాఖల కార్యదర్శులతో మంత్రి పయ్యావుల ప్రీ–బడ్జెటరీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. తమ శాఖలకు కావాల్సిన నిధులను.. ప్రవేశపెట్టబోయే పథకాలను సమీక్షల్లో మంత్రి పయ్యావులకు ఆయా శాఖల మంత్రులు వివరించారు. పెండింగ్ ప్రాజెక్టులకు నిధులను కేటాయించాల్సిందిగా ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు.. పయ్యావులను కోరారు. ప్రాధాన్యతల వారీగా ప్రాజెక్టులకు నిధుల విడుదల చేసే దిశగా ఆలోచన చేస్తున్నారు. ఏయే ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయాలోననే అంశంపై ఓ స్పష్టమైన అవగాహనతో ప్రభుత్వం ఉంది. నీటి ప్రాజెక్టులకు రూ.32 వేల కోట్లు కేటాయించాలని జల వనరుల శాఖ ప్రతిపాదించగా.. అంత పెద్దమొత్తంలో కేటాయింపులు అసాధ్యమని.. ఈ ఏడాదికి రూ.21 వేల కోట్లతో సర్దుకోవాలని నిమ్మలకు పయ్యావుల సూచించారు. ఇందులో పోలవరం ప్రాజెక్టుకు రూ.9,000 కోట్లు, గాలేరు–నగరి, హంద్రీ–నీవాకు చెరో రూ.4,500 కోట్లు, వెలిగొండకు రూ.1,800 కోట్లు ఇస్తామన్నారు. అయితే ఈ కేటాయింపులతో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, ఇతర చిన్న, మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులను ఎలా చేపడతామని నిమ్మల ప్రశ్నించారు. చాలా ప్రాజెక్టుల పనులు ముందుకు సాగవన్నారు. ప్రాజెక్టుల యాజమాన్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆర్థిక మంత్రిని కోరారు.గతంలో ఏయే రంగాలను విస్మరించారు, ఎక్కడెక్కడ దుబారా చేశారన్నది గమనించి ముందుకు సాగేలా చర్చలు చేస్తున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణ బడ్జెట్‌లో అతిపెద్ద సవాల్‌గా ఉండనుంది. అలాగే వివిధ సంక్షేమ శాఖల్లో అమలు చేయాల్సిన పథకాలు వాటికి అవసరమైన డ్గెట్ కేటాయింపులు చూసుకోవాలి. ఆయా శాఖల మంత్రులు సవిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, గుమ్మడి సంధ్యారాణి, ఎన్ఎండీ ఫరూక్ ఇప్పటికే ప్రతిపాదనలు ఇచ్చారు. కాగా మైనింగ్ శాఖకు అవసరమైన నిధులను కేటాయించాలని ఆ శాఖ ఉన్నతాధికారులు మంత్రి పయ్యావులను కోరారు. మైనింగ్ శాఖ నుంచి ఆదాయాన్ని కూడా అదే స్థాయిలో తీసుకురావాలని అధికారులకు మంత్రి సూచించారు. గనుల శాఖ నుంచి వీలైనంత నిధులు వచ్చేలా చూడాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే ఆదేశించారు. ప్రాధాన్యతల వారీగా బడ్జెట్ ప్రతిపాదనలు పెట్టాలని మంత్రి కసరత్తు చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని బడ్జెట్ ప్రతిపాదనలు పెట్టాల్సి ఉంటుంది.

# వీర వనితలు సమ్మక్క-సారలమ్మలు

**(ఫిబ్రవరి 12 నుండి మేడారం మినీ జాతర ప్రారంభం)**

ఇసుక వేస్తే రాలనంత జనం,మేడారం ఒక కుగ్రామం.కాని నేడు కోట్లాది మంది ప్రజలను ఒక దగ్గరకు రప్పించే జన జాతర. సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతర ఈ సారి ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు మినీ జాతర ప్రారంభం కానుంది. లక్షలాది భక్తులు వస్తుంటారు. అమ్మవార్లకు పూజ కార్యక్రమాలు నిర్వహణ చేస్తారు. మండమేలిగే పండుగ సందర్భంగా పూజారులు అమ్మవార్ల గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అసలైన సమ్మక్క సారలమ్మ జాతర 2 సంవత్సరాల ఒకసారి జరుగుతుంది. పూజరుల సంప్రదాయం ప్రకారం ఈ ఏడాది మండమేలిగే పండగ సందర్భంగా సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద పూజారులు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. సమ్మక్క సారక్క జాతర అనేది ములుగు జిల్లా, తాడ్వాయి మండలానికి చెందిన మేడారం గ్రామంలో జరిగే ఒక గిరిజన జాతర.ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ. ఈ జాతర తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందింది.భారత దేశంలో కుంభమేళా తరువాత అత్యధికులు హాజరయ్యే పండుగ ఇదే.

ములుగు జిల్లా కేంద్రం నుండి 44 కిలోమీటర్ల దూరంలో తాడ్వాయి మండలంలో ఉన్న మారుమూల అటవీ ప్రాంతమైన మేడారంలో దట్టమైన అడవులు, కొండ కోనల మధ్య ఈ చారిత్రాత్మకమైన ఈ జాతర జరుగుతుంది. సమస్త గిరిజనుల సమారాధ్య దేవతలు, కష్టాలు కడతేర్చే కలియుగ దైవాలుగా, ఆపదలో ఉన్నవారిని ఆదుకునే ఆపద్భాందవులుగా, కేవలం తెలంగాణలోనే గాక అఖిల భారత దేశంలోనే వనదేవతలుగా పూజలందుకుంటున్నారీ సమ్మక్క–సారక్క. "దేశంలోనే అతి పెద్ద గిరిజనజాతర"గా గణతికెక్కిన మేడారం జాతర గిరిజన సాంప్రదాయ రీతుల్లో జరుగుతుంది.మన రాష్ట్రము నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, ఒడిషా, చత్తీస్‌గఢ్, జార?ండ్ రాష్ట్రాల నుండి కూడా లక్షల కొద్దీ భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ జాతరను తెలంగాణ ప్రభుత్వం 2014లో రాష్ట్ర పండుగగా గుర్తించింది.

ఎవరీ సమ్మక్క–సారక్కలు?


13వ శతాబ్దంలో నేటి జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండల ప్రాంతములోని పొలవాసను పాలించే గిరిజన దొర మేడరాజు ఏకైక కుమార్తె సమ్మక్కను అతని మేనల్లుడైన మేడారం పాలకుడు పగిడిద్దరాజుకిచ్చి వివాహం జరిగింది. ఈ దంపతులకు సారలమ్మ, నాగులమ్మ, జంపన్న అనే ముగ్గురు సంతానం కలిగారు. రాజ్య విస్తరణ కాంక్షతో కాకతీయ ప్రభువు మొదటి ప్రతాపరుద్రుడు పొలవాసపై దండెత్తాడు. ఆయన దాడికి తట్టుకోలేక మేడరాజు, మేడారం పారిపోయి అజ్ఞాతవాసం గడుపుతుంటాడు. మేడారాన్ని పాలించే కోయరాజు "పగిడిద్దరాజు" కాకతీయుల సామంతునిగా ఉంటూ కరువు కాటక పరిస్థితుల కారణంగా కప్పం కట్టలేకపోతాడు. కప్పం కట్టకపోవడం, మేడరాజుకు ఆశ్రయం కల్పించడం, కోయ గిరిజనులలో సార్వభౌమునికి వ్యతిరేకంగా విప్లవ భావాలు నూరిపోసి రాజ్యాధికారాన్ని ధిక్కరిస్తున్నాడనే కారణంతో పగిడిద్దరాజుపై ఆగ్రహం చెందిన ప్రతాపరుద్రుడు అతడిని అణచివేయడానికి తన ప్రధానమంత్రి యుగంధరుడితో సహా మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారం పై దండెత్తుతాడు.సాంప్రదాయ ఆయుధాలు ధరించి పగిడిద్దరాజు,సమ్మక్క, సారక్క, నాగమ్మ, జంపన్న, గోవింద రాజులు వేర్వేరు ప్రాంతాల నుండి గెరిల్లా యుద్ధాన్ని ప్రారంభించి వీరోచితంగా పోరాటం చేస్తారు. కాని సుశిక్షితులైన అపార కాకతీయ సేనల ధాటికి తట్టుకోలేక మేడరాజు, పగిడిద్దరాజు, సారలమ్మ, నాగులమ్మ, గోవింద రాజులు యుద్ధంలో మరణిస్తారు. పరాజయ వార్త విన్న జంపన్న అవమానాన్ని తట్టుకోలేక సంపెంగ వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడతాడు. అప్పటి నుండి సంపెంగవాగు జంపన్న వాగుగా ప్రసిద్ధి చెందింది.

ఇక సమ్మక్క యుద్ధ భూమిలో కాకలు తీరిన కాకతీయుల సైన్యాన్ని ముప్పు తిప్పలు పెడుతుంది, వీరోచితంగా పోరాటం సాగించింది. గిరిజన మహిళ యుద్ధ నైపుణ్యానికి ప్రతాప రుద్రుడు ఆశ్చర్య చకితుడయ్యాడు. చివరికి శత్రువుల చేతిలో దెబ్బతిన్న సమ్మక్క రక్తపు ధారలతోనే యుద్ధ భూమి నుంచి నిష్క్రమించి చిలుక గుట్టవైపు వెళుతూ మార్గ మధ్యంలోనే అదృశ్యమైంది. సమ్మక్కను వెదుక్కుంటూ వెళ్లిన అనుచరులకు ఆమె జాడ కనిపించలేదు, కానీ ఆ ప్రాంతములో ఒక పుట్ట దగ్గర పసుపు, కుంకుమలు గల భరిణె లభించింది. దాన్ని సమ్మక్కగా భావించి అప్పటి నుంచి ప్రతి రెండేళ్లకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున సమ్మక్క జాతరను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.జాతర మొదటి రోజున కన్నెపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకువస్తారు. రెండవ రోజున చిలుకల గుట్టలో భరిణె రూపంలో ఉన్న సమ్మక్కను గద్దెపై ప్రతిష్ఠిస్తారు.దేవతలు గద్దెలపై ప్రతిష్ఠించే సమయంలో భక్తులు పూనకంతో ఊగి పోతారు.మూడవ రోజున అమ్మవార్లు ఇద్దరు గద్దెలపై కొలువు తీరుతారు. నాలుగవ రోజు సాయంత్రము ఆవాహన పలికి దేవతలను ఇద్దరినీ తిరిగి యద్ద స్థానానికి తరలిస్తారు. వంశ పారంపర్యంగా వస్తున్న గిరిజనులే పూజార్లు కావడం ఈ జాతర ప్రత్యేకత. తమ కోర్కెలు తీర్చమని భక్తులు అమ్మవార్లకు బంగారం (బెల్లం) నైవేద్యంగా సమర్పించుకుంటారు.తెలంగాణాలో జరిగే అతిపెద్ద, విశిష్ట గిరిజన జాతర మేడారం సమ్మక్క–సారలమ్మల జాతర, ఈ జాతర రెండు ఏండ్లకు ఒక సారి జరుగుతుంది, సుమారు 900 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ జాతరను 1940 వ సంవత్సరం వరకు చిలుకల గుట్టపై గిరిజనులు మాత్రమే జరుపుకునే వారు, కాని 1940 తర్వాత తెలంగాణా ప్రజలంతా కలిసి జరుపుకుంటున్నారు,ఏటేట జనం పెరుగుతుండడంతో జాతరను కొండ కింద జరపడం ప్రారంభించారు. అమ్మవార్ల చిహ్నంగా గద్దెలు ఏర్పాటుచేయబడి ఉంటాయి. ఈ గద్దెలపైకి జాతర రోజు అమ్మవార్ల ప్రతిరూపాలుగా ఉన్న కుంకుమ భరిణేలను తీసుకు వస్తారు.పూర్తిగా గిరిజన సాంప్రదాయంలో జరిగే ఈ జాతరకు తెలంగాణా నుండే కాకుండా మధ్య ప్రదేశ్, చత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, ఒడిషా రాష్ట్రాలనుండి భక్త జనం వచ్చి అమ్మవార్లను దర్శించుకుంటారు. జాతరకి వచ్చే భక్తుల కోసం ప్రభుత్వం,జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.ములుగు శాసన సభ్యురాలు ఇదే జిల్లాకు చెందిన మంత్రి సీతక్క జాతర విజయవంతం చేయడానికి ప్రత్యేక దృష్టిపెట్టారు.జిల్లా పాలనాధికారి దివాకర,యస్.పి శబరీష్ అన్ని శాఖల అధికారులు అందరికి సులభంగా దర్శనం అయ్యేలా తగిన ఏర్పాట్లు చేసినారు.గత ఆరు నెలల ముందు నుండె లక్షలాది మంది భక్తులు మేడారం జాతరకి వచ్చి సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్నారు.పిల్లలకు పుట్టు వెంట్రుకలు తీసారు.సుమారు వేయి మంది పోలీసులు జాతరలో బందోబస్తు నిర్వహించనున్నారు..జాతరని విజయవంతం చేసి జాతర గొప్పతనం ని ప్రపంచానికి చాటి చెప్పుదాం

**కామిడి సతీష్ ,**
**జయశంకర భూపాలపల్లి జిల్లా..**
**9848445134.**

# ఆఫీసుల్లో ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగం పెంచాలి

- పనుల్లో పారదర్శకత పాటించండి.. ఫైళ్లు పెండింగ్‌లో ఉండకూడదు
- అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు సీరియస్



**అమరావతి, ఫిబ్రవరి11 (నినాదం న్యూస్) :** ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీసులో ఫైళ్ల క్లియరెన్సులో వేగం పెరగాలని, ఫైళ్లు ఎక్కడికక్కడ క్లియర్ కాకుండా ఆగిపోతున్నాయనేదానిపైన కార్యదర్శులు, శాఖల విభాగాధిపతులు సమీక్ష చేసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఆలస్యానికి గల కారణాలు తెలుసుకుని వాటిని తొలగించి ఫైళ్ల త్వరితగతిన పరిష్కారం చేయాలన్నారు. ఫైళ్లలో ఆర్థిక, ఆర్థికేతర అనే రెండు రకాల ఫైళ్లుంటాయని, ఆర్థికేతర ఫైళ్ల పరిష్కారంలో ఫైళ్లు ఎట్టి పరిస్థితిలోనూ పెండింగ్‌లో ఉండకూడదన్నారు. ఆర్థిక పరమైన ఫైళ్లు అయితే ఆయా శాఖల్లోని బడ్జెట్ తదితర అంశాలను సమీక్షించుకుని ఫైళ్లను త్వరితగతిన సమీక్షించాలన్నారు. కొన్ని శాఖల్లో కొంతమంది అధికారులు తమ వద్ద ఫైళ్లను ఆరు నెలలు, ఏడాది వరకు ఉంచుకుంటున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో సగటున మూడు రోజుల్లోనే ఫైళ్లు క్లియరెన్సు అవుతున్నాయని, మరికొన్ని శాఖల్లో ఫైళ్లు ఆలస్య అవుతున్నాయని ఆర్టీజీఎస్ సీఈవో దినేష్ కుమార్ వివరణ ఇచ్చారు. కాగా గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేశారు. గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తాము నిరంతరం పనిచేస్తున్నామని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందించామని గుర్తుచేశారు. యాక్ట్ 1/70 మార్పే ఆలోచన ప్రభుత్వానికి లేదని, 1/70 యాక్ట్‌ను పరిరక్షిస్తామని, ఆదివాసి చట్టాలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, గిరిజనులను ఆందోళన చెందవద్దని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. వైస్సార్‌సీపీ నేతలు విష ప్రచారం చేస్తూ.. అసత్యాలు చెప్పే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. గిరిజనులకు మెరుగైన సంక్షేమం అందిస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగు పరిచే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. 5 ఏళ్ల వైస్సార్‌సీపీ పాలనలో జగన్ గిరిజనుల జీవితాలతో ఆడుకున్నారని, అటవీ ప్రాంతాలను గంజాయికి అడ్డాగా మార్చిన వైస్సార్‌సీపీ నేతలు గిరిజనుల ఉపాధికి గండి కొట్టారని దుయ్యబట్టారు. కూటమి /. ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చటంతో పాటు గిరిజనులకు మెరుగైన ఉపాధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకుంటోందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.

MANAPPURAM HOME FINANCE LTD.
**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923KL2010PIC039179
యూనిట్ 301 - 315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093, సంప్రదించు నెం.: 022-68194000/022-66211000.

**డిమాండ్ నోటీసు**

ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల శాఖ, న్యూ ఢిల్లీ, భారత ప్రభుత్వంచే జారీ చేయబడిన నోటిఫికేషన్ నెం. ఎస్.ఓ. 3466(ఇ) తేది: 18 డిసెంబర్, 2015తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట చట్టముగా రెఫర్ చేయబడును)లోని సెక్షన్ 2 యొక్క సబ్-సెక్షన్ (1)లోని క్లాజ్ (ఎం) యొక్క సబ్-క్లాజ్ (4) క్రింద ఆర్థిక సంస్థ మరియు కంపెనీల చట్టము, 1956 క్రింద నమోదైన కంపెనీగా సమోదిత కార్యాలయం: IV/470A (పాతది) w/638A (కొత్తది), మణప్పురం హౌస్, వలపాడ్, త్రిస్సూర్, కేరళ- 680567 మరియు భారత దేశంలోని వివిధ ప్రదేశాల వద్ద బ్రాంచ్‌లు (ఇకమీదట "MAHOFIN"గా వ్యవహరించబడును) కలిగిన మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి నివాస యూనిట్లు యొక్క నిర్మాణం మరియు/లేదా కొనుగోలు కొరకు అడ్వాన్సింగ్ లోన్స్ వ్యాపారం చేపట్టినారు. దిగువ తెలిపిన చార్ట్‌లోని కాలమ్ 2లో తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణమును పొందియున్నారు మరియు SARFAESI చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన MAHOFIN వారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 2తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ నోటీస్ తేది నుండి 60 రోజులలోగా నోటీస్‌లలో తెలిపిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీతో తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీస్‌ను జారీ చేసినారు. కాని కొన్ని కారణాల వలన కొన్ని నోటీస్‌లు అందజేయబడలేదు. అందుకు అదనముగా దిగువ పేర్కొనబడిన సదరు రుణగ్రహీతల సమాచార ప్రయోజనార్థం ఈ బహిరంగ నోటీస్ రూపములో సదరు రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/ ఎల్ఎఎన్/బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ | ఎన్‌పిఎ తేది | పంపిన నోటీస్ తేది & రావలసిన బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | వంకగారి సీత రామయ్య, వంకేగారి రవణమ్మ, తోట వెంకట స్వామి/ NLAP0036012588/కడప | ఆంధ్ర ప్రదేశ్ పిన్: 516175, కడప, వైఎస్ఆర్ కడప జిల్లా, దువ్వూర్ పిఓ, దువ్వూర్ సబ్ జిల్లా, రామాలయం టెంపుల్ సమీపాన, బయనపల్లె, వార్డు నెం.1, ఇడమడక యొక్క గ్రామ ఫీల్డ్స్‌లోని ఆర్‌సిసి 375 చ.అ.లు, ఎ. 0.02 సెంట్లు మరియు 830 లింక్‌లు లేదా 137 చదరపు గజాల విస్తీర్ణములో సర్వే నెం.285/1 లోని డోర్ నెం. 1/12 గల ఆర్‌సిసి గృహం యావదాస్తి. తూర్పు- గ్రామ నేతం స్థలం, పశ్చిమం- రస్తా, దక్షిణ-వెంకెగారి నరసింహా రెడ్డి మరియు వెంకగారి రామారావు ఆస్తి, ఉత్తరం-మూలే నారాయణ రెడ్డి ఆస్తి. | 14-01-2025 | 20-01-2025 & Rs. 1038029/- |

ఈ నోటీస్ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పై, పైన చూపించిన విధముగా రావల్సిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా వారిని కోరుతూ పైన తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలకు ఈ నోటీస్ ద్వారా తెలియజేయడమైనది. రావల్సిన పూర్తి బకాయి మొత్తం మరియు తదుపరి వడ్డీతో సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత చెల్లించుటలో విఫలమైనచో, MAHOFIN వారు పైన తెలిపిన విధముగా ఆస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ యొక్క ఎన్‌ఫోర్స్‌మెంట్ కొరకు సెక్షన్ 13(4) క్రింద ముందుకు సాగెదరు. చట్టము మరియు అందులో ఏర్పడిన రూల్స్ క్రింద పేర్కొనబడిన విధముగా ఇతర పద్ధతులలో నోటీసుల యొక్క సర్వీస్ కొరకు చర్యలు కూడా తీసుకొనబడినవి. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8)లో వివరించిన విధముగా అమ్మకం రూపములో బదిలీ కొరకు బహిరంగ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం కొరకు నోటీస్ ప్రచురణ తేదికి ముందుగా ఏ సమయంలోనైనా పూర్తి బకాయి మొత్తము మరియు వ్యయాలు, చార్జీలు మరియు MAHOFIN వారిచే వెచ్చించిన ఖర్చులతో తిరిగి చెల్లించినచో సదరు తనఖాను విడిపించుకొనగలరని మీరు గమనించగలరు. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(13) నిబంధనల ప్రకారం అమ్మకం, లీజు లేదా ఇతర పద్ధతుల రూపములో సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయుట మరియు/లేదా వ్యవహరించుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.

తేది: 12/02/2025,
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
సం/- అధీకృత అధికారి,
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## ఏపీలో వీఐపీల భద్రతకు చర్యలు

**- బుల్లెట్ ప్రూఫ్ వాహనాల కొనుగోలు**

**అమరావతి, ఫిబ్రవరి11 (నినాదం న్యూస్) :** రాష్ట్రంలో వీఐపీల భద్రత కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా వారి కోసం బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఆ క్రమంలో 10 బుల్లెట్ ప్రూఫ్ వాహనాల కొనుగోలుకు రాష్ట్ర హోం శాఖ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. అయితే 10 టయోటా ఫార్చునర్ వాహనాలు కొనుగోలు చేసి.. వాటిని బుల్లెట్ ప్రూఫ్‌గా మార్చాలని ఆ ఆదేశాల్లో స్పష్టం చేసింది. 10 టయోటా ఫార్యునర్ వాహనాలు కొనుగోలు చేసి.. వాటిని బుల్లెట్ ప్రూఫ్ ఫ్యాబ్రికేషన్ కోసం రూ. 9.20 కోట్లు కేటాయించాలని ఆ ఆదేశాల్లో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లోని కొందరు ముఖ్యులతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వీఐపీలకు రక్షణగా ఈ వాహనాలు వినియోగించాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్రంలో నిత్యం ఎక్కడో అక్కడ.. ఎప్పుడో అప్పుడు వీఐపీలు పర్యటిస్తున్నారు. అదీకాక.. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వివిధ దేశాలకు చెందిన ప్రముఖులు రాష్ట్రానికి తరలి వస్తున్నారు. వారికి భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అలాగే ప్రభుత్వంలోని పెద్దలు సైతం తరచు వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. వీరిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## సుప్రీం వ్యాఖ్యలు వైసీపీకి చెంపపెట్టు

**- ప్రతిపాటి పుల్లారావు**

**అమరావతి, ఫిబ్రవరి11 (నినాదం న్యూస్) :** నేరచరిత్ర ఉన్న నాయకులు ఎప్పుడు మంచి పాలన అందించలేరని, నేరమయ రాజకీయాలపై దేశ అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యలు వైసీపీకి చెంపపెట్టు అని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. హత్యా రాజకీ యాల పునాదులపై వైసీపీని జగన్ నిర్మించారని ఆరోపించారు. అవినీతి, విద్వేష మనే కవచాలతో వైసీపీని కాపాడుకుంటున్నారని చెప్పారు. క్రిమినల్ కేసు లున్న వారు పాలకులయితే జరిగే నష్ట ప్రభావం రాష్ట్రం గత ఐదేళ్లు చవిచూసిందని అన్నారు. హత్యలు చేసి దర్జాగా పాలన సాగించి, తమ తప్పులు కప్పిపుచ్చుకునేందుకు నిస్సిగ్గుగా ఎదుటివారిపై బురదజల్లారని మండిపడ్డారు. అబద్ధాలు, మోసాలతో ప్రజల్ని వంచించి రాష్ట్రాన్ని దోచేసి అప్పుల కుప్పగా మార్చారని ధ్వజమెత్తారు. సమాజంలో ఉండటానికే పనికిరాని వారిని అందలం ఎక్కిస్తే ఎలాంటి పరిణామాలు ఎదుర్కొవలసి వస్తుందో ఇప్పటికైనా ప్రజలు గ్రహించాలని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

## టెక్కీని హత్య చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

**విజయనగరం, ఫిబ్రవరి11 (నినాదం న్యూస్) :** ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను నరికిచంపిన సంఘటన విజయనగరం జిల్లా తెర్లాం మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నెమలాం గ్రామానికి చెందిన కొనాం ప్రసాద్(30) అనే యువకుడు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తూ నెమలాం గ్రామంలోనే ఉంటున్నాడు. ప్రసాద్‌ను గురు తెలియని వ్యక్తులు చంపి గ్రామ శివారులో పడేశారు. గ్రామస్థుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రసాద్ తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గోదావరి జిల్లాల్లో బర్డ్‌ఫ్లూ కలకలం

**- అధికారులను అప్రమత్తం చేసిన కలెక్టర్**

**ఏలూరు,ఫిబ్రవరి11 (నినాదం న్యూస్) :** ఉభయ గోదావరి జిల్లాల్లో బర్డ్ ఫ్లూ కలకలం సృష్టిస్తుంది. కానూరులోని ఓ పౌల్ట్రీలో బర్డ్ ఫ్లూ నిర్ధారణ కావడంతో జిల్లా అధికారులు అప్రమత్తం కావడంతో పాటు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. నెల రోజులుగా పౌల్ట్రీలో కోళ్ల మృత్యువాత పడుతున్నాయని అధికారులు గుర్తించారు. వెంటనే చికెన్ అమ్మకాలు నిలిపివేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. పౌల్ట్రీల పరిధిలో సెక్షన్ 144 అమలులోకి వచ్చింది. వెంటనే అధికారులతో కలెక్టర్ నాగరాణి సమావేశమయ్యారు. వేల్పూరులోని పౌల్ట్రీలో బర్డ్‌ఫ్లూ నిర్ధారణ కావడంతో మాంసం దుకాణాలకు అధికారులు నోటీసులు జారీ చేశారు. మరో రెండు రోజుల్లో శాంపిల్స్ ఫలితాలు రానున్నాయి. బర్డ్‌ఫ్లూపై ఎలాంటి ఆందోళన చెందవద్దు పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్‌నాయుడు తెలిపారు. వలస పక్షుల కారణంగా బర్డ్‌ఎ÷-లో సోకి ఉండవచ్చని పేర్కొన్నారు. బర్డ్‌ఫ్లూ సాధారణంగా ఎక్కడో ఒక చోట వస్తూనే ఉంటుందని వివరించారు. కేంద్రం ఆదేశాల మేరకు నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నామన్నారు. నష్టపోయిన పౌల్ట్రీ రైతులకు పరిహారం అందిస్తామని దామోదర్‌నాయుడు స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో మహిళలకు భయం తప్ప భరోసా లేదు

**- వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి శ్యామల**

**గుంటూరు, ఫిబ్రవరి11 (నినాదం న్యూస్) :** రాష్ట్రంలో మహిళలకు భయం తప్ప భరోసా లేదని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి శ్యామల అన్నారు. మంగళవారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. 'వైఎస్ జగన్ ప్రభుత్వంలో అన్నా అని పిలిస్తే ఆదుకునే పరిస్థితి ఉండేది. ఇప్పుడు అన్నా అని కేకలు పెట్టినా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. తిరుపతిలో లక్ష్మి అనే మహిళకు తీరని అన్యాయం జరిగింది. జనసేన నేత కిరణ్ రాయల్‌ను నమ్మి డబ్బులు ఇస్తే చివరికి ఆమెనే అరెస్టు చేయించారు. అన్యాయానికి గురయ్యాయని లక్ష్మి గోడు వెల్లబోసుకున్నా పట్టించుకోవడం లేదు. చివరికి పోలీసులకు ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదు.ఏపీలో మహిళలు భయంభయంగా బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ అన్యాయాలపై కూటమి నేతలు ఎందుకు మాట్లాడటం లేదు? ఆడపిల్లకు అన్యాయం చేస్తే అదే చివరి రోజు అని చంద్రబాబు చిలుక పలుకులు పలికారు. తొక్కి పట్టి నార తీస్తాం అని చెప్పిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఏం చేస్తున్నారు? వైఎస్ జగన్ హయాంలో ఆడపిల్లల జోలికి రావాలంటే భయపడేవారు. ఈరోజు నేరస్తులు కాలర్ ఎగరేసుకుని తిరుగుతున్నారు. లక్ష్మిని జైపూర్ పోలీసులు వచ్చి అరెస్టు చేస్తారని మూడు రోజుల ముందే కిరణ్‌రాయల్ ఎలా చెప్పాడు? అసలు ఆ పోలీసులను పిలిపించింది ఎవరు? బాధితులనే అరెస్టు చేయడం ఒక్క ఏపీలోనే జరుగుతోంది. ప్రశ్నించే గొంతులను నులిమేయటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. అణచివేయాలని చూస్తే అంతకుఅంతగా ఎదుగుతారని గుర్తుంచుకోండి.పవన్ కళ్యాణ్ సిద్ధాంతం ప్రకారం..కిరణ్ రాయల్‌ను తొక్కిపట్టి నార ఎందుకు తీయలేదు? అదేమంటే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ కాలం గడుపుతున్నారు. ప్రజలకు పోలీసులు ఏమాత్రం రక్షణ కల్పించలేక పోతున్నారు. ఆడపిల్లల కన్నీటి చుక్కలకు కూటమి ప్రభుత్వమే సమాధానం చెప్పాలి. సినిమా ఫంక్షన్‌లలో కొందరు అనవసర వాగుడు వాగుతున్నారు.

## తమిళనాడు కేరళలల్లో పవన్ పర్యటన

**- ఆలయ సందర్శనతో సనాతన ధర్మ పోరాటం**

**- పవన్ నిర్ణయంతో రాజకీయంగా సర్వత్రా ఆసక్తి**




**అమరావతి, ఫిబ్రవరి11 (నినాదం న్యూస్) :**ఏపిలో రాజకీయపరిణామాలు వేగంగా చోటుచేసుకుంటున్నాయి. ప్రజారాజ్యం జనసేనగా రూపాంతరం చెందిందని నటుడు చిరంజీవి చెప్పడం ద్వారా ప్రత్యక్షంగా ఇక తనమద్దతు జనసేనకే అని చెప్పకనే చెప్పారు. అంటే తన అనుయాయులు అంతా పవన్ వెంట నడవాలని ఓ రకంగా ఆదేశించినట్లే. అయితే ప్రజారాజ్యాన్ని కాంగ్రెస్‌లో విలీనం చేస్తే.. జనసేనను బిజెపిలో విలీనం చేస్తారా అని వైకాపా నేత అంబటి రాంబాబు సెటైర్లు విసిరారు. ఈ క్రమంలో కూటమి భాగస్వామిగా ఉన్న బిజెపి ఇప్పుడు దక్షిణాదిపై మరోమారు దృష్టి సారించంది. కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేన నేత పవన్ కళ్యాణ్ బిజెపికి ఆశాకిరణంలా కనిపిస్తున్నారు. సనాతన ధర్మంపై ఇటీవల తిరుమల లడ్డూ సందర్భంగా గట్టిగా స్పందించిన పవన్, చిలుకూరు బాలాజీ ఆలయ పూజారి రంగరాజన్‌పైనా దాడిని తీవ్రంగా తప్పుపట్టారు. సనాతన ధర్మపరిరక్షకు సంబంధించి పవన్ మరోమారు ముందుకు కదల బోతున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 'సనాతన ధర్మ పరిరక్షణ' పర్యటనకు ముహూర్తం ఖరారైంది.

ఆయన ఈ నెల 12వ తేది నుంచి కేరళ, తమిళనాడులో సనాతన ధర్మ బాట పట్టనున్నారు. మాఘపౌర్ణమిని పురస్కరించుకుని ఆయన ఆలయాలబాట పట్టనున్నారని సమాచారం. చిరంజీవితో పోలిస్తే పవన్‌కు మాస్ పుల్లింగ్ ఎక్కువే. ఆ రెండు రాష్ట్రాల్లో నాలుగు రోజులు పాటు వివిధ దేవాలయాలను సందర్శిస్తారు. మొదట కేరళలోని అనంత పద్మనాభ స్వామి ఆలయానికి వెళ్తారు. అక్కడి నుంచి తమిళనాడు లోని మధుర మీనాక్షి, శ్రీపరుశరామస్వామి, అగస్త్య జీవ సమాధి, కుంభేశ్వర దేవాలయం, స్వామిమలైయ్, తిరుత్తై సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయాలను దర్శించుకుంటారు. ఈ ధర్మ ప్రచార యాత్రలో పవన్ ఎక్కువ శాతం తమిళనాడు పైన మాత్రమే దృష్టి సారించినట్టు కనిపిస్తోంది. ఆ రాష్ట్రంలోనూ పట్టు సాధించాలని సకల ప్రయత్నాలు చేస్తున్న భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ కూటమిలో ఉన్న జనసేనను పావుగా రంగంలోకి దించుతోందా అన్న అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే, తమిళనాడులో వచ్చే ఏడాది ఎన్నికలు జరగాల్సి ఉంది. అక్కడ దశాబ్దాలుగా ప్రజల్లో పాతుకుపోయిన డిఎంకె, అన్నా డిఎంకె పార్టీలకు ఏ జాతీయ పార్టీ అడ్డుకట్ట వేయలేక పోతోంది. పూర్తిగా భాష, ప్రాంతీయతకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చే తమిళ ప్రజలు ఇతర పార్టీల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. అయితే, వివిధ రాష్ట్రాల్లో రకరకాల ఎత్తుగడలతో అధికార పీఠాలపై దండయాత్ర సాగిస్తున్న బిజెపి తమిళనాడులోనూ పాగా వేయడానికి శాయశక్తులు ఒడ్డుతోంది. ప్రధానమంత్రి కూడా ఆ రాష్ట్రంలో పర్యటనలు జరపడం దీనికి ఒక నిదర్శనం. అక్కడ రానున్న ఎన్నికలలో ఎలాగైనా జండా పాతడానికి కమలదళం ఉవ్విళ్లూరుతోంది. అందులో పొరుగు రాష్ట్రమైన ఆంధ్రపదేశ్ లో తమతో కలిసి వచ్చే పార్టీలైన తెలుగుదేశం, జనసేనలను వాడుకోవడానికి భాజపా అధినాయకత్వం వ్యూహ రచన చేస్తోంది. అందులో భాగంగానే పవన్ కళ్యాణ్ ద్వారా తమిళనాడు రాష్ట్రంలో ధర్మ ప్రచారానికి 'క్లాప్' కొట్టిందా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. ఈ తెర వెనుక రాజకీయ రహస్యం ఎలా ఉన్నా జనసేన క్యాడర్ మాత్రం పవన్ వెంట నడిచేందుకు సిద్దంగా ఉన్నారు. చిరంజీవి అభిమానులు కూడా ఇప్పుడు తోడు కానున్నారు. పాతతరం ప్రజారాజ్యం నేతలుకూడా జతకలిసే అవకాశాలు లేకపోలేదు. ఆంధ్రప్రదేశ్ లో గత ఏడాది శాసన సభ ఎన్నికలు పూర్తయ్యే వరకూ విప్లవ నేత 'చేగువేరా' భావాలను మాత్రమే అనుసరించిన పవన్, మంత్రి అయ్యాక ఒక్కసారిగా సనాతనధర్మాన్ని ఎత్తుకోవడమే భాజపాతో అంటకాగుతున్నారనడానికి నిదర్శనంగా రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. పవన్ తమిళనాడులో సనాతన ధర్మంపై ఎలాంటి వ్యాఖ్యలు చేసినా చర్చలకు దారి తీసే అవకాశం ఉంది. గతంలో ఉదయనిధి మారన్, స్టాలిన్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యల్ని పవన్ తీవ్రంగా ఖండించారు. నటుడు ప్రకాశ్ రాజ్‌కు కౌంటర్ ఇచ్చారు. ఇప్పుడు పవన్ ఆ రాష్ట్రంలోనే ఆలయాల సందర్శనకు వెళ్ళడం గమనార్హం. డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలకు పూర్తీ భిన్నమైన సిద్ధాంతాలతో ఉండే బీజేపీ తమిళులకు ఎలా దగ్గరవుతుందనేది ఆసక్తికరమైన అంశం. పవన్ కళ్యాణ్ పర్యటన వల్ల వచ్చే లాభం బిజెపి ఖాతాలోకి ఎలాగూ వెళుతుంది. ఢిల్లీ విజయం తరవాత ఇప్పుడు బిజెపి దక్షిణాదిపై పూర్తిగా సారించే అవకాశాలను చేపట్టింది. ఇలా ఎక్కడ ఎప్పుడు ఎలా వెళ్లాలన్న వ్యూహంలో కమలదళ నాయకులు ఉన్నారు.

## గిరిజనుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**- 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదు**

**- ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ**



**అమరావతి,ఫిబ్రవరి11 (నినాదం న్యూస్) :** గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేశారు. గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తాము నిరంతరం పనిచేస్తున్నామని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందించామని గుర్తుచేశారు. అరకు కాఫీతో సహా ఇతర గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ఉమ్మడి రాష్ట్రంలోనే జీవో నెం.3ని తీసుకురావడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు గిరిజనులకు మాత్రమే దక్కేలా కృషి చేశామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా న్యాయపరమైన చిక్కులతో ఆ ఉత్తర్వు రద్దు అయ్యిందని.. దాని పునరుద్ధరణకు తాము కృషి చేస్తామని వివరించారు. గిరిజన ప్రాంతాల్లోని ఆస్తులపై గిరిజనులకే హక్కు ఉండాలన్న ఆలోచనతో వచ్చిన 1/70 చట్టాన్ని మార్చే ఉద్దేశం తమకు ఏమాత్రం లేదని తేల్చిచెప్పారు. అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. అనవసరమైన అపోహలతో ఆందోళన చెందవద్దని గిరిజన సోదరులను కోరుతున్నానని అన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న మీ అభివృద్ధికి సదా కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## వైకాపా హయాంలో భారీగా మద్యం అక్రమాలు

- విజిలెన్స్ విచారణలో అన్నీ బయటపడతాయి
- మద్యం డిపోలను తాకట్టుపెట్టి 25వేల కోట్లు అప్ప
- అందులో 12వేల కోట్లు చెల్లింపులు చేసాం
- మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చాం
- ధరల పెంపు స్వల్పంగానే చేపట్టాం
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి

**అమరావతి,ఫిబ్రవరి11 (నినాదం న్యూస్) :** జగన్ ప్రభుత్వం మద్యం డిపోలను తాకట్టు పెట్టి తెచ్చిన అప్పుల్లో రూ.12వేల కోట్లు చెల్లింపులు చేశామని, మరో రూ.13వేల కోట్లు చెల్లించాల్సి ఉందని ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. 'వైకాపా హయాంలో పెద్ద ఎత్తున మద్యం అక్రమాలు జరిగాయి. జగన్ ప్రభుత్వం చేసిన తప్పుల్ని ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ వస్తున్నాం.గతంలో నకిలీ బ్రాండ్లతో రాష్ట్రంలో మద్యం విక్రయాలు జరిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 150 కొత్త మద్యం బ్రాండ్లను విక్రయిస్తున్నాం అని అన్నారు. మద్యం నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడేది లేదు. అన్ని రకాల తనిఖీలు చేశాకే రాష్ట్రంలో మద్యం విక్రయాలు చేస్తున్నాం. ప్రస్తుతం ఏఈఆర్టీ ద్వారా బాటిల్‌కు రూ.10 పెంచాం. ఈ పెంపు ద్వారా ప్రభుత్వానికి రూ.100 కోట్ల నుంచి రూ.150కోట్ల వరకు ఆదాయం వస్తుంది. అదే సమయంలో రిటైలర్లకూ మార్జిన్ పెరుగుతుంది. త్వరలో నవోదయం కార్యక్రమం ద్వారా అక్రమ మద్యాన్ని అరికడతాం అని కొల్లు రవీంద్ర తెలిపారు. మద్యం ధరల పెంపుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. 2019 నుంచి 2024 వరకు.. ఈ మధ్య కాలంలో మద్యం విషయంలో వైఎస్ జగన్ ఏమీ చేశాడో అందరు చూశారని ఆయన గుర్తు చేశారు. తాము మద్యం పాలసీపై పారదర్శకంగా ముందుకు వెళ్తున్నామన్నారు. మంగళవారం అమరావతిలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ధరలు పెంచడానికి అనేక రకాల మద్యాన్ని తీసుకు వచ్చారని చెప్పారు. గతంలో పనికి మాలిన చెత్త మద్యాన్ని విక్రయించారని ఆయన విమర్శించారు. తాము మాత్రం రిటైలర్ మార్జిన్ 15 శాతం ఉండాలని భావించామన్నారు. తాము ప్రతి బాటిల్‌పై రూ. 10 మాత్రమే పెంచామన్నారు. గత మద్యం అక్రమాలపై విచారణ జరుగుతోందని.. అవన్నీ బయటికి వస్తాయని భయపడుతున్నారని చెప్పారు.ఇక కల్లు గీత కులాలకు 10 శాతం మద్యం షాపులు కేటాయించామని వివరించారు. బీసీలకు అన్యాయం చేస్తున్నారని.. అందులోభాగంగా కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకోవాలని చూశారని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం150 కొత్త బ్రాండ్లు తెచ్చామన్నారు. ఏ మద్యం కావాలో వారే.. ఇండెంట్ పెట్టుకొంటారని వివరించారు. గతంలో మద్యం సిండికేట్ చేసి విక్రయాలు జరిపింది వైఎస్ జగనేనని ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర గుర్తు చేశారు. డిస్టలరీలపై విజిలెన్స్ విచారణ జరుగుతుందన్నారు. బెల్ట్ షాపులనేవి లేవని చెప్పారు. ఓ వేళ బెల్ట్ షాపులు నిర్వహిస్తే మాత్రం కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ప్రభుత్వం మద్యం తాకట్టు పెట్టి రూ. 25 వేల కోట్లు అప్పు తెచ్చారని.. అందుకు సంబంధించిన ఇంకా రూ.13 వేల కోట్లు అప్పు చెల్లించాల్సి ఉందన్నారు.

## అసెంబ్లీకి రావాలంటే జంకుతున్న జగన్

**- ఇంటి దగ్గర ఉంచి ప్రశ్నించడం సిగ్గుచేటు**

**- అసెంబ్లీ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**

**అమరావతి,ఫిబ్రవరి11 (నినాదం న్యూస్) :** వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి ఏపీ అసెంబ్లీ అంటే భయమని అసెంబ్లీ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రతిపక్ష నాయకుడు హోదా ఇస్తేనే వస్తానని జగన్ అంటున్నారన్నారు. మంగళవారం జీవీ ఆంజనేయులు మీడియాతో మాట్లాడారు. 22, 23 తేదీల్లో ఈ నెలలో శాసన సభ్యులకు ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 22వ తేదీన ఓం బిర్లా లోక్‌సభ స్పీకర్, 23వ తేదీన మాజీ ఉపరాష్ట్రపతి ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని చెప్పారు. ఎమ్మెల్యేలకు ఓరియంటేషన్ ఏర్పాటు చేసినందుకు అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, సీఎం చంద్రబాబులకు దన్యవాదాలు తెలిపారు. అటెండెన్స్ విషయంలో విప్‌లు పూర్తి స్థాయి శ్రద్ధ పెట్టాలని నిర్ణయించామన్నారు. ప్రతిపక్ష నాయకుడు ప్రతిపక్షంలోకి రాలేకపోయారని చెప్పారు. అసెంబ్లీకి కూడా జగన్ రాలేదని చెప్పారు. అందుకే ప్రతిపక్ష, అధికార పార్టీ బాధ్యతలు రెండు విజయవంతంగా తామే నిర్వహిస్తామన్నారు. ఇంటిదగ్గర ఉండే ప్రశ్నలు వేస్తానని జగన్ అంటున్నారని...ఇలాంటి విధానం గతంలో ఎన్నడూ లేదని చెప్పారు. సభకు వస్తే సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ప్రతిపక్ష నాయకుడికి ఇంగితం లేదని విమర్శించారు. గతంలో జగన్ టీడీపీ నుంచి ఒకరిద్దరిని వైసీపీలోకి తీసుకుంటే ప్రతిపక్ష హోదా పోతుందని అనలేదా అని నిలదీశారు. ఆయనకు ప్రజలే బుద్ధి చెప్పారని. సభకు రాని జగన్‌కు ప్రజలపై బాధ్యత లేదని మండిపడ్డారు. ఎమ్మెల్యేలు తమ ప్రశ్నలు 14వ తేదీలోగా పంపాలని కోరారు. శాసనసభకు రాకుండా ప్రజల సొమ్మును జీతాలుగా ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. జగన్, వైసీపీ నేతలకు ఆత్మాభిమానం లేదని విమర్శించారు. గౌరవ సభ మరింత గౌరవం పెంచేలా సభను నడిపిస్తామని జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు.

## రామరాజ్యం పేరా అరాచకాలు సాగిస్తే ఊరుకోం

**- ఆలయం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశం**

**అమరావతి, ఫిబ్రవరి11 (నినాదం న్యూస్) :** దేవుడు పేరు చెప్పుకొని మంచి పనులు చేయాలని కానీ దాడులు చేయడం సరికాదని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రామరాజ్యం పేరా అరాచకాలు సాగిస్తే సహించేది లేదని ఆయన హ్చెరించారు.. చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి అమానవీయ చర్య, తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మంగళవారం చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌ను జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావు పరామర్శించారు. సౌందర్య రాజన్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిపై శ్రీధర్ బాబు, మహేందర్ రెడ్డి ఆరా తీశారు. దాడి ఘటనను అడిగి నేతలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద భద్రత పెంచాలని పోలీసులను ఆదేశించారు. రాముని పేరుపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రంగరాజన్‌పై దాడి చేసిన నిందితుల్లో ఇప్పటికే కొందరిని పోలీసులు అరెస్టు చేశారని శ్రీధర్ బాబు గుర్తుచేశారు. రాముడు పేరు మీద దాడులు చేయడం దురదృష్టకరమని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని మహేందర్ రెడ్డి చెప్పారు.

## సంపద సృష్టించి పేదలకు పంచాలన్నదే లక్ష్యం

**-సమర్థ నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యం**

**- అందరూ కష్టించి ముందుకు సాగడం మన కర్తవ్యం**

**- అధికారులతో సిఎం చంద్రబాబు స్పష్టీకరణ**

**అమరావతి, ఫిబ్రవరి11 (నినాదం న్యూస్) :**సంపద సృష్టించి పేదలకు పంచాలన్నదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సమర్థ నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. తను, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, ఎన్‌డిఎ లక్ష్యం ఇదేనని అన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. 'గత ఐదేళ్ల విధ్వంసంతో చాలా వెనుకబడిపోయాం. నెమ్మదిగా ఒక్కో సమస్యను అధిగమిస్తూ ముందుకెళ్తున్నాం. ఆరు నెలల పాలనలో 12.94 శాతం వృద్ధి రేటు కనపడింది. ఫైళ్ల పరిశీలనలో వేగం పెంచాలి. వచ్చిన సమస్యలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలి. సమస్యలను పరిష్కరించి నప్పుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఇదేదో కొంతమందిని ఎత్తిచూపడం కాదు.. వ్యవస్థ మెరుగుపడాలి. రేపటికి మన ప్రభుత్వం వచ్చి 9 నెలలు అవుతోంది. గడిచిన ఐదేళ్ల వైకాపా పాలనను ప్రజలు అంగీకరించలేదు. మనపై విశ్వాసం పెట్టుకుని భారీ మద్దతు ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడల్లా ఏదో ఒక సవాల్ ఉండేది. ఒకట్రెండు కాదు.. ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి. ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. నిర్వీర్యమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకే ప్రజలు అధికార మిచ్చారు. పాలనా వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేశాం. స్వర్ణాంధ్ర-2047 ద్వారా లక్ష్యాలను నిర్దేశిరచుకున్నాం. 15 శాతం వృద్ధిరేటుతో మన ఆర్థిక వ్యవస్థ సుస్థిరం కావాలి. అప్పులు కూడా తీర్చాల్సిన అవసరముంది. వనరులవే.. అధికారులూ వాళ్లే.. కానీ వృద్ధిలో వ్యత్యాసం రావాలంటే కార్యదక్షత కావాలని చంద్రబాబు అన్నారు. మంత్రులు, కార్యదర్శులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి 5 నిముషాలు ముందుగానే వచ్చిన చంద్రబాబు మీటింగ్‌కు మంత్రులు, కార్యదర్శులు సరైన సమయానికి రాకపోవడంతో సీఎం సీరియస్ అయ్యారు. వారి కోసం 10 నిముషాల సేపు ఐదో బ్లాక్ లో వేచి ఉన్నారు. సమావేశాలకు సైతం సమయం పాటించకపోవటంపై సీఎం అందరికీ క్లాస్ తీసుకున్నారు. ఇక నుంచి ఈ తరహా వ్యవహారాలను సహించబోమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్మార్ట్ వర్క్ చేస్తూనే సమయ పాలన కూడా చేయాలని మంత్రులు, అధికారులకు సూచించారు.

# పక్కాగా జీపీ ఎన్నికల నిర్వహణ

- హ్యాండ్ బుక్‌పై ప్రతిఒక్కరూ పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలి
- రిటర్నింగ్ అధికారుల శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**ఖమ్మం, ఫిబ్రవరి 11(నినాదం న్యూస్):** జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను రిటర్నింగ్ అధికారులు నిబంధనల ప్రకారం పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు -2025 రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ, ఓటర్ల జాబితా ప్రచురణ, నామినేషన్ల స్వీకరణ, అభ్యర్థుల నామినేషన్లు నమోదు, నామినేషన్ల స్క్రూటినీ, నామినేషన్ల తిరస్కరణకు గల కారణాలు నమోదు, వ్యాలిడ్ నామినేషన్ అభ్యర్థుల జాబితా ప్రచురణ, నామినేషన్ల ఉపసంహరణ పరిశీలన, పోటీలో ఉన్న అభ్యర్థులకు సీరియల్ నెంబర్ ప్రకారం సింబల్ కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్ జారీ వంటి వివిధ అంశాలపై రిటర్నింగ్ అధికారులకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించాల్సిన సంపూర్ణ బాధ్యత రిటర్నింగ్ అధికారులపై ఉంటుందని, గత అనుభవాలు ఉన్నప్పటికీ హ్యాండ్ బుక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ మరొకసారి నూతనంగా చదవాలని తెలిపారు.

సజావుగా ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టడం, భయభ్రాంతులకు గురి చేయడం నేరమని, దీనికి సంబంధించి సెక్షన్ లతో సహా రిటర్నింగ్ అధికారులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. స్టేజి -2 రిటర్నింగ్ అధికారులు పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని, పి.ఓ, ఓ.పి.ఓ. లను అవసరమైన మేర ఉన్నారో లేదో పరిశీలించాలని అన్నారు. అభ్యర్థులకు అవసరమైన అనుమతుల జారీ, ప్రచార నిబంధనలు తెలుపడం వంటివి పరిశీలించాలని అన్నారు. ప్రిసైడింగ్ అధికారులు కూడా తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణకు, పోలింగ్ నాడు పాటించాల్సిన విధులపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్నికలు, పోలింగ్ సంబంధించి రిపోర్ట్ లను సకాలంలో పంపేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. మనం మొదటిసారి ఎన్నికలు నిర్వహిస్తున్నామనే ఆలోచనతో పని చేయాలని అన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడమే మన ప్రథమ కర్తవ్యమని అన్నారు. ప్రజాస్వామ్య విలువలతో దేశం నిలబడటంలో ఎన్నికలు చాలా కీలకమని, దీనిని సమర్థవంతంగా నిర్వహించడంలో ఉద్యోగులు కీలకపాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా సన్నద్ధం చేసుకుని ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేయాలని, నోటిఫికేషన్ జారీ చేసిన 3 రోజుల లోపు ప్రతి రోజూ నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, నామినేషన్ పేపర్లలో ఖాళీగా ఏమీ ఉంచవద్దని, సంతకాలు పెట్టిన నామినేషన్ పత్రాలను మాత్రమే ఆమోదించాలని అన్నారు. అభ్యర్థి ఎన్ని వార్డులలో నైనా నామినేషన్ దాఖలు చేయవచ్చని, కానీ ఉపసంహరణ గడువు లోపు పోటీ చేసే వార్డు మినహా మిగిలిన వార్డు లలోని నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకోవాలని అన్నారు. నామినేషన్లు స్వీకరించిన తర్వాత అభ్యర్థికి స్క్రూటినీ తేదీ, సమయంతో కూడిన రిసిప్ట్ అందించాలని, స్క్రూటినీ తర్వాత అసంపూర్ణంగా, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నామినేషన్ పత్రాలను తిరస్కరించాలని, నామినేషన్ల తిరస్కారం పై అప్పీల్ చేయవచ్చని, ఈ అప్పీల్స్ ను సంబంధిత అధికారులు ఆరవ రోజు సాయంత్రం 5 గంటల లోపు డిస్పోస్ చేయాలని, 7వ రోజు మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు ఉపసంహరణ గడువు ఉంటుందని, 3 గంటల తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా ప్రకటన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఆర్డీఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, డి.ఎల్.పి.ఓ. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి ఆర్టీఏ ఆఫీస్‌ను సందర్శించిన గజ్జల



**సత్తుపల్లి, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్)** తెలంగాణ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ అథారిటీ డైరెక్టర్ గా నాయీబ్రాహ్మణ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజ్జల వెంకన్న ను, రాష్ట్ర కార్యదర్శిగా ఏలూరి రవి లను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ క్రమంలో మంగళవారం నాడు సత్తుపల్లి ఆర్టీఏ ఆఫీసును సందర్శించారు. సత్తుపల్లి బ్రేక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు డైరెక్టర్ వెంకన్నకు పుష్పగుచ్ఛాలను ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేములపల్లి శ్రీనివాసరావు, మాటూరి వెంకటేశ్వరరావు, ఖమ్మంపాటి కాంతారావు (ఎల్ఐసి), తన్నీరు జమలయ్యా పాల్గొన్నారు.

## సత్తుపల్లి ఆటో యూనియన్ ఎన్నికలు



**సత్తుపల్లి, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్ )** సత్తుపల్లి బస్టాండ్ బంజర అడ్డా ఆటో యూనియన్ కు జరిగిన ఎన్నికలలో ప్రెసిడెంట్ గా అంబోజు శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీగా నందిపాటి రవి, వైస్ ప్రెసిడెంట్ గా షేక్ గుమ్ము (గుంశావలి), జాయింట్ సెక్రటరీగా ఇనపనూరి అబ్రహం, గౌరవ అధ్యక్షులుగా షేక్ బాజీ లు హోరా హోరీగా జరిగిన ఎన్నికల్లో గెలుపొందారు. ఈ ఆటో యూనియన్ లో సుమారు 100 ఆటోలు ఉన్నాయని గత 30 సంవత్సరాల నుండి ఇక్కడ ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నామని ఆటో యజమానులకు డ్రైవర్లకు సహాయ సహకారాలను అందించడానికి తమ పానెల్ సిద్ధంగా ఉన్నదని గెలుపొందిన వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆటో యజమానులు డ్రైవర్లు శ్రేయోభిలాషులు పాల్గొని సంబరాలు చేసుకున్నారు. గెలుపొందిన వారిని పలు సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

# రైతులు అధిక లాభం వచ్చేలా వ్యవసాయం చేయాలి

- పెండింగ్ సన్నరకం బోనస్‌పై నివేదిక సిద్ధం చేయాలి
- ముదిగొండ మండలం గోకినేపల్లిలో రైతులతో మాట్లాడిన కలెక్టర్



**ఖమ్మం, ఫిబ్రవరి 11(నినాదం న్యూస్):** ఉన్న భూమి వనరుల నుంచి రైతులు అధిక ఆదాయం సంపాదించేలా వ్యవసాయ సాగు చేయాలని, అధునాతన పద్ధతులను పాటించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ముదిగొండ మండలం గోకినేపల్లి గ్రామంలో పర్యటించి రైతులతో వివిధ అంశాలపై ముచ్చటించారు. రైతు రుణమాఫీ, సన్న రకం వడ్లకు బోనస్, ఇతర సమస్యలపై రైతుల వెంబటి పంట పొలాల్లో బురదలో చెప్పులు లేకుండా నడుస్తూ కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి 2 లక్షల రూపాయల వరకు రుణాలు ఉన్న లక్ష 34 వేల మంది రైతుల వరకు ఖమ్మం జిల్లాలో రుణమాఫీ జరిగిందని, ఆధార్ కార్డు వివరాల నమోదు, బ్యాంకు సాంకేతిక కారణాల వల్ల కొంత మందికి రుణమాఫీ అందలేదని, సంబంధిత రైతుల జాబితా ప్రభుత్వానికి పంపామని అన్నారు. జిల్లాలో సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి బోనస్ క్రింద దాదాపు 140 కోట్లు చెల్లించామని కలెక్టర్ తెలిపారు. సన్న రకం ధాన్యం పెండింగ్ బోనస్ వివరాలను రైతుల వారిగా ట్రాక్ చేయాలని, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో సంప్రదిస్తూ త్వరలో రైతులకు పెండింగ్ బోనస్ చెల్లిస్తామని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులు కొత్తగా నమోదు చేసుకునేందుకు ఇప్పుడు అవకాశం లేదని, ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రభుత్వ నిర్ణయం ప్రకారం అవకాశం వస్తే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పట్టాదార్ పాస్ పుస్తకం లో భూమి తక్కువగా నమోదయిందని తెలుపగా, ఎంజాయ్మెంట్ సర్వే చేసి సమస్య పరిష్కారానికి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతుల బ్యాంకు వివరాలు సరిగ్గా నమోదు కాలేదని పంపినప్పటికి బ్యాంకులలో పెండింగ్ ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ వెంటనే సంబంధిత రైతుల వివరాలను సవరించి దరఖాస్తులను బ్యాంకు మేనేజర్ లు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, లీడ్ బ్యాంకు మేనేజర్ కు ఫోన్ చేసి ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేసే రైతు రుణ మాఫీ, సన్న రకం ధాన్యం బోనస్, రైతు సంక్షేమ పథకాల డబ్బులు ఎట్టి పరిస్థితుల్లో ఇతర రుణాల క్రింద జమ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.గ్రామంలో 3 వేల జనాభాకు ఒకే స్మశాన వాటిక ఉందని, మరో స్మశాన వాటిక ఏర్పాటుకు గ్రామ పంచాయతీ తీర్మానం చేసి పంపాలని, తప్పనిసరిగా మంజూరు చేస్తామని కలెక్టర్ అన్నారు. ఎటువంటి పంటలు సాగు చేస్తున్నారు, విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయా వంటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పెద్ద రైతులతో ఇతర రైతులకు సాగు పద్ధతులు, వ్యవసాయ అధికారుల తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో అమలు అవుతున్న పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. పాల దిగుబడి వచ్చే విధంగా చూడాలని, పాలల్లో కొవ్వు శాతం అధికంగా వచ్చేలా పశువులకు మేత వేయాలని కలెక్టర్ తెలిపారు. పంట పొలాలకు వెళ్లే విధంగా రెండు మట్టి రోడ్లను వేస్తామని, తర్వాత డాంబర్ రోడ్డు వేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏ.ఓ., ఏ.ఈ.ఓ. లు, రెవిన్యూ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మూగజీవాల రక్షణకు తగు జాగ్రత్త వహించాలి





- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**దమ్మపేట, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో పశువైద్య శాలలో ఏర్పాటు చేసిన పెర్టిలిటీ క్యాంప్ కు స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొని పశు వైద్యులకు పలు సూచనలు చేశారు. మూగ జీవాలకు కావలసిన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పశువులు రోగాల భారిన పడకుండా తగు జాగర్తలు తీసుకోవాలన్నారు. ఇటీవల కోళ్లు మృత్యువాత పడుతున్న తరుణంలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వ్యాధిని నిర్మూలించడానికి మందులు అందుబాటులో ఉంచతూ గ్రామాలలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని వైద్యులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా పాలన నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పరిస్కార దిశగా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు తేజా రాణి, శ్యాంబాబు, ప్రశాంత్, గోపాలమిత్ర సభ్యులు, కాంగ్రెస్ నాయకులు యర్ర వసంతరావు, మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# వీర రాఘవరెడ్డి అరెస్టు

- రంగరాజన్‌పై దాడి చేసిన నిందితులు అరెస్టు
- మీడియా సమావేశంలో వెల్లడించిన డిసిపి శ్రీనివాస్



**చేవెళ్ల, ఫిబ్రవరి11 (నినాదం న్యూస్):** చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకుడు రంగరాజన్ పై దాడి గురించి రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ అయన కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈనెల ఏడవ తేదీన రాఘవరెడ్డి 20మంది అనుచరులతో కలిసి రంగరాజన్ ఇంటికి వెళ్లి దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డి, ఇద్దరు మహిళలు సహా మొత్తం ఆరుగురిని అరెస్టు చేశామున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపించామని, దాడి చేసిన వారు ఖమ్మం, నిజామాబాద్‌కు చెందినవాళ్లుగా గుర్తించామన్నారు. రామరాజ్య స్థాపన కోసం తమకు ఆర్థికంగా సాయం చేయాలని, రామరాజ్యంలో సభ్యుల్ని చేర్పించాలని డిమాండ్ చేశారు. అందుకు నిరాకరించడంతో రంగరాజన్ పై దాడి చేశారున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన వీర రాఘవరెడ్డిని కూడా అదుపులోకి తీసుకున్నామన్నారు. అడ్డొచ్చిన ఆయన కుమారుడిపై కూడా దాడి చేశారన్నారు. వీర రాఘవరెడ్డి బ్యాచ్ పై చిలుకూరు బాలాజీ ఆలయ మేనేజింగ్ కమిటీ చైర్మన్ ఎంవీ సౌందర్ రాజన్ పోలీసులకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తునికి బండల జీపీ భవనానికి పూర్తి మద్దతు



- కార్యదర్శి తీర్మానంతోనే భవన నిర్మాణాలు ప్రారంభం

**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని తుని కి బండల గ్రామంలోని నిర్మిస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయ భవనానికి వలసల్లా రాయిలంక ఇప్పనపల్లి తునికిబండల గ్రామాల ప్రజలు సంపూర్ణంగా మద్దతు తెలపడం జరిగిందని ఆయా గ్రామాల దొర పటేల్ గొగ్గెల వెంకటయ్య, తాటినరసయ్య రాజమల్లు రామయ్య, జోగా వెంకటయ్య దొర, పూనెం కృష్ణయ్యపటేల్,గొగ్గెల ఎర్రయ్య దొర, ఈసం భద్రయ్య, గాదయ్య, తాటి ముత్తయ్య, ప్రసాద్, బుజ్జయ్య, ఎల్లయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత 2023 సంవత్సరంలో రామంజిగూడెం గ్రామపంచాయతీకి భవనం మంజూరైనప్పటికీ, గ్రామస్తులు ఏడాదైనా ఎలాంటి స్థలం చూపించకపోవడం, నిర్లక్ష్యం మూలాన రెండేళ్లు గడిచిన నేపథ్యంలో తునికిబండల గ్రామానికి చెందిన దొర పటేల్ గ్రామస్తులు సంయుక్తంగా, గ్రామ పంచాయతీ కార్యదర్శి అన్వేష్ తీర్మానంతో ప్రజలు కొంత స్థలాన్ని ఏర్పాటు చేసి ఇవ్వడంతో,ఆ స్థలంలో జనవరి నెలలో తునికిబండల గ్రామంలోని నూతనంగా గ్రామపంచాయతీ శంకుస్థాపనను గ్రామపంచాయతీ కార్యదర్శి అన్వేష్ పంచాయతీరాజ్, పంచాయతీరాజ్ ఏఈ వంశీకృష్ణ, డిఈ రాంబాబుల ఆధ్వర్యంలో పునాదులు తీసి నిర్మాణం చేపడుతున్న క్రమంలో రామంజిగూడెం గ్రామానికి చెందిన కొందరు రాజకీయ స్వలాభం కోసం గ్రామపంచాయతీ భవనం నిర్మాణానికి అభ్యం తరం తెలపడం సరైనది కాదని వారు మండిపడ్డారు. ప్రభుత్వం ఎన్నికల కోడ్ నేపథ్యంలో వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ తునికి బండల గ్రామానికి చెందిన ప్రజలు మూకుమ్మడిగా స్థల క్రయవిక్రయం చేసి పంచాయతీ భవన నిర్మాణానికి తోడ్పాటు అందించడంతో, నిర్మాణం జరుగుతున్న ప్రదేశంలో రామంజిగూడెం ప్రజలు అడ్డుకోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మండల అధికారులు చొరవ చూపి జరిగిన విషయాలను ప్రజలకు వివరించి తునికిబండల గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి, సహాయ సహకారాలు అందించేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రామయ్య, నరసయ్య, ప్రదీప్,రాజేందర్, వసంతరావు, రమేష్, సమ్మయ్య, శ్రీను, రాజేష్, కృష్ణ, రాజబాబు, శ్రీను, ఎల్లయ్య, బుజ్జయ్య, ప్రసాద్, రామలక్ష్మి, కమల, భద్రమ్మ, బాయమ్మ, రజిత, లావణ్య, సమ్మక్క, లక్ష్మి, సావిత్రి, రత్తమ్మ, సారమ్మ, సుశీల, శారద,లక్ష్మయ్య, మోకాళ్ళ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌నెట్ వినియోగంపై అవగాహన ఉండాలి

- జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ



**ఖమ్మం, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** ఇంటర్ నెట్ వినియోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గివుండాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మజ అన్నారు. సోమవారం సురక్షిత ఇంటర్ నెట్ దినోత్సవం పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, సిబ్బందికి ఇంటర్ నెట్ వినియోగంపై చేపట్టిన వర్క్ షాప్ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి పాల్గొన్నారు. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటి మంత్రిత్వ శాఖ, ఐసియా ప్రాజెక్ట్ ద్వారా, యన్ఐసి, సీడాక్ కేంద్ర సంస్థల సహకారంతో సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా అన్ని జిల్లాల్లో సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై వర్క్ షాప్ నిర్వహించారని, ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో యన్ఐసి జిల్లా కేంద్రం అద్వర్యంలో సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా రెవెన్యూ అధికారిణి తెలిపారు. వర్క్ షాప్ లో భాగంగా యన్ఐసి అధికారులు డి.ఐ.ఓ. రాంప్రసాద్, డి.ఐ.ఏ. భిక్షు సురక్షిత ఇంటర్ నెట్ వినియోగం, సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా జాగ్రత్తలు తదితర అంశాలపై అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సురక్షిత ఇంటర్ నెట్ వినియోగంపై రూపొందించిన బ్రోచర్ ను జిల్లా రెవెన్యూ అధికారిణి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ధన్‌పాల్ ఇంట్లో త్రిపుర గవర్నర్ తేనీటి విందు



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 2 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా మంగళవారం నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి విచ్చేసిన త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేన రెడ్డికి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తన స్వగృహంలో తేనీటి విందు ఏర్పాటు చేశారు. అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ జిల్లా ప్రముఖులతో కలిసి గవర్నర్ కి బొకే, శాలువాతో ఘనంగా సత్కారించి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మి నారాయణ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు, పోతన్ కర్ లక్ష్మి నారాయణ, న్యాలం రాజు, బీజేపీ మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందించిన భానోత్ మదన్‌లాల్



**వైరా, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును హైదరాబాదులో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాసం నందు వైరా మాజీ శాసనసభ్యులు వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ బాణోత్ మదన్ లాల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. హైదరాబాదులో మంగళవారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాసము నందు జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా నాయకులతో కలిసి భాణోత్ మదన్ లాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైరా నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలిపే ధ్యేయంగా పనిచేయాలని అందుకు అందరు సిద్ధంగా ఉండాలని కేటీఆర్ అన్నారు.ఈ సందర్భంగా మదన్ లాల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయమే ధ్యేయంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కృషి చేస్తామని పార్టీ శ్రేణులు కూడా సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## జిల్లాస్థాయి సైన్స్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్) :** జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా ఫిబ్రవరి28న జన విజ్ఞాన వేదిక మల్లు స్వరాజ్యం ట్రస్టు, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సైన్స్ సంబరాలు పోస్టర్ లను మంగళవారం నిర్మల హృదయ పాఠశాలలో ఆవిష్కరించారు. ఫిబ్రవరి 25న నిర్మల హృదయ పాఠశాలలో నిర్వహించే జిల్లా స్థాయి సైన్స్ పోటీలను జయప్రదం చేయాలన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, డ్రయింగ్, ఉపాధ్యాయులకు ఉపాన్యాస పోటీలు ఉంటాయాన్నారు. గెలుపొందిన వారికి వరుసగా 3 వేలు, 2 వేలు, వెయ్యి రూపాయల క్యాష్ ప్రైజ్ తో పాటు మెమొంటోస్ ఉంటాయాన్నారు. ప్రతి స్కూల్ నుండి పోటీ కి ఒక్కరు చొప్పున పంపాలన్నారు. ఛీఫ్ గెస్ట్ గా డీ ఈ ఓ. శ్రీ అశోక్ హాజరవుతారన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో నర్రా రామారావు, జయని నెహ్రు, రామ్మోహనరావు, కొయేడి నర్సింలు గౌడ్, ప్రసాదరావు, శ్రీనివాస్,రామకృష్ణ, నిర్మల్ హృదయ స్కూల్ ప్రిన్సిపాల్ నిర్మల, సరిత, సూరి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీపై ధ్వజమెత్తిన ఎమ్మెల్యే రాగమయి




**సత్తుపల్లి, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నాడు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాఘమయి మాట్లాడుతూ ప్రతిపక్ష బీ.ఆర్.ఎస్ పార్టీపై మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు బీ.ఆర్.ఎస్ పార్టీ ని నమ్మి మరోసారి మోసపోవద్దని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో ఆ పార్టీ నాయకులు కె.సి.ఆర్, కే.టి.ర్ , హరీష్ రావులు ఎన్నో హామీలను ఇచ్చి అమలు చేయకుండా వాగ్దానాలకు మాత్రమే పరిమితం చేశారని ధ్వజమెత్తారు. వాగ్దానాల అమలుపరచకుండా అభివృద్ధి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. 10 సంవత్సరాల బి.ఆర్.ఎస్ ప్రభుత్వ కాలంలో అభివృద్ధి సూన్యం అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి బి.ఆర్.ఎస్ పార్టీ ఓర్వలేక పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ అధ్యక్షులు దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణారావు, కమల్ పాషా, మాజీ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, కౌన్సిలర్స్ కంటే నాగలక్ష్మి, దూదిపాల రాంబాబు, నాగుల్ మీరా, నాయకులు మానుకోట ప్రసాద్, సారథి రెడ్డి, టోపీ శ్రీను కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పుట్ట శైలజ జన్మదిన వేడుకలు

**మహాదేవపూర్, ఫిబ్రవరి 11, ( నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో మంగళవారం మంథని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకురాలు పుట్ట శైలజ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహాదేవపూర్ చౌరస్తాలో బి ఆర్ ఎ స్ పార్టీ నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు కేదారి గీత ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, మాజీ ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్, టౌన్ అధ్యక్షుడు కూర తోట రాకేష్, యూత్ మండల అధ్యక్షుడు అలీమ్ ఖాన్, శంకర్, రవీందర్, పోత వెంకటస్వామి, సాజిద్, రాజశేఖర్, బాపూరావు, వంశి వర్ధన్ రావు, నరసింహ స్వామి, ఇస్తాక్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## మక్క తోటపై అడవి పందుల దాడి

### - లక్ష మేర పంట నష్టం

**మహాముత్తారం, ఫిబ్రవరి 11(నినాదం న్యూస్):** అడవి పందులు అన్నదాతలను ఆగం చేస్తున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామానికి చెందిన అజ్మీర పూల్ సింగ్ నాయక్ చెందిన మక్క తోటపై దాడి చేసి పంటను ధ్వంసం చేశాయి. సోమవారం రాత్రి జరిగిన ఈ సంఘటన సదరు రైతుకు నష్టం కల్గించింది. అడవి పందుల దాడితో పంట ధ్వంసమై లక్ష రూపాయల మేర నష్టం జరిగినట్లు రైతు తెలిపారు. కాగా మంగళవారం ఏఈఓ శశివర్ధన్ అడవి పందుల దాడిలో ధ్వంసమైన పంట చేనును పరిశీలించి నష్టాన్ని అంచనా వేశారు. దాదాపు 40 గుంటల మక్క చేనును అడవి పందులు ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. అడవి పందుల దాడిలో ధ్వంసమైన మక్క చేనును అటవీశాఖ అధికారులు పరిశీలించి నష్టపరిహారం ఇప్పించాలని బాధిత రైతు కోరుతున్నాడు.



## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

### -మరిపెడ సీఐ రాజ్‌కుమార్ గౌడ్

**డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 11(నినాదం న్యూస్ ):** మహబూబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్ అన్నారు..మరిపెడ,సీరోల్,చిన్న గూడూర్ మండలాలలో ఇసుక రవాణా కోసం ఎలాంటి అనుమతులు లేవని చట్టాన్ని అతిక్రమించి ఇసుక రవాణా చేస్తే పబ్లిక్ ప్రాపర్టీ,గనుల చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు.అన్ని ఇసుక ర్యాంపుల వద్ద వాహనాల రాకపోకలు జరపకుండా గాతులు తీయడం జరిగిందని,గతంలో ఇసుక రవాణా కేసులు ఉన్న వారి పైన ఇప్పుడు కూడా కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు.



## ప్రారంభమైన నెమళ్ల గుట్ట జాతర

**మంగపేట, ఫిబ్రవరి 11 ( నినాదం న్యూస్ ):** మండలంలోని జబ్బోని గూడెం గ్రామ శివారులో నెమల్ల గుట్టపై ఉన్న సమ్మక్క సారలమ్మ నాగులమ్మ జాతర మంగళవారం నుండి ప్రారంభమైంది. జాతరలో తొలిరోజైన మంగళవారం ఆలయ ప్రధాన పూజారి ( దేవరబాల ) కుంట్ల నరేష్ ఆధ్వర్యంలో మండె మెలుగు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం జాతర పరిసరాలను ప్రోక్షణ చేసి పూజా సామాగ్రిని శుద్ధిచేశారు. అనంతరం పూజారులు, వడ్డెలు గ్రామ దేవతలను ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేశారు. కాగా ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాలైన కోమటిపల్లి, బిక్షంపేట, బోరునరసాపురం, మంగపేట, కమలాపురం గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.



## మారుతున్న పద్ధతులకు అనుగుణంగా విద్యాబోధన

### -ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి

**మహాదేవపూర్ ఫిబ్రవరి 11, ( నినాదం న్యూస్):** నేటి కంప్యూటర్ యుగంలో మారుతున్న పద్ధతులకు అనుగుణంగా విద్యాబోధన చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి అన్నారు. మంగళవారం నాలుగు మండలాల బయాలజీ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుల ఒకరోజు వర్క్ షాపు ను మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులు పెంపొందించడానికి ప్రతి పాఠశాలలో ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ లు వాడి అందులో ఉన్న పాఠ్యాంశాల ఆధారంగా విద్యా బోధన చేయాలని దాంతో విద్యార్థుల్లో సామర్థ్యాన్ని పెంచవచ్చని తెలిపారు. సైన్స్ పట్ల అభిరుచి క్తి పెంపొందించగలిగితే గొప్ప ఆలోచనలతో భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదిగే అవకాశం ఉందని వివరించారు. అనంతరం కి రిసోర్స్ పర్సన్ కే శ్రీనివాస్ ఫ్లాట్ ప్యానెల్స్ వినియోగించే విధానంపై అవగాహన కల్పించి ఉపాధ్యాయులతో విడివిడిగా వాటిని ఓపెన్ చేయించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ కామెడీ సతీష్ రెడ్డి, దేవ్ సింగ్, కుసుమవెంకటేశ్వర్లు, వసుదప్రియ, కొమ్మ జ్యోతి, రవీందర్, సీనియర్ ఉపాధ్యాయులు కిషన్ నాయక్, దారం వెంకటేశ్వర్లు, రాచకొండ భాస్కర్, దయానంద్ స్వామి, శ్యాం కుమార్, సరిత, మేరీ బాయి తో పాటు నాలుగు మండలాల బయాలజీ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వామ్మో పులి

### - మహాదేవపూర్ అడవుల్లో పులి సంచారం
### - అడుగులు గుర్తించిన అటవీశాఖ అధికారులు
### - భయాందోళనలో అటవీ గ్రామాల ప్రజలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడవుల్లో పులి సంచారం కలకలం రేపుతోంది. గత కొద్ది నెలల క్రితం పులి సంచరించినట్లు విస్తృత ప్రచారం జరుగగా తాజాగా మహాదేవ్‌పూర్ రేంజ్ పరిధిలోని అడవిలో ఓ వ్యక్తికి పెద్దపులి కన్పించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో అడవిలో పెద్దపులి సంచరించిన ఆనవాళ్లను, అడుగులను అటవీశాఖ అధికారులు గుర్తించారు. కాటారం మండలం నస్తూరుపల్లి గ్రామానికి చెందిన వెంకటి అనే వ్యక్తి తన పశువుల కోసం అడవిలోకి వెళ్లి వస్తుండగా మహదేవపూర్ దిశగా వెళ్తున్న పెద్దపులిని చూసినట్లు గ్రామస్తులకు చెప్పడం కలకలం రేపుతోంది. ఈ విషయంపై స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. డిప్యూటీ రేంజర్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది అడవుల్లోకి వెళ్లి పెద్దపులి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అటవీ ప్రాంతంలో పెద్దపులి పాద ముద్రలను గుర్తించిన అటవీశాఖ అధికారులు ఆ పులి ఎటు నుంచి వచ్చింది ఎటు వెళ్లిందని పరిశీలన చేస్తున్నారు. అటవీశాఖ అధికారులు సైతం పెద్దపులి సంచరించినట్లు ధృవీకరించడంతో సమీప గ్రామాల్లోని ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఈ మేరకు అటవీ ప్రాంతాల్లోని సరిహద్దు గ్రామాల్లో పులి సంచారంపై చాటింపు వేయిస్తున్నారు.



### గ్రామీణ జర్నలిస్టుల

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**కోదాడ, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** గ్రామీణ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తప్పనిసరిగా చేస్తామని, వారి సంక్షేమమే ధ్యేయంగా టి డబ్ల్యూ జే హెచ్ 143 యూనియన్ ముందుకు కొనసాగుతుందని టి యు డబ్ల్యూ జే హెచ్ 143 యూనియన్ జిల్లా అధ్యక్షులు వజ్జే వీరయ్య, సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు. కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ,ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో నియోజకవర్గం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా నియమితులైన కొలిచలం నరేష్ సన్మాన కార్యక్రమంలో వారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేష్ ను ఘనంగా సన్మానించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు. తప్పనిసరిగా అన్ని విధాల అండదండలు ఉంటాయంటూ హామీ ఇచ్చారు. నూతన ప్రభుత్వంలో తప్పనిసరిగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండించి పూర్తిస్థాయిలో కఠిన చట్టాలను అమలు చేయాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ ఏ విలేకరికి ఇబ్బందులు ఏర్పడిన వెంటనే వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో.... టి యు డబ్ల్యూ జే హెచ్ 143 యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నారపరాజు హరికిషన్ రావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు శ్యామ్ సుందర్ రెడ్డి,కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు, ఎలక్ట్రానిక్‌ఏ ప్రింట్ మీడియా బృందం సభ్యులు పాల్గొన్నారు.



## డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న బ్రిక్స్ కంపెనీ

### -బ్రిక్స్ కంపెనీ ఎదుట పురుగుమందు బాటిల్లతో కార్మికుల నిరసన



**కోదాడ, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని ఓపి యు.ఎస్ బ్రిక్స్ కంపెనీ నిర్వాహకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆ కంపెనీలో పని చేసే కార్మికులు ఆరోపించారు. మంగళవారం పురుగుమందు బాటిలతో కంపెనీ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంవత్సర కాలం నుండి బ్రిక్స్ లోడ్ తోలుతున్న అరకొర డబ్బులు చెల్లిస్తూ మొత్తం డబ్బులు చెల్లించడం లేదని వారు ఆరోపించారు 14 లక్షల వరకు డబ్బులు చెల్లించాలని డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తుంటే వేరే లారీలతో బ్రిక్స్ తరలిస్తున్నారని న్యాయం చేయాలని వారు కోరారు.

## బిఆర్ఎస్ నాయకులకు ధర్నా చేసే హక్కు లేదు

**నర్సంపేట, ఫిబ్రవరి 11(నినాదం ):** పదేళ్ల కాలంలో ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు గ్రామాల్లో ధర్నాలు చేసే హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి అన్నారు.మంగళవారం నల్లబెల్లి మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతి రెడ్డి మాట్లాడారు.బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారం లో ఉండి ప్రజాసమస్యలు గాలికి వదిలేసి అక్రమంగా ఆస్తులు సంపాదించుకొని అభివృద్ధిని మరిచారన్నారు.రైతుల సమస్యలు పట్టించుకోకుండా కేవలం టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు,నాయకులకు మాత్రమే పథకాలు అందించి నిజమైన లబ్ధిదారులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించని చరిత్ర మీదన్నారు.అకాల వర్షం వల్ల వంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించకుండా భూమిలేని టిఆర్ఎస్ నాయకులకు నష్టపరిహారం అందించారని ఆరోపించారు. అగ్గిపెట్టెంత ఇంటిలో కొడుకు,కోడలు,కూతురు,అల్లుళ్ళు ఇంటి యజమానులు, ఎక్కడుంటారని చెప్పి, డబుల్ బెడ్ రూం ఇల్లు కట్టిస్తామని డివిజన్ ఒక్క ఇల్లు కట్టియ్యాలేదన్నారు.

దళితుని సీఎం చేస్తా,దళితులకు 3 ఎకరాల భూమిస్తా, నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం అని కనీసం ఊరికో ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు.ఒక్క రేషన్ కార్డు ఇవ్వ లేని మీపాలన కాలంలో పుట్టిన పిల్లలకు రేషన్ కార్డులో నమోదు చేయలేని మీరు ధర్నా చేయడమెందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు , 500 గ్యాస్యాస్ సిలిండర్ , ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కుల గణన, బీసీ రిజర్వేషన్ ,ఆత్మీయ భరోసా లాంటి పథకాలు ప్రజలకు ఇస్తుంటే ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి అబద్దాపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. మీరు చెప్పే బూటక మాటలను ప్రజలు విశ్వసించడం లేదని,ఆ ప్రజలే మీకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పుతారని తిరుపతి రెడ్డి హెచ్చరించారు.ఈ సమావేశంలో నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాలఅశోక్, ఇస్తారు శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మండలం ఉపాధ్యక్షులు మాలోత్ మోహన్,మండల కార్యదర్శి జెట్టి రామూర్తి ఇంద్ర రెడ్డి కిసాన్ సెల్ మండలం, అధ్యక్షులు ఏడాకుల సంపత్ రెడ్డి, ఎస్టీ సెల్ మండలం అధ్యక్షులు బావుసింగ్,నాయకులు జిల్లా మునీందర్,తేజవత్ సమయ్య నాయక్,బీసీ సెల్ మండలం వైస్ ప్రెసిడెంట్ వైనాల పవన్,రుద్రగూడెం గ్రామ అధ్యక్షులు అజ్మీరా తిరుపతి, మాజీ సర్పంచ్ పోలుదాసరి భద్రయ్య,శంకరయ్య, జరుపుల రమేష్ పాల్గొన్నారు.



## విపత్తులపై ప్రజలకు అవగాహన



**మహాదేవపూర్. ఫిబ్రవరి 11,( నినాదం న్యూస్):** విపత్తుల సమయాల్లో సంబవించే ప్రమాదాలవల్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల పై జాతీయ విపత్తు నివారణ బృందం ప్రజలకు అవగాహన కల్పించారు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని అన్నారం, పల్గుల, మద్దులపల్లి, చంద్రుపల్లి గ్రామాల్లో జాతీయ విపత్తు నిర్వహణ బృందం పర్యటించారు, వరదలు అగ్ని ప్రమాదం గుండె పోటు సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహనకల్పించారు,ఈ కార్యక్రమం లో మహాదేవపూర్ తహసీల్దార్ ప్రహల్లాద్ రాథోడ్, ఆర్ ఐ, రామ్మోహన్ రెడ్డి, ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రజలు పాల్గోన్నారు,

## అందుల ఆదర్శ పాఠశాలలో అన్నదానం



**వరంగల్ ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్ ) :** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరయోగుల కీ.శే అశోక్ – ఆండలు దంపతుల కుమారుడు – కోడలు వరయోగుల అరుణ్ – చందన పెళ్లిరోజు సందర్భంగా వారి సహహాకారంతో సహకారంతో వరంగల్ ఆటోనగర్ నందు గల లూయిస్ అందుల ఆదర్శ పాఠశాల చిన్నారులకు 378వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## అర్చకులు రంగరాజన్ పై దాడిని ఖండించిన పాస్టర్స్

### -జిల్లా పాస్టర్స్ పెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ దుర్గం ప్రభాకర్

**సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 11(నినాదం):** రంగారెడ్డి జిల్లా చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ పై మతం ముసుగులో కొందరు దుండగులు దాడి చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ దుర్గం ప్రభాకర్, సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవరెండ్ డా.జలగం జేమ్స్ లు తెలిపారు.మంగళవారం జిల్లాలోని ఆత్మకూర్(ఎస్ ) మండల కేంద్రంలోని పాస్టర్ రెవరెండ్ తాడంకి కిరణ్ బాబు ఇమ్మానియెల్ ప్రార్ధన మందిరంలో జరిగిన సమావేశంలో వారు సంయుక్తంగా మాట్లాడారు.ఇటీవల కాలంలో కొందరు అర్చకులు,ఫాస్టర్స్ పై అనేక మతోన్మాద దాడులు చేస్తున్నారని,ఇది మన దేశ సంస్కృతి కాదన్నారు.మత గురువులు అంతే ఆధ్యాత్మిక బోధనలు అందించే వారని,దేశ క్షేమం,ప్రజల సంక్షేమం కోరుకునే వారు ఆయా మత గురువులన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రకారం మతాలు అనేవి ఆయా వ్యక్తుల వ్యక్తిగత విషయం అయినప్పటికీ,సమాజంలో కొందరు మతోన్మాద ముసుగులో ఇతరులపై దాడి చేయడం అనేది సహించారాని నేరం అన్నారు.రామరాజ్యం అనే ర్యాడికల్ సంస్థకు అర్చకులు రంగరాజన్ వారి వారి సంస్థకు మద్దతు ఇవ్వడం లేదనే ఆక్రోషంతో దాడి చేయడం సరికాదన్నారు.వీరు యువతను తప్పుడు మార్గంలో నడిపిస్తూ సమాజాన్ని తప్పుద్రోవ పట్టిస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి దాడులు హిందూ,ముస్లిం,క్రైస్తవ మతాలతో పాటు ఇతర మతాలకు చెందిన మత బోధకులపై,వ్యక్తులపై కొన్ని ఆంక్షల పేరుతో దాడులు చేస్తే తాము ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సమాజంలో నివసించే వ్యక్తులుగా భారత పౌరులుగా తాము ఈ దాడిని తీవ్రంగా ఖ%శీ%డిస్తున్నట్లు తెలుపుతూ అన్నీ మతాలవారు ముక్తా కంఠంతో దీనిని ఖండించాలని అన్నారు.రంగరాజన్ పై సుమారు 20 మంది దాడి చేసినట్లు ఇప్పటికే పోలీసులు గుర్తించారని,వారిని త్వరగా పట్టుకొని చట్ట పరంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ.మత సామరస్యాన్ని కాపాడటంలో తెలంగాణ రాష్ట్రం ముందు ఉందని,దాన్ని భ్రష్టు పట్టించే ఎంతటి వారి పైనైనా ఉపేక్షించేది లేకుండా ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ సమావేశంలో ఫాస్టర్స్ పెలోషిప్ గౌరవ సలహాదారులు బొక్క ఏలియా రాజు,పెన్ పహాడ్ మండల అధ్యక్షులు రెవ.జాన్ ప్రకాష్,రెవ.పివి బోయాజ్, రెవ.బానోత్ సుధాకర్,పాస్టర్స్ బొప్పాని అన్వేష్,పుల్లూరు మహేందర్,మల్లేపల్లి ప్రకాష్ పాల్ తదితరులు పాల్గొన్నారు.



## గ్యాస్ డెలివరీలో.... అంతా మా ఇష్టం...?

**మహాదేవపూర్ ఫిబ్రవరి 11, ( నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్యాస్ గోదాం నుండి డెలివరీ చేస్తున్న డెలివరీ బాయిలు వినియోగదారులకు చుక్కలు చూపిస్తున్నారు. అంతా మా ఇష్టమే మాకు నచ్చిన వారికే డోర్ డెలివరీ చేస్తామంటూ వారు ప్రవర్తిస్తున్న తీరు గ్రామాల్లో విమర్శలకు దారితీస్తుంది. గ్యాస్ బుక్ చేసుకుని ఓటిపి వచ్చిన తర్వాత కూడా గ్రామాల్లోకి డోర్ డెలివరీ చేయడానికి వచ్చిన డెలివరీ బాయిలు అదనంగా ట్రాన్స్పోర్ట్ వసూలు చేస్తున్న పట్టించుకోకుండా గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ సంస్థ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన వారు తీరు మారడం లేదనేది గ్రామాల్లో చర్చ. డెలివరీ బాయ్స్ డోర్ డెలివరీ చేసే క్రమంలో అదనపు చార్జీలు తీసుకొని కూడా వారికి ఇష్టం వచ్చిన వారికి హొటల్లు, గ్యాస్ నింపే వారికి ఇష్టారీతిన అధిక రేట్లకు అమ్ముకుంటున్న తీరు పట్ల వినియోగదారులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. ఇప్పటికైనా గిరిజన కో-ఆపరేటివ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్యాస్ గోదాం డెలివరీలలో జరుగుతున్న దోపిడిని ఎంతైనా అరికట్టాల్సి ఉందని వినియోగదారులు కోరుతున్నారు.



## రోడ్డు ప్రమాదంలో వికలాంగుడు మృతి

**భూపాలపల్లి, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** తాము ప్రయాణిస్తున్న ట్రై సైకిల్ అదుభతప్పి చెట్టుకు ఢీకొని జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వికలాంగుడు మృతిచెందగా మరో వికలాంగులకి గాయాలైన సంఘటన భూపాలపల్లి మండలంలోని వజినపల్లి గ్రామంలో జరిగింది. మంగళవారం సాయంత్రం జరిగిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. చిట్యాల మండలం కొత్తపేట గ్రామానికి చెందిన పోల్సాని శ్రీనివాసరావు(49), మలహర్ మండల్ నాచారం గ్రామానికి చెందిన కొడారి సారయ్య(50) ఇద్దరు దివ్యాంగులు కలసి ఒకే ట్రై సైకిల్ పై వ్యక్తిగత పని నిమిత్తం భూపాలపల్లి నుండి నేరేడుపల్లి వైపు వెళ్తున్న క్రమంలో వజినపల్లి గ్రామం మూలమల్పు వద్ద వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీకొంది. ఈ ఘటనలో కొడాలి సారయ్య తలకు తీవ్ర గాయాలు కాగా, శ్రీనివాసరావుకు కుడికాలు విరిగింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని 108కు సమాచారం అందించగా, సకాలంలో 108 సంఘటన స్థలాన్ని చేరుకొని క్షతగాత్రులను ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే సారయ్య మృతి చెందినట్లు సిబ్బంది తెలిపారు. కాగా తీవ్ర గాయాలు పాలైన మరో క్షతగాత్రుడు శ్రీనివాసరావును మెరుగైన చికిత్స కోసం హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించిన సమాచారం.



## ఘనంగా గ్రాండ్ టెస్ట్ బహుమతుల ప్రధానోత్సవం



**కోదాడ, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాండ్ టెస్ట్ లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం, చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు అధ్యక్షతన వహించిన ఈ కార్యక్రమానికి పలువురు ముఖ్య అతిథులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాజీ లెఫ్ట్ కెనాల్ చైర్మన్ టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ... జర్నలిస్టులు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యొక్క ప్రతిభను వెలికి తీసేందుకు మంచి కార్యక్రమం నిర్వహించడం నిజంగా అభినందనీయ మన్నారు. మొట్టమొదటిసారిగా ఎక్కడ నిర్వహించని గ్రాండ్ టెస్ట్ మీడియా ఆధ్వర్యంలో నిర్వహించారని ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. గత కొంతకాలంగా జర్నలిస్టులు ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తప్పనిసరిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సారధ్యంలో మీ కల త్వరలోనే సహకారం అవుతుంద న్నారు. అనంతరం వంగవీటి రామారావు మాట్లాడుతూ.... కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా వారితో నాకు విడదీయారాని పరిచయం ఉందని, తప్పనిసరిగా జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని తెలిపారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఉమ్మడి రంగారెడ్డి-హైదరాబాద్-మెదక్
బుధవారం, తెలంగాణ
12 ఫిబ్రవరి 2025
www.ninadam.co.in

## గౌతమ్ నగర్ కాంగ్రెస్ కార్యకర్తల సమన్వయ సమావేశం

- హాజరైన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి11(నినాదం న్యూస్):** మల్కాజిగిరి గౌతమ్ నగర్ కాంగ్రెస్ నాయకుడు మోహన్ రాజు ఆధ్వర్యంలో కార్యకర్తల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరైనారు. ఈ సమావేశంలో పాత కాంగ్రెస్ నాయకులు శ్రీవాసన్ వారి బృందం, బాలు, రాబర్ట్, రాజశేఖర్, శంకర్, లడ్డూ, మహేష్, నాగరాజ్, మధు రెడ్డి కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ కాంగ్రెస్ వెంకటేష్ యాదవ్, సతీష్ కుమార్, బోనగిరి పాండు, క్రాంతి, దాస్, మణి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, నాయకులు రాంచందర్, సనాది శంకర్, ఫరీద్, నాగరాజు, లక్ష్మి కాంత్ రెడ్డి, కొమురయ్య, సంపత్ గౌడ్, జీవన్ రెడ్డి, రాందాస్ సంతోష్ ముదిరాజ్, ఇస్తారి, శ్రీరామ్, వినోద్ యాదవ్, సయ్యద్ మబ్బు, తదితరులు పాల్గొన్నారు.

## క్లాస్ త్రీ, క్లాస్ ఫోర్ ఉద్యోగాలకు రిక్రూట్మెంట్ చేపట్టాలి



**మహేశ్వరం, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏఐఐఈఏ పిలుపుమేరకు భారతీయ జీవిత బీమా సంస్థలో క్లాస్ త్రీ, క్లాస్ ఫోర్ ఉద్యోగాలకు వెంటనే రిక్రూట్మెంట్ చేపట్టాలని, సంఘానికి గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ హైదరాబాద్ డివిజన్ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ బ్రాంచ్ ఆవరణలో ఉద్యోగులు మంగళవారం భోజన విరామ సమయంలో ప్రదర్శన నిర్వహించి నినాదాలు చేశారు. అంతకుముందు ఉద్యోగ సంఘం నాయకులు సీనియర్ బ్రాంచ్ మేనేజర్ నాసరయ్య కు ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఎల్ఐసి సంస్థ ప్రభుత్వ రంగంలో అద్భుత ప్రగతిని సాధించి దూసుకు వెళ్తోందని, ఈ సంస్థ మరింత ముందుకు వెళ్లాలంటే తీవ్రంగా తగ్గిపోతున్న క్లాస్ త్రీ ఫోర్ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని, అదే విధంగా కార్మిక హక్కుల మూలసూత్రమైన బేరసారాల హక్కును కొనసాగించేందుకు వీలుగా సంఘానికి గుర్తింపునివ్వాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం సానుకూలంగా స్పందించనట్లయితే ఈనెల 20 వ తేదీన ఒక గంటపాటు దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రవీందర్, సుబ్బారావు, పద్మావతి, వరలక్ష్మి, రఘురామన్ పాల్గొన్నారు.

## గార్డెన్ బస్తీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తా..

- కేయం ప్రతాప్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గార్డెన్ బస్తీలో, జరిగిన సంక్షేమ సంఘం ఎన్నికలలో అధ్యక్షునిగా గెలుపొందిన ఉప్పల హరి వేణుగోపాల్,బస్తీ వాసులతో కలిసి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు, శ్రీ కె.యం.ప్రతాప్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి, బస్తీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతాప్ నూతన అధ్యక్ష, కార్యవర్గానికి శుభాకాంక్షలను తెలియజేశారు, బస్తీ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వివరించారు.

## వైభవంగా మల్లిఖార్జున బ్రమరాంభ కళ్యాణం



**చేవెళ్ల, ఫిబ్రవరి 11(నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండలంలోని గ్రామంలో మంగళవారం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున దేవాలయంలో కొలువైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ కళ్యాణం లో గ్రామస్తులు అధిక మొత్తంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. చుట్టుప్రక్కల గ్రామాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యారు. పూజారులు శంకరాచారి, కేదార్ చార్యులు మంత్ర ఉత్సవాలతో కళ్యాణాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నరసింహ గౌడ్, మల్లగోని బీరయ్య, కొండా దశరథ్, అచ్చుతాచారి, మర్రి రామ్ రెడ్డి, రమేష్, శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు నరేష్ కుమార్, జయరాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేలేంద్ర చారి, కండక్టర్ ఇందూరు రాజు, కరాటే రవీందర్, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమ వితరణ చేశారు.

## శివనామస్మరణతో మార్మోగిన ఎనికేపల్లి

- ముడిమ్యాల సొసైటీ చైర్మన్ ఆధ్వర్యంలో శివ పడిపూజ



**చేవెళ్ల, ఫిబ్రవరి11 (నినాదం న్యూస్):** హర హర మహాదేవ శంభో శంకర అంటూ ఎనికేపల్లి గ్రామం మార్మోగింది. మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని ఎనికేపల్లి గ్రామంలో ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో శివస్వామి మహాపడిపూజ కన్నుల పండువగా సాగింది. గోనె ప్రతాప్ రెడ్డి దంపతులు ఉదయం నుంచి గణపతి పూజ శివుడికి ప్రత్యేక అర్చన అభిషేకాలు నిర్వహించి రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 12 మెట్లకు పూలు, పండ్లతో అలంకరించి పడిని కాల్చి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు, స్వాములకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ వెంకట్ రెడ్డి, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ ఛైర్మన్ బేగరి రాములు మాజీ సర్పంచులు లొంక శ్రీనివాస్ గౌడ్, పడాల ప్రభాకర్, చేవెళ్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జుకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ ఫైండ్ల మధుసూదన్ రెడ్డి, మాజీ మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, శివస్వాములు మహేందర్, శ్రీనివాస్ గౌడ్, బుచ్చిరెడ్డి, గ్రామస్తులు మహేందర్ గౌడ్, మహిపాల్ రెడ్డి, ముకుంద్ రెడ్డి, రాజిరెడ్డి, కాంత్ రెడ్డి, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# రామరాజ్యం పేరుతో అరాచకాలు చేస్తే సహించం

- రంగరాజన్‌పై దాడిని ఖండిస్తున్నాం
- రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



**రంగారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 11(నినాదం):** రామరాజ్యం పేరుతో ర్యాడికల్ సంస్థ అరాచకాలకు పాల్పడితే సహించేదిలేదని రాష్ట్ర ఐటి,పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు.దుండగుల చేతిలో దాడికి గురైన చేవెళ్ల నియోజకవర్గం,మొయినాబాద్ చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు రంగరాజన్ ను మంగళవారం జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు.నిందితుల్లో ఇప్పటికే కొందరిని పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. దేవుని నెపంతో రాముని పేరు మీద దాడులు చేయడం దురదృష్టకరమని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు.నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని భరోసా ఇచ్చారు.సౌందర్య రాజన్ ను కలిసి ఆరోగ్య పరిస్థితిని ఆరాతీసారు. పరామర్శించిన వారిలో శ్రీధర్ బాబుతో పాటు ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి హనుమంతరావు ఉన్నారు.దేవాలయం వద్ద మరింత భద్రత పెంచేవిధంగా ఆదేశిస్తున్నామని వారు తెలిపారు.

## జీహెచ్ఎంసీ జోనల్ ప్రజావాణిలో మల్కాజిగిరి సమస్యలు





- స్థానిక నాయకులతో కలిసి వినతిపత్రాలు ఇచ్చిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి10(నినాదం న్యూస్):** సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి సందర్భంగా జెడ్సీ రవికుమార్ తో మల్కాజిగిరి సమస్యలపై ఎమ్మెల్య మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమైనారు. స్థానిక నాయకులతో కలిసి వినతిపత్రాలు ఇచ్చారు. సర్కిల్ పరిధిలోని పార్కులు, శ్మశానవాటికల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని, అదే విధంగా సిసి రోడ్ల ఏర్పాటుకు కూడా నిధులు కేటాయించాలని కోరుతూ జోనల్ కమిషనర్ కు వినతి పత్రం అందేజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత యాదవ్, రావుల అంజయ్య, జగదీష్ గౌడ్, రాము యాదవ్, అమీనుద్దీన్, తదుతరులు ఉన్నారు.

## నేడు కల్వకుర్తిలో మంత్రి సీతక్క పర్యటన



**మహేశ్వరం, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** పంచాయతీరాజ్ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి బుధవారం కల్వకుర్తి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. మాడుగుల, వెల్దండ, కల్వకుర్తి మండలాలలో సుమారు 65.55 కోట్ల అభివృద్ధి పనులకు బీటి రోడ్లు, సిసి రోడ్లు, యుజిడి పనులు, డబల్ బెడ్ రూమ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల అదనపు గురుకులకు శంకుస్థాపన చేయనున్నారు. బుధవారం ఉదయం 8 గంటలకు ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా హాజరై పంచాయతీ రాజ్ మంత్రివర్యులు, నాగర్ కర్నూల్ ఎంపీ, కల్వకుర్తి ఎమ్మెల్యే, ప్రారంభం చేయబోతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ మంగళవారం తెలిపారు. మండలంలోని నాయకులు మాజీ ఎంపీపీ, వైస్ ఎంపీపీ, డైరెక్టర్లు, కో ఆప్షన్ సభ్యులు, రైతు సమన్వయ కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మండల అనుబంధ కమిటీల అధ్యక్షులు, కార్యదర్శులు గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, యువత అధ్యక్షులు, కార్యదర్శులు శ్రేణులు సర్పంచ్ బృందం తదితరులు సకాలంలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత్ గోర్ బంజారా సేవ సమితి ఆర్గనైజేషన్ సెక్రటరీ విస్లావత్ బాబులా నాయక్, కేతావత్ శంకర్ నాయక్, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి





- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**మహేశ్వరం, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ప్రణాళికాబద్ధంగా చదువుతూ లక్ష్యాలను నేరవేర్చుకోవాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆమనగల్ పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమనగల్ ట్రస్మా వారు నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల ప్రేరణ సదస్సులో ముఖ్య అతిథులుగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ప్రముఖ మోటివేష్నల్ స్పీకర్ మహేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజవర్గ వ్యాప్తంగా 20కి పైగా స్కూల్స్ నుండి వచ్చిన 1200 మంది విద్యార్థులకు ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఎగ్జామ్స్ కిట్ పంపిణీ చేశారు. అనంతరం సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళికబద్ధంగా చదువుతూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తెలుపుతూ పదవ తరగతి పరీక్షల్లో నియోజకవర్గ వ్యాప్తంగా మంచి ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువైన సూచనలు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసి, ఐక్యత ఫౌండేషన్ భాగస్వామ్యం చేసినందుకు ఉపాధ్యాయుల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించి విజయవంతం చేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ట్రాస్మా తరుపు నుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ ఎంఇఓ పాండు, తలకొండపల్లి ఎంఇఓ చాంప్ల నాయక్, ట్రస్మా స్టేట్ అడ్వైజర్స్ వెంకటయ్య, చుక్క అల్లాజి గౌడ్, నిరంజన్, ఆమనగల్ ట్రస్మా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శివలింగం, ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, ట్రెసరర్ రమేష్, ట్రస్మా సభ్యులు మహమూద్, సుదీర్రెడ్డి, శేఖర్, వెంకటేష్, తిరుమలేశ్, ఆంజనేయులు, శ్రీనివాస్, అశోక్ రెడ్డి, సువర్ణ గోవర్ధన్ రెడ్డి, జంగయ్య, చంటి, మల్లేష్, బిజ్జు, రమేష్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నరేంద్ర గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, అభినవ్ రెడ్డి, రాజశేఖర్, కొండల్ రెడ్డి, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు వేగవంతం చేయాలని మంత్రికి వినతి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మల్లంపేట ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ నుండి బాచుపల్లి వరకు వెళ్లే రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డిని కలిసి విషయం వివరించి వినతి పత్రం అందజేశారు. హెచ్ఎండిఏ వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ సమన్వయం లోపంతో నిధులు లేక రోడ్డు నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని దానితో స్థానిక ప్రజలు ఇబ్బందులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా మంగళవారం రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.. రోడ్డు సమస్య ఉందని మంత్రికి విన్నవించగా వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి వెంకట్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## అల్వాల్ రైతుబజార్‌ను ఆదర్శ మార్కెట్‌గా తీర్చిదిద్దుతాం

- రైతుబజార్ పరిశీలనలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్
- బాధితులకు న్యాయం చేస్తా



**అల్వాల్, ఫిబ్రవరి 11( నినాదం న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జేబీఎస్ - శామీర్ పేట్ ఎలివేటెడ్ కారిడార్ లో భాగంగా చేపట్టనున్న రోడ్డు విస్తరణ భూసేకరణ లో అల్వాల్ రైతు బజార్ భూములు కూడా ఉండడంతో, దాని ద్వారా జీవనం సాగిస్తున్న రైతులు, వ్యాపారులు స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ ను కలిసి తమ గోడు వెళ్ళబోసుకోవడంతో వెంటనే ఎమ్మెల్యే గణేష్ మార్కెట్ అధికారులు,రైతులు, వ్యాపారులు, స్థానిక నాయకులతో కలిసి రైతు బజార్ పరిశీలించడం జరిగింది. వారి బాధలు విన్న ఎమ్మెల్యే రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి, అవసరమైతే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి కూడా సమస్యను తీసుకువెళ్లి పరిష్కరిస్తానని బాధితులు హామీ ఇచ్చారు. ఇక్కడ కోల్పోతున్న భూమికి బదులుగా కంటోన్మెంట్ బోర్డు నుంచి వేరే భూమిని కానీ, లేదా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందరికీ అనువైన చోట భూమిని తీసుకుని,అన్ని అనుమతులతో రైతు బజార్ ను ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతామని రైతు బజార్లో వ్యాపారాలు చేసుకుంటున్న వారికి తాగునీటి సరఫరా మరుగుదొడ్లు, విశ్రాంత మందిరం తదితర వసతులను కూడా ఏర్పాటు చేసుకుని బోయిన్ పల్లి మార్కెట్ కు దీటుగా అల్వాల్ రైతు బజార్ ను తీర్చిదిద్దుతామని బాధితులకు హామీ ఇచ్చారు. ఈ రైతు బజార్ పరిశీలనలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహన్, వేణు గోపాల్ రెడ్డి, అరవింద్ ,బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామన్, శ్రీను తదితరులు ఉన్నారు.

## నేడు చేవెళ్లకు మంత్రుల రాక



**చేవెళ్ల, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** నేడు రంగారెడ్డి జిల్లా చేవల పట్టణ కేంద్రంలోని నూతనంగా నిర్మించిన బస్టాండు ప్రారంభ మహోత్సవానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు గౌరవ పొన్నం ప్రభాకర్ జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు గౌరవ శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి చేతుల మీదుగా చేవెళ్ల బస్టాండ్ ను ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య అక్కడికి వెళ్లి సందర్శించారు. పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీబీ నివారణే లక్ష్యంగా స్వస్థ నగరం





**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి11(నినాదం న్యూస్):** మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్వస్థ నగరం' కార్యమం నిర్వహించారు. మంగళవారం అంతయపల్లి లోని ఐడిఓసిలో ఉన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం మొదటి అంతస్తులోని సిద్ధార్థ వేదికలో జరిగింది. ఈ సమావేశానికి సంయుక్త సంచాలకులు రాష్ట్ర టిబి అధికారి డాక్టర్ ఏ.రాజేశం ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా శోభ రాణి, జాతీయ ట్యూబర్క్యులోసిస్ నిర్మూలన అధికారి డాక్టర్ శ్రీదేవి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. స్వస్థ నగరం' కార్యక్రమానికి సంబంధించిన పరిశోధన, అమలు, ప్రోటోకాల్‌లపై సమగ్ర అవగాహన కల్పించారు. నగర ప్రాంతాల్లో ట్యూబర్క్యులోసిస్ (టిబి) స్క్రీనింగ్ వ్యూహాల ప్రభావాన్ని అంచనా వేసి, సమగ్ర టిబి స్క్రీనింగ్ కోసం అత్యంత ప్రభావవంతమైన విధానాన్ని గుర్తించేందుకు రూపొందించినదే స్వస్థ నగర కార్యక్రమం అని పేర్కొన్నారు. అదనంగా సమర్థవంతమైన కమ్యూనికేషన్ వ్యూహాన్ని రూపొందించేందుకు నిర్వహించిన కమ్యూనిటీ ఇమర్షన్ అధ్యయన ఫలితాలు ప్రదర్శించి, చర్చించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పునీత్ దివాన్, మున్సిపల్ కమిషనర్ పీర్జాది గూడ త్రిలేశ్వర్ రావు, శైలజ మునిసిపల్ కమిషనర్, బోడుప్పల్, సెంట్రల్ టిబి డివిజన్, ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డాక్టర్ జ్యోతి జాజు, డాక్టర్ పృథు, అనిషా,రాకేష్, ది యూనియన్, డాక్టర్ సమీర్ కుమ్టా, స్టేట్ ప్రోగ్రామ్ ఆఫీసర్, గేట్స్ ఫౌండేషన్, డాక్టర్ రాజేశ్వరి, స్టేట్ టిబి డెమోన్స్ట్రేషన్ సెంటర్ (ఎస్ టి డి సి ), తెలంగాణ డాక్టర్ మహేష్ స్నేహ శుక్లా, డబ్ల్యూహెచ్ కన్సల్టెంట్స్ వివిధ ఆరోగ్య కేంద్రాల నుండి వైద్య అధికారులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్ సి) నారపల్లి, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (యూ పి హెచ్ సి) పీర్జడిగూడ, బోడుప్పల్, మెడిపల్లి బస్తీ దవాఖానాలు (బిడికే) పోచారం, కమలానగర్, పర్వతాపూర్, అంబేద్కర్ నగర్, ఆర్జీకే, యామ్నంపేట్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆహార పదార్థాలను వృథా చేయొద్దు



**అల్వాల్, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** ఆహార పదార్థాలను వృథా చేయవద్దు అనే ఎన్జీవో సంస్థ వాలంటీర్ కరుణశ్రీ ఆధ్వర్యంలో రీయూజబుల్ సానిటరీ నాప్కిన్స్ ను మచ్చ బొల్లారం డివిజన్ లో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గవర్నమెంట్ స్కూలు పిల్లలకు ఉచితంగా పంపిణీ చేశారు. పాఠశాల పిల్లలకు గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో అనురాధ, స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

# నరేందర్‌రెడ్డి ఎదిగిన తీరు యువతకు ఆదర్శం

- కాంగ్రెస్ తోనే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం
- మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి




**కరీంనగర్, ఫిబ్రవరి 11(నినాదం న్యూస్ ) :** త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాలలో బోధనా, బోధనేతర సిబ్బందితో నిర్వహించిన సమాశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం పట్టభద్రులంతా కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. పట్టభద్రుల సమస్యలపై పరిపూర్ణ అవగాహన కలిగిన నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీగా వారి సమస్యలు పరిష్కరిస్తారనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. పట్టభద్రుల సమస్యలు పరిష్కరించడం ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విద్యారంగాన్ని భ్రష్టుపట్టించిందని, ఉపాధ్యాయ నియామకాలు చేపట్టక నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదికే 56 వేల ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిందని పేర్కొన్నారు. విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలే కాకుండా పట్టభద్రుల సమస్యలు తెలిసిన నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అసవరం మనందరిపై ఉందన్నారు. ఒక అధ్యాపకునిగా జీవితాన్ని ప్రారంభించిన నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధిపతిగా ఎదిగిన తీరు యువతకు ఆదర్శమని కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు.

పట్టభద్రుల సమస్యలపై పోరాడతా: నరేందర్ రెడ్డి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధిగా పాటుపడతానని, సేవ చేసే అవకాశం తనకు కల్పించాలని కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస రావు, సిరిగినేని కొండల్ రావు, కొత్త తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక సబ్ స్టేషన్‌లో విద్యుత్ వినియోగదారుల సమస్యలపై సదస్సు

**జమ్మికుంట, ఫిబ్రవరి11 (నినాదం న్యూస్) :** జమ్మికుంట సబ్ డివిజన్ వీణవంక సెక్షన్ కార్యాలయ ఆవరణలో ఫిబ్రవరి12 బుధవారం విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పరచినట్లు తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్పర్సన్ ఎన్ వి గోపాల చారి, హుజురాబాద్ సబ్ డివిజనల్ ఇంజనీర్ సిహెచ్ రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ల మార్చటం, వోల్టేజ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మ్మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకాని కన్న హెచ్చు మొత్తంతో గల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. ఈ ఫిర్యాదులు బుధవారం ఉదయం గం.10.30 నుండి మధ్యాహ్నం గం.1.00 వరకు స్వీకరించబడునని అన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటన లో కోరారు

## మడిపల్లిలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం



**జమ్మికుంట, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో గల అంగన్వాడి సెంటర్-1లో మంగళవారం బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాలలకు సంబంధించిన పలు విషయాలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు, దత్తత లీగల్ గా తీసుకోవడం, శారీరకంగా హింసకు గురై భయ భ్రాంతులకు గురి అవుతున్న బాలలు, మత్తు పదార్థాలు మత్తు పానీయాలకు బానిసైన బాలలు, మానసిక శారీరక అంగవైకల్యం గల బాలలు అనే అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శిరీష అంగన్వాడి టీచర్లు భోగ కరుణ గంగారపు తిరుపతమ్మ నమిండ్ల కవిత ఏఎన్ఎంలు వనజ సంధ్య సిఏ పరమేశ్వరి పంచాయతీ కార్యదర్శి అంజిరెడ్డి పాఠశాల ఉపాధ్యాయురాలు అనూష తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకులు
# రంగరాజన్‌పై దాడి అన్యాయం

- స్వంత ఇంట్లోనే ఆయనను బంధించి, భౌతిక దాడి
- మానహ హక్కుల వేదిక కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.తిరుపతయ్య



**జమ్మికుంట, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్ ) :** చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకులు శ్రీ రంగరాజన్ పై ఫిబ్రవరి7న కొందరు వ్యక్తుల దాడిని మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని తెలంగాణ మానహ హక్కుల వేదిక కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. తిరుపతయ్య, అధ్యక్షుడు ఆత్రం భుజంగరావు అన్నారు..ఈ సందర్భంగా కార్యదర్శి డాక్టర్ ఎస్. తిరుపతయ్య మాట్లాడుతూ తమని తాము శ్రీరాముని వంశానికి చెందినవారమని చెప్పుకున్న వారు, రామరాజ్య స్థాపన కోసం మాకు ఆర్థికంగా సహాయం చేయాలని, మేము ఏర్పాటు చేసుకున్న శ్రీరామ సైన్యంలోకి ఇక్ష్వాకు వంశస్తులను ఎంపిక చేసి రిక్రూట్ చేయించాలని రంగరాజన్ ని డిమాండ్ చేసి, దానికి ఆయన నిరాకరించినందుకు ఆయనపై భౌతిక దాడి చేశారని అన్నారు..ఈ దాడిని హిందుత్వ సంస్థలు, హిందుత్వ పార్టీ, వారి కోణంలో మాత్రమే ఆలోచించి స్పందించవచ్చు. కానీ చట్టము, రాజ్యాంగము, ప్రజాస్వామ్యం వంటి ఏ దృష్టితో చూసినా ఇది చాలా తీవ్రవాద స్వభావం కలిగిన, హేయమైన దాడ అని, తన మానాన తను రాజ్యాంగానికి లోబడి ఆలయాన్ని నిర్వహించుకుంటున్న పూజారి మీద ఇలా దాడి చేయటం అన్యాయం, అనాగరికం అన్నారు.. ఇంత బహిరంగంగా ఒక ప్రత్యేక యూనిఫాంలో వచ్చిన ప్రైవేటు సైన్యం నగరంలో తిరుగుతూ కొన్ని గంటలపాటు రద్దీగా ఉండే ఒక ఆలయ పూజారి స్వంత ఇంట్లోనే ఆయనను బంధించి, భౌతిక దాడి చేసి సులభంగా తిరిగి వెళ్ళిపోతున్నదంటే ఈ దేశము, రాష్ట్రము హిందూ మతోన్మాద వేషధారణతో తిరిగే మనుషులకు ఎంత స్వేచ్ఛ ఇచ్చిందో అర్థమవుతుంది. ఈ దాడి చేసిన వారి వివరాల్లోకి వెళితే సభ్య సమాజం కలవరపడాల్సిన అంశాలు చాలా ఉన్నాయి. ఈ దాడి చేసిన వీర రాఘవరెడ్డి "రామరాజ్యం" అంటూ ప్రైవేటు సైన్యంతో కూడిన సంస్థను స్థాపించి ఎప్పటికప్పుడు తన వీడియోల ద్వారానే పోలీసులకు సమాచారం ఇస్తూనే ఉన్నాడు. అయినా పోలీసులు గానీ, ప్రభుత్వం గానీ అతనిపై ఈ విషయంలో చిన్న చర్య కూడా తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.. సమాజంలో అటువంటి వారి దాడికి గురవ్వగల మైనారిటీల, బలహీన వర్గాల పరిస్థితి ఏమిటి? ఈ వ్యవస్థలు నిజంగానే కళ్ళు మూసుకున్నాయా? లేక వారిని ప్రోత్సహించాయా? అనేదీ అనుమానాస్పదమే అని అన్నారు.. రంగరాజన్ మీద దాడికి పాల్పడ్డ వ్యక్తులకు శిక్షలు పడేటట్లు చేయడమే కాదు, అందుకు వారిని ప్రేరేపిస్తున్న సామాజిక వాతావరణాన్ని కూడా ప్రభుత్వాలు నియంత్రించాలని అన్నారు. దాడికి గురైన రంగరాజన్ గారి మీద కనీసం రాష్ట్ర భవిష్యత్తు పరిధిలో చాలా బాధ్యత ఉంది. వారు, వారి లాంటి హిందూ ధర్మం సరైనదే అని నమ్మి ఆచరిస్తూ, బోధించేటువంటి వ్యక్తులు ఆ విషయాలను ఆధ్యాత్మికత రంగానికీ, పౌరుల వ్యక్తిగత విశ్వాసాలకూ పరిమితం చేసి, మిగతా సామాజిక జీవనంలో రాజ్యాంగ స్ఫూర్తికి లోబడి మాత్రమే వ్యవహరిస్తామని నిర్ణయించుకోవాలి. సమాజమూ అలాగే చేయాలని బోధించాలి. హిందూ ధర్మ రక్షణ పేరుమీద రాజ్యాంగ స్ఫూర్తికి, లౌకిక తత్వానికి, ప్రజాస్వామ్య, సౌభ్రాతృత్వ భావనలకు విరుద్ధంగా పనిచేసే సంస్థలతో సహజీవనం చేయకూడదని ఈ సందర్భంగా వారిని కోరుతున్నాం అన్నారు. మత సామరస్య వాతావరణాన్ని దెబ్బతీసే, అది హిందూ మతం పేరు మీద చేసినా, మరే మతం పేరు మీద చేసినా, వారికోసం ప్రత్యేక చట్టాలు చేసి, వారిని కట్టడి చేయాలి డిమాండ్ చేశారు..

# సింగాపురంలో.. ఘనంగా రెండో రోజు బ్రహ్మోత్సవాలు


- గోవింద నామస్మరణతో పులకించిన ఆలయం
- పెద్ద ఎత్తున హాజరైన భక్తులు



**జమ్మికుంట, ఫిబ్రవరి11 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ మండలం సింగాపురం లోని శ్రీ పద్మా గోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజైన మంగళవారం వివిధ కార్యక్రమాలు జరిగాయి. మొదట నవ కలశ పూజ నిర్వహించారు. 9 కలశాలకు పూజ నిర్వహించి, పవిత్ర జలంతో.. స్వామివారికి అభిషేకం నిర్వహించారు. స్వామి వారి పంచామృత అభిషేకం చూసిన భక్తులు పరవశించిపోయారు. ప్రముఖ వేద పండితులు పణతుల మేఘరాజ్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు మంత్ర పట్టణం చేస్తుండగా.. శాస్త్రోక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. హోమ కార్యక్రమంలో.. ఆలయ చైర్మన్, మాజీ ఎంపీ కెప్టెన్ వి లక్ష్మి కాంతారావు మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్, కిషన్ రావు దంపతులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారి రథయాత్ర నిర్వహించారు. భక్తుల గోవింద నామస్మరణ మధ్య.. రథయాత్ర జరిగింది. అనంతరం.. స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం హోమం తో పాటు పల్లకి సేవ నిర్వహించారు. రెండో రోజు బ్రహ్మోత్సవాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. స్వామి వారి అమ్మవారి విగ్రహాలను అలాగే ఉత్సవ విగ్రహాలను పూలమాలలతో సుందరంగా అలంకరించారు. వేద పండితులు పణతుల మేఘరాజ్ శర్మతో పాటు, కషోజ్జల రాజేశ్వర శర్మ, కశ్యప్ శర్మ, కిరణ్ శర్మ, ఆలయ అర్చకులు రఘునాథ ఆచార్యులు, భరత్ చార్యులు వేద పఠనంతో పాటు స్వామివారికి కైంకర్యాలు నిర్వహించారు.

## అంగరంగ వైభవంగా బ్రహ్మాండ నాయకుని బ్రహోత్సవాలు

- పూజా కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గం ఇన్‌చార్జి ప్రణవ్



**జమ్మికుంట, ఫిబ్రవరి11 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ మండలం సింగాపురం గ్రామంలోని శ్రీ పద్మ గోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో 29వ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాలు మూడు రోజులపాటు కన్నుల పండుగగా జరగనున్నాయి. చివరి రోజైన బుధవారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరగనుంది. మొదటిరోజు పూజా కార్యక్రమంలో భాగంగా.. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య, భక్తుల గోవింద నామ స్మరణ మధ్య నిర్వహించిన కార్యక్రమాలు భక్తులను ఆకట్టు కున్నాయి. బ్రహ్మత్సవాలను పురస్కరించుకొని దేవాలయాన్ని పూలమాలలతో సుందరంగా అలంకా రించారు. ఉత్సవమూర్తులను, స్వామివారి, అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేశారు. భక్తుల గోవింద నామ స్మరణ మధ్య ఉత్సవమూర్తులను రథం లో ఊరేగించారు. బుధవారం ఉదయం జరిగే కళ్యాణోత్సవ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేసారు.

# బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల వర్క్ షాప్



**జమ్మికుంట, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్) :** భారతదేశం మొత్తము భారతీయ జనతా పార్టీ వైపు చూస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటుందని బిజెపి హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కార్యకర్తలు నాయకులు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ రావుల వేణు, అంకతివాసు, నల్లసుమన్ బీజేపీ మాజీ ఫ్లోర్ లీడర్ వెంకట్ రెడ్డి, మాసాడి ముత్యంరావు సీనియర్ నాయకులు కొలిపాక శ్రీనివాస్, గూడూరు సత్యనారాయణ రెడ్డి,యాంసని శశిధర్, సబ్బని రమేష్ , తూముల శ్రీనివాస్, నరాల రాజశేఖర్, పోతుల సంజీవ్,నాంపల్లి సుమన్, బోరగాల సారయ్య, పుల్లూరి శ్రీకాంత్,గుర్రం సంతోష్, కొలిపాక వెంకటేష్ ,భాస్కర్ యాదవ్ , ములుగురి నగేష్ ,కుసుమ సమ్మయ్య, కుర్ర సంపత్, సంతోష్ కుమార్, తాళ్లపల్లి హరీష్,చతర్ సింగ్, కొలుగురు కార్తీక్,గరిగ శివకృష్ణ, ఆవుల సదయ్య, గుడిపాటి కొండల్ రెడ్డి, తాళ్లపల్లి దేవేంద్ర, సబ్బని మాధవి, ములుగురి అపర్ణ, రాపాక రాజు, మాటూరి స్వర్ణలత,బొడ్డు మహేష్, ముషం వెంకటేశ్వర్లు,హృతిక్, గూడూరు కొండల్ రెడ్డి,కెక్కర్ల రేణుక, బాబర్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణ కొరకు కరాటే అవసరం

- అంతర్జాతీయ క్రీడాకారుడు అంబాల ప్రభాకర్
- కరాటే పోటీల్లో బంగారు పతకం సాధించిన కావ్యకు ఘన సన్మానం



**జమ్మికుంట, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్) :** హైదరాబాద్ ఎల్బీనగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన మార్షల్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సుమారు మూడు వేల మంది కరాటే విద్యార్థులు పాల్గొనగా జన్ను కావ్య అండర్ 15 -17 విభాగంలో అత్యధిక ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ పోటీలలో కటాస్ లో బంగారు పతకం సాధించి ఈ గడ్డకు గొప్ప పేరు తీసుకొచ్చారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ కు చెందిన జన్ను రమేష్ కుమార్తె జన్ను కావ్య జమ్మికుంట లోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో తొమ్మిదవ తరగతి చదువుతూ హుజురాబాద్ కు చెందిన గ్లోబల్ శోటాకాన్ కరాటే దూ ఇండియా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాలుగా ప్రత్యేక శిక్షణ పొంది ప్రతి పోటీలలో అత్యంత ప్రతిభను కనబరుస్తూ పతకాలు సాధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ క్రీడాకారులు అంబాల ప్రభాకర్ (ప్రభు) జమ్మికుంట పట్టణంలోని తన ప్రభు ఆర్ట్స్ గ్యాలరీలో కావ్య ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.అంతర్జాతీయ కరాటే పోటీలలో బంగారు పతకం సాధించడమే కాకుండా ఒలంపిక్స్ లో పథకాలు సాధించాలని అన్నారు. అదేవిధంగా ఆడపిల్ల అయినా తన కూతురు కావ్యను చదువుతో పాటు క్రీడల్లో , కరాటే రంగాలను ప్రోత్సహించిన తన తండ్రి రమేష్ ను, ప్రత్యేక కరాటే శిక్షణను ఇచ్చిన ఎస్కే జలీల్ ను అభినందించారు.

## ప్రజలను మోసం చేసే ప్రజా పాలన ప్రభుత్వం

- బీ.జేపీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు బింగి వేణు



**మల్యాల, ఫిబ్రవరి11 (నినాదం న్యూస్) :** తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి ఆరు గ్యారెంటీ ల పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ముమ్మాటికి ప్రజలను మోసం చేసే ప్రజాపాలన ప్రభుత్వమని జగిత్యాల జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు బింగి వేణు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన అనే కార్యక్రమంలోనే ప్రజల నుండి ఆర్ గ్యారంటీలకు దరఖాస్తులు స్వీకరించి మరోమారు సర్వేల పేరుతో గ్రామ సభలు నిర్వహించి మళ్లీ రేషన్ కార్డులకు దరఖాస్తులు మీ సేవలో చేసుకోవాలని ప్రజలకు సూచించడం దారుణమని ఇది తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనని తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనించి రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ నాయకులను నిలదీసి ఓటుతో ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు .ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు గాజుల మల్లేశం, పిల్లి రాజశేఖర్ ,నీలం రవి పొన్నగంటి గౌతం కటకం హర్షవర్ధన్ ,తదితరులు ఉన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో
# లక్ష మల్లె తులసర్చన పూజలు



**జమ్మికుంట, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్) :** మ్మికుంట పట్టణంలోని వెంకటాద్రి నగర్ లో ప్రతిష్టింపజేసిన భూనీలా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సప్త దశ బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. సప్త దశ బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీ భూనీలా సమేత వెంకటేశ్వర స్వామికి లక్షమల్లెతుల సార్చనను ఆలయ అర్చకులు డింగరి హరికృష్ణ ఆచార్యులు, వేణుగోపాల చారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా ఉదయం సుప్రభాత సేవ ఆరాధన కాలం సేవా కాలం యాగశాలలో చతుస్థానార్చన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు డింగరి హరికృష్ణ ఆచార్యులు మాట్లాడుతూ ఐదు రోజులపాటు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సప్త దశ బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరుగుతుందని దీనిలో భాగంగా ఈరోజు నిర్వహించిన లక్షమల్లె తులసిర్చన లో భాగంగా మల్లెలను అమ్మవారికి తులసీదళాలను స్వామివారికి అలంకరించుతూ వేదమంత్రోచ్ఛారణల మధ్య కార్యక్రమాన్ని నిర్వహించినట్టు పేర్కొన్నారు. సాయంత్రం పట్టణ పురవీధుల గుండా రథోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షులు ముక్కాజితేందర్ గుప్తా తెలిపారు.

## ఎన్నికల కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్సీ అభ్యర్థి చెన్న కృష్ణా రెడ్డి





**కరీంనగర్, ఫిబ్రవరి11 (నినాదం న్యూస్) :** ఉమ్మడి మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గం ఏంమ్మెల్సీ అభ్యర్థి ప్రొఫెసర్ చెన్న కృష్ణా రెడ్డి తన ఏంమ్మెల్సీ ఎన్నికల కరపత్రాన్ని తెలంగాణ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ టి.యాదగిరి రావు , రిజిస్ట్రార్ యాదగిరి లకి కరపత్రం అందజేసి తన మ్మెల్సీ అభ్యర్థిత్వానికి మద్దతును కోరారు . వీసీ రిజిస్ట్రార్ లను సన్మానించి వారికి యూనివర్సి టీలో విద్యార్థులకి అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం చేసే అవకాశం వచ్చినందుకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రొఫెసర్ టి.యాదగిరి రావు చెన్న కృష్ణారెడ్డి కి అభినందనలు తెలుపుతూ మండలిలో మీలాంటి వాళ్ళు ఉంటే అందరికీ అందుబాటులో ఉండి రాష్ట్రంలో విద్యార్థులు నిరుద్యోగులు యువకుల సమస్యల పరిష్కారం కోసం పని చేసే అవకాశం ఉంటుంది అని నిత్యం విద్యార్థుల కోసం ప్రాంత కుల మత ప్రాంతీయ పార్టీల భేదాలు లేకుండా పని చేసిన చెన్న సార్ గెలుపు ఖాయమని తను అభ్యర్థిగా పోటీలోకి రావడం అన్ని యూనివర్సిటీ ఆచార్యులకు గర్వ కారణమని సంతోషం వ్యక్తం చేశారు.యూనివర్సిటీ ఉపాధ్యాయులు మరియు ఉద్యోగులతో అభ్యర్థి చెన్న కృష్ణా రెడ్డి మాట్లాడి వాళ్ళ మద్దతును కోరారు.

## రేషన్ బియ్యం పట్టుకున్న రెవెన్యూ అధికారులు

**భీమిదేవరపల్లి, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో రెవెన్యూ అధికారులు అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యం పట్టుకొని సీజ్ చేశారు. మండలంలోని వంగర గ్రామంలో ఎంగల గట్టయ్య ఇంటిముందు సుమారు నాలుగు నాలుగు క్వింటాళ్ల రేషన్ బియ్యం నిల్వ చేసి ఉన్నాయని గ్రామస్తులు సమాచారం మేరకు రెవెన్యూ పరిశీలకులు రాజు సిబ్బందితో వెళ్లి అక్రమంగా నిల్వచేసిన బియ్యాన్ని సీజ్ చేశారు. అనంతరం ముల్కనూర్ రేషన్ డీలర్ చాంద్ పాషా కు అప్పగించినట్టు ఆరే రాజు తెలిపారు.



## అన్నార్తుల ఆకలి తీర్చడమే లక్ష్యం

- రెండు దశాబ్దాలుగా కార్యక్రమాల నిర్వహణ
- ఆదినారాయణ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి11 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ కు చెందిన సామాజిక సేవా కార్యకర్త శ్రీ లక్ష్మీ టెంట్ హౌస్ ప్రొప్రైటర్ ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో షాపూర్ నగర్ చౌరస్తాలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ అన్నార్తులకు కడుపు నింపడమే లక్ష్యంగా గత రెండు దశాబ్దాలుగా ముందుకు వెళుతున్నానని, తనకు చేతనైనంత తనవంతు సహకారం అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నానని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సమశక్తి అవార్డు గ్రహీత కే సుభాష్, లేబర్ యూనియన్ నాయకులు కే రాంబాబు, మహేష్, కళావతి నగర్ శ్రీనివాస్, 150 సెకండ్ డివిజన్ అధ్యక్షులు కే శ్రీనివాస్, ఆర్టీసీ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ నాయకులు కే రమణ రెడ్డి, ఆదర్శనగర్ శ్రీనివాస్, సూరారం యూనివర్సిటీ జిమ్ అధినేత సామాజిక కార్యకర్త కే వేణు, కుత్బుల్లాపూర్ పాత్రికేయులు యజ్ఞ, పర్వేజ్ అహ్మద్, నిజాం మహమ్మద్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు. దినారాయణ రెడ్డి మరిన్ని విస్తృతమైన ప్రజాధరణ కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

### అసిడిటీతో అల్లాడిపోతున్నారా..

## ఇదిగో సత్వరం తగ్గించే హోం రెమెడీస్!



అసిడిటీ అనేది చాలా మందికి సాధారణ సమస్యగా మారిపోయింది. గ్యాస్ట్రిక్ గ్రంథులు ఎక్కువ మోతాదులో ఆమ్లాన్ని ఉత్పత్తి చేయడం వల్ల ఏర్పడుతుంది. సాధారణంగా, ఆమ్లం జీర్ణక్రియకు అవసరమయ్యే సహజ రసాయనం అయినప్పటికీ, ఇది అధిక మోతాదులో ఉత్పత్తి అయితే పేగు గోడలపై ప్రభావం చూపించి అసౌకర్యాన్ని కలిగిస్తుంది. దీనివల్ల కడుపులో మంట, నొప్పి, పుల్లటి తేన్పులు, ఛాతీలో మంట వంటి సమస్యలు వస్తాయి. అధికమైన అసిడిటీ ఉంటే తలనొప్పి, వాంతులు కూడా రావచ్చు. అయితే, కొన్ని సహజ సిద్ధమైన ఇంటి చిట్కాలతో అసిడిటీని తగ్గించుకోవచ్చు.అసిడిటీని కలిగించే ప్రధాన కారణాలు:వేళకు ఆహారం తీసుకోకపోవడం, ఎక్కువగా కారం, మసాలాలు, నూనెతో చేసిన ఆహారాన్ని తీసుకోవడం. కార్బొనేటెడ్ డ్రింక్స్ (సోడాలు, కోక్) ఎక్కువగా తాగడం. ఆల్కహాల్, ధూమపానం అలవాటు అసిడిటీని కలిగిస్తాయి. రోజువారి జీవనశైలిలో మార్పులు రావడం కూడా కడుపులో మంట, అసిటిడీ సమస్యలకు కారణమవుతుంది. ఒత్తిడి, టెన్షన్ ఎక్కువగా ఉండటం, తగినంతగా నీరు తాగకపోవడం,నిద్రలేమి, సరిగ్గా నడక, వ్యాయామం చేయకపోవడం వంటి కారణాలు సమస్యలను పెంచుతాయి. ఎక్కువగా కాఫీ, టీ తీసుకోవడం, ఎక్కువ సమయం ఖాళీ కడుపుతో ఉండడం, కొంతమందికి గ్యాస్ట్రిక్ సమస్యలకు జన్యుపరమైన కారణాలు కూడా ఉంటాయి. తీసుకోవాల్సిన జాగ్రత్తలు: వేళకు ఆహారం తీసుకోవాలి. ఎక్కువగా కారం, మసాలాలు, నూనెతో చేసిన ఆహారానికి దూరంగా ఉండాలి. రోజుకు కనీసం 8 గ్లాసుల నీరు తాగాలి. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. అధిక బరువు కూడా అసిడిటీకి కారణం కావచ్చు. కాబట్టి బరువును అదుపులో ఉంచుకోవడం ముఖ్యం. ధూమపానం , మద్యపానం అసిడిటీని పెంచుతాయి. కాబట్టి వీటికి దూరంగా ఉండాలి.ఇంటి చిట్కాలు:సోంపు గింజలను నమలడం వల్ల అసిడిటీ తగ్గుతుంది. పుదీనా ఆకులు జీర్ణక్రియకు సహాయపడతాయి. అసిడిటీని తగ్గిస్తాయి. పుదీనా ఆకులను నీటిలో మరిగించి ఆ నీటిని తాగవచ్చు. అల్లం జీర్ణక్రియకు చాలా మంచిది. ఇది అసిడిటీని కూడా తగ్గిస్తుంది. అల్లం ముక్కను నమలవచ్చు లేదా అల్లం టీ తాగవచ్చు. తులసి ఆకులు అసిడిటీని తగ్గించడంలో సహాయపడతాయి. తులసి ఆకులను నమలవచ్చు లేదా తులసి టీ తాగవచ్చు. పెరుగులో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది, ఇది అసిడిటీని తగ్గిస్తుంది. భోజనం తర్వాత పెరుగు తినడం మంచిది. చల్లటి పాలు తాగడం వల్ల అసిడిటీ తగ్గుతుంది.

నిమ్మరసం-తేనె:

నిమ్మరసం అసిడిటీని పెంచుతుందని చాలామంది అనుకుంటారు, కానీ ఇది నిజం కాదు.

నిమ్మరసం జీర్ణక్రియకు సహాయపడుతుంది మరియు అసిడిటీని తగ్గిస్తుంది. ఒక గ్లాసు నీటిలో నిమ్మరసం పిండి వేసుకుని తాగవచ్చు. కొబ్బరి నీరు అసిడిటీని తగ్గించడంలో సహాయపడుతుంది. అరటిపండులో పొటాషియం ఉంటుంది, ఇది అసిడిటీని తగ్గిస్తుంది. ఓట్స్ లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది మరియు అసిడిటీని తగ్గిస్తుంది. తేనె అసిడిటీని తగ్గించడంలో సహాయపడుతుంది. ఒక చెంచా తేనెను గోరువెచ్చని నీటిలో కలిపి తాగవచ్చు. ఆపిల్ సైడర్ వెనిగర్ కూడా అసిడిటీని తగ్గించడంలో సహాయపడుతుంది. ఒక చెంచా ఆపిల్ సైడర్ వెనిగర్‌ను ఒక గ్లాసు నీటిలో కలిపి తాగవచ్చు.ఈ వంటింటి చిట్కాలు సాధారణంగా అసిడిటీని తగ్గించడానికి సహాయపడతాయి. మీకు తరచుగా అసిడిటీ వస్తుంటే, వైద్యుడిని సంప్రదించడం మంచిది. కొన్ని సందర్భాలలో, అసిడిటీకి కారణం ఇతర ఆరోగ్య సమస్యలు కావచ్చు. కాబట్టి వైద్యుడిని సంప్రదించడం ముఖ్యం.

# గుండెపోటుతో యువత మరణం

- అది హెచ్‌ఓసీఎం కావొచ్చు
- డా.సాయి రవిశంకర్



మన దేశంలో ప్రతియేటా సుమారు 7 లక్షల మంది ఉన్నట్టుండి కుప్పకూలి మరణిస్తున్నారు. ఈ తరహా మరణాలకు ప్రధాన కారణం సడన్ కార్డియాక్ అరెస్ట్.ఇటీవలే మధ్యప్రదేశ్ రాష్ట్రంలో 23 సంవత్సరాల వయసున్న ఒక యువతి తన సమీప బంధువు పెళ్లి వేడుకల్లో హల్దీ కార్యక్రమం సందర్భంగా డాన్సు చేస్తూ కుప్పకూలిపోయింది. అక్కడే ఆమె బంధువుల్లో ఉన్న వైద్యులు ఆమెకు సీపీఆర్ (కార్డియో పల్మనరీ రీససిటేషన్) చేసినా ప్రయోజనం లేకపోయింది.వెంటనే ఆస్పత్రికి తరలించగా,అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు.ఆమె కుటుంబంలో గతంలో ఆమె సోదరుడు 12 ఏళ్ల వయసులో ఉండగా ఇలాగే ఉన్నట్టుండి గుండెపోటుతో మరణించాడు.ఇలాంటి మరణాలు,వాటికి కారణాలు నివారణ మార్గాల గురించి నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి గుండెవైద్య విభాగాధిపతి,సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎ. సాయి రవిశంకర్ పలు విషయాలు తెలిపారు. "సడన్ కార్డియాక్ అరెస్టు అనేది చాలా దురదృష్టకరం. అది వచ్చిన తర్వాత మనకు ఏమైనా చేయడానికి కూడా సమయం ఉండదు. మధ్యప్రదేశ్ ఘటన విషయంలో అక్కడే అదే వేడుకలో కొంతమంది డాక్టర్లు ఉండి,వారు సీపీఆర్ చేసినా ఆ యువతి బతకలేదన్న విషయాన్ని మనం గుర్తించాలి.ఆమె కుటుంబంలో అప్పటికే వాళ్ల సోదరుడు 12 ఏళ్ల వయసులోనే గుండెపోటు కారణంగా మరణించారని చెబుతున్నారు.ఇలా సొంత కుటుంబంలో (అంటే తల్లిదండ్రులు, సోదరులు, సోదరీమణులు) ఎవరికైనా గుండెపోటు వచ్చి మరణించిన చరిత్ర ఉంటే..వారు తప్పనిసరిగా పూర్తిస్థాయి గుండెవైద్య పరీక్షలు చేయించుకోవాలి" అని పేర్కొన్నారు. వైద్యపరీక్షలు చేయిస్తే వారికి పుట్టుకతోనే ఏమైనా గుండె సమస్యలు ఉన్నాయేమో గమనిస్తాం.లేదా.. ఇలాంటివారిలో చాలామందికి ఇప్పుడు ప్రధానంగా కనిపిస్తున్న సమస్య హైపర్‌ట్రోఫిక్ అబ్‌స్ట్రక్టివ్ కార్డియోమయోపతి (హెచ్‌ఓసీఎం).ఈ సమస్య ఉన్నవారు బాగా కఠినమైన వ్యాయామాలు చేయకూడదు,డాన్సులు,ఫుట్‌బాల్ లాంటి ఆటలు పనికిరావు.శారీరక శ్రమ ఎక్కువగా ఉండే పనులేవీ చేయకూడదు.దాంతోపాటు ముందునుంచే తగిన వైద్య పరీక్షలు చేయించుకుంటే..అందుకు తగిన చికిత్స కూడా చేసి,వారు మరణించే ప్రమాదాన్ని చాలావరకు తప్పించగలం.అందుకోసం.. కుటుంబచరిత్ర ఉన్నవారు ముందుగానే ఏడాదికోసారి తప్పనిసరిగా పూర్తి గుండెవైద్యపరీక్షలు చేయించుకోవాలి.ఒకవేళ మొదటి పరీక్ష చేయించుకున్నప్పుడు వారికి ఎలాంటి సమస్య లేదనుకున్నా, అప్పుడు కూడా మూడేళ్లకోసారి పరీక్షలు తప్పక చేయించుకోవాలి. కుటుంబ చరిత్ర లేకపోయినా.. కుటుంబంలో ఎవరికీ ఇలా సడన్ కార్డియాక్ అరెస్టు వచ్చిన చరిత్ర లేకపోయినా..కొన్ని ముప్పు కారకాలు ఉన్నవారు కూడా ప్రతియేటా పరీక్షలు చేయించుకోవాలి. వాటిలో మధుమేహం,అధిక రక్తపోటు, పొగ తాగే అలవాటు,మద్యపానం,అధిక కొలెస్టరాల్ ఉండడం లాంటివి ఉంటాయి.

ఇవి ఉన్నవారు కూడా ఏడాది కోసారి తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకుం టే,గుండె ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవచ్చు. మధ్యప్రదేశ్ యువతి ఘటనతో పాటు ఇటీవలి కాలంలోనే మనం కొంతమంది క్రీడాకారులు, నటులు,రాజకీయ నాయకులు కూడా ఉన్నట్టుండి గుండెపోటుతో మరణించిన సంఘటనలు చూశాం.నిజానికి చేతిలో డబ్బులు పుష్కలంగా ఉన్నా,కొన్నిసార్లు ప్రాణాలు కాపాడేందుకు అవి పనికిరాకపోవచ్చు.అదే కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే ఇలాంటి హఠాన్మరణాలను తప్పించే అవకాశం మన చేతుల్లోనే ఉంటుంది.అందువల్ల ఈ ముప్పు కారకాల్లో ఏ ఒక్కటి ఉందనుకు న్నా..తప్పనిసరిగా ప్రతియేటా సమగ్ర వైద్య పరీక్షలు, అందులోనూ గుండె వైద్య పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలని డాక్టర్ సాయి రవిశంకర్ వివరించారు.

# పాలమీగడ లాంటి అందం మీ సొంతం కావాలంటే ఇలా చేయండి!

పాలమీగడ చర్మ సౌందర్యానికి చాలా మంచిది. ఇది సహజమైన మాయిశ్చరైజర్, ఇది చర్మాన్ని మృదువుగా మరియు తేమగా ఉంచడానికి సహాయపడుతుంది. పాలమీగడలో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది, ఇది చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి ,చనిపోయిన చర్మ కణాలను తొలగించడానికి సహాయపడుతుంది. ఇది చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. పాలమీగడ ఫేస్ మాస్క్: పాలమీగడను వివిధ రకాలుగా ఉపయోగించవచ్చు. దీనిని నేరుగా చర్మంపై రాయవచ్చు లేదా ఇతర పదార్థాలతో కలిపి ఫేస్ మాస్క్‌గా ఉపయోగించవచ్చు. పాలమీగడ - తేనె కలిపిన ఫేస్ మాస్క్ చర్మాన్ని తేమగా ఉంచడానికి , ప్రకాశవంతం చేయడానికి సహాయపడుతుంది. పసుపు - పాలమీగడ తో చేసిన ఫేస్ మాస్క్ మొటిమలను నివారించడానికి , చర్మాన్ని శుభ్రంగా ఉంచడానికి సహాయపడుతుంది. పాలమీగడ-శనగపిండి తో చేసిన ఫేస్ మాస్క్ చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి, మచ్చలను తగ్గించడానికి సహాయపడుతుంది. 47 ఏళ్ల ముసలి సీఎంను రహస్యంగా పెళ్లి చేసుకున్న



నందమూరి హీరోయిన్ యవ్వనంగా కనిపించేలా: పాలమీగడను ఉపయోగించే ముందు, మీ చర్మంపై చిన్న ప్రదేశంలో పరీక్షించడం మంచిది. మీకు ఎలాంటి అలెర్జీలు లేవని నిర్ధారించుకున్న తర్వాత, మీరు దానిని మీ ముఖానికి , మెడకు రాయవచ్చు. పాలమీగడను మీ చర్మంపై 15-20 నిమిషాల పాటు ఉంచండి, ఆపై గోరువెచ్చని నీటితో కడిగేయండి. ఇలా తరచూ చేయడం వల్ల చర్మాన్ని తేమగా ఉంచుతుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. మొటిమలను నివారిస్తుంది. చర్మంపై మచ్చలను తగ్గిస్తుంది. చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది. చర్మాన్ని మృదువుగా చేస్తుంది. చర్మాన్ని యవ్వనంగా కనిపించేలా చేస్తుంది.అయితే పాలమీగడను ఉపయోగించేటప్పుడు కొన్ని విషయాలు గుర్తుంచుకోవాలి. ముఖ్యంగా పాలమీగడను తాజాగా ఉపయోగించండి. పాలమీగడను మీ చర్మంపై ఎక్కువసేపు ఉంచవద్దు. పాలమీగడను ఉపయోగించిన తర్వాత మీ చర్మాన్ని తేమగా ఉంచండి. దీనిని ఉపయోగించే ముందు ముఖ్యంగా మీ చర్మాన్ని శుభ్రంగా ఉంచండి. మీ చర్మాన్ని సూర్యుని నుండి రక్షించండి.ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. తగినంత నిద్ర పొందండి. మీరు పాలమీగడను ఉపయోగించడం గురించి మరింత సమాచారం తెలుసుకోవాలనుకుంటే చర్మ నిపుణుడిని సంప్రదించవచ్చు.

## మార్కెట్

### స్టాక్ మార్కెట్లలో ఏ స్టాక్ ఎప్పుడు పెరుగుతుందో ఊహించడం కష్టం

అయితే మార్కెట్లను జాగ్రత్తగా గమనిస్తూ సరైన పద్ధతిలో ఆర్థిక నిపుణుల సలహా తీసుకుంటూ ఇన్వెస్ట్ చేయడం వల్ల దీర్ఘకాలంలో లాభాలు అందుకునే అవకాశం ఉంటుంది. అయితే షార్ట్ టర్మ్ కంటే లాంగ్ రన్‌లో స్టాక్ మార్కెట్లలో అద్భుతమైన లాభాలు అందుకునే అవకాశం ఉంటుందని చెప్పొచ్చు. దీర్ఘకాలంలో అయితే కంపెనీలు ప్రకటించే బోనస్ షేర్లు, డివిడెండ్లు, షేర్ల బైబ్యాక్ వంటి వాటితో అదనంగా లాభాలు అందుకోవచ్చని చెప్పొచ్చు. ఇంకా ఆయా కంపెనీలకు సంబంధించిన ఫలితాలు, ప్రకటనలు, పెట్టుబడి వ్యూహాలు, ప్రణాళికలు ఇలా అన్నీ ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సరైన సమయంలో సరైన స్టాక్ ఎంచుకోవాల్సి ఉంటుంది.ఇప్పుడు ఇన్వెస్టర్లకు మంచి లాభాల్ని అందించిన ఒక మల్టీబ్యాగర్ స్టాక్ గురించి తెలుసుకుందాం. ఏదో స్టాక్‌లో ఇన్వెస్ట్ చేశామా.. బయటికి వచ్చామా అన్నట్లు కాకుండా.. ఓపికతో ఎదురుచూడాలి. అప్పుడు మాత్రమే మంచి లాభాలు అందుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పొచ్చు. ఇలాంటి ఒక స్టాక్ నెట్‌వర్క్ లిమిటెడ్. ఇది గత కొన్నేళ్లుగా ఇన్వెస్టర్లకు అద్భుత స్థాయిలో రిటర్న్స్ అందించింది.ఏడాది కిందట కూడా ఈ స్టాక్ ధర కేవలం రూ. 65790 స్థాయిలో ఉండగా.. ఫిబ్రవరి 7న (శుక్రవారం) షేరు రూ. 2,423 స్థాయికి పెరిగిందంటనే అర్థం చేసుకోవచ్చు ఇన్వెస్టర్లకు ఏ స్థాయిలో లాభాలు అందించిందో. ఈ సమయంలో 268 శాతం పుంజుకుంది. ఇక గత 6 సంవత్సరాల వ్యవధిలో చూసినట్లయితే 5,650 పుంజుకోవడం విశేషం. ఈ క్రమంలోనే ఆరేళ్ల కిందట ఈ స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడి పెట్టిన వారికి ఇప్పుడు ఏకంగా రూ. 60.57 లక్షలు అందించడం విశేషం. సరైన స్టాక్ సరైన సమయంలో ఎంచుకొని ఇన్వెస్ట్ చేస్తే రిటర్న్స్ ఎలా వస్తాయో నిరూపించింది స్టాక్.లిస్టయి ఉన్న ఈ స్టాక్.. ఏఐ ఫోకస్డ్ హైపర్‌స్కేల్ క్లౌడ్ ప్లాట్‌ఫారంపై పనిచేస్తుంది. ఇటీవల ఏఐ మార్కెట్‌కు మంచి డిమాండ్ నెలకొన్న సంగతి తెలిసిందే. 2023లో దీని విలువ 110-130 బిలియన్ డాలర్లుగా అంచనా వేయగా.. 2027 కల్లా ఇది రెట్టింపునకు మించి అంటే 320-380 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు.ఫిబ్రవరి 7న అంటే గత వారం వరకు పెర్ఫామెన్స్ మనం చూడగా.. ఇవాళ ఫిబ్రవరి 10న మాత్రం స్టాక్ 5 శాతం లోయర్ సర్క్యూట్ కొట్టింది. ప్రస్తుతం రూ. 2187.45 గా ఉంది. స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ. 5,487.65 కాగా.. 52 వారాల కనిష్ఠ ధర రూ. 772.35 గా ఉంది. మార్కెట్ విలువ రూ. 4.36 వేల కోట్లుగా ఉంది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు మాత్రం 40 శాతానికిపైగా పడిపోయింది. అందుకే కనిష్ఠ స్థాయిల వద్ద దీనిని కొనుగోలు చేసేందుకు చూస్తున్నారు ఇన్వెస్టర్లు.

# ఉద్యోగులకు ఈపీఎఫ్ఓ మరోసారి అవకాశం

*ఉద్యోగులకు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఈపీఎఫ్ఓ మరోసారి అవకాశం కల్పించింది. ఈఎల్ఐ స్కీమ్ ద్వారా నెల జీతం ఉచితంగా పొందవచ్చు. ఇందుకు యూఏఎన్ యాక్టివేషన్ గడువును మరోసారి పొడిగించింది. ఫిబ్రవరి 15వ తేదీ వరకే అవకాశం ఉంటుంది. మరి వెంటనే మీ యూఏఎన్ యాక్టివేట్ చేసుకోండి.*




ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ మరోసారి కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తోన్న ప్రోత్సాహకాలను అర్హులైన వారికి చేర్చేందుకు మరోసారి అవకాశం కల్పించింది. యూఏఎన్ యాక్టివేషన్, బ్యాంక్ ఖాతాతో ఆధార్ లింక్ సంబంధించిన గడువును మరోసారి పొడిగించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి కేంద్ర ప్రభుత్వం ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ద్వారా కల్పిస్తోన్న ప్రోత్సాహల కోసం సదరు అర్హులైన ఉద్యోగులు తమ యూఏఎన్ యాక్టివ్‌లో ఉంచుకోవాలని కోరింది. యూఏఎన్ యాక్టివేషన్ కోసం మరో అవకాశం ఇచ్చింది. యూఏఎన్ యాక్టివేషన్ గడువును ఫిబ్రవరి 15, 2025 వరకు పొడిగించింది.యూఏఎన్ యాక్టివేషన్, బ్యాంక్ అకౌంట్ ఆధార్ సీడింగ్ గడువు ఇప్పుడు ఫిబ్రవరి 15 వరకు ఉంటుంది. ఆలోపు యాక్టివేట్ చేసుకున్న వారికి ఈపీఎఫ్ఓ ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ద్వారా ఆర్థిక సాయం లభిస్తుంది. ఈ స్కీమ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి ఒక నెల జీతం ప్రోత్సాహకంగా అందిస్తోంది. ఈ మేరకు గడువు పొడిగిస్తున్నట్లు ఫిబ్రవరి 2, 2025 రోజునే కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ ఓ సర్క్యూలర్ జారీ చేసింది. కంపెనీల యాజమాన్యాలు ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరింది. అర్హులైన వారికి ఈఎల్ఐ బెనిఫిట్స్ లభించేలా యూఏఎన్ యాక్టివేట్ చేసేందుకు కృషి చేయాలని కోరింది.ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకాన్ని బడ్జెట్ 2024లోనే ప్రకటించింది కేంద్ర ప్రభుత్వం. ఇందులో రెండు కేటగిరీలో ఉంటుంది. స్కీమ్ ఏ ద్వారా కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి ఒక నెల శాలరీ ఆర్థిక సాయం అందిస్తారు. స్కీమ్ బీ ద్వారా తయారీ రంగంలోని కంపెనీలు కొత్తగా ఉద్యోగాలు కల్పిస్తే వాటికి ప్రోత్సాహకాలు ఇస్తారు. స్కీమ్ సీ ద్వారా అదనపు ఉద్యోగాలు కల్పించిన కంపెనీలకు ప్రోత్సాహ కాలు కల్పిస్తారు.

**యూఏఎన్ యాక్టివేట్ ప్రాసెస్ ఇదే..**

ముందుగా ఈపీఎఫ్ఓ మెంబర్ పోర్టల్ www.epfindia.gov.inలోకి వెళ్లాలి అవర్ సర్వీసెస్ సెలెక్ట్ చేయాలి. ఆ తర్వాత ఫర్ ఎంప్లాయీస్ ఆప్షన్ ఎంచుకోవాలి.

తర్వాత మెంబర్ యూఏఎన్ లేదా ఆన్‌లైన్ సర్వీసెస్ పై క్లిక్ చేయాలి. కొత్త పేజీ వస్తుంది. అందులోని ఇంపార్టెంట్ లింక్స్‌లో యాక్టివేట్ యువర్ యూఏఎన్ పై క్లిక్ చేయాలి. మీ యూఏఎన్, పేరు, పుట్టిన తేదీ, మొబైల్ నంబర్ వంటి వివరాలు ఎంటర్ చేసి క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి గెట్ ఆథరైజేషన్ పిన్ పై క్లిక్ చేయాలి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కి ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేయాలి. ఐ అగ్రీపై క్లిక్ చేసి వాలిడేట్ ఓటీపీ అండ్ యాక్టివేట్ యూఏఎన్ పై క్లిక్ చేస్తే సరిపోతుంది.

# మ్యూచువల్ ఫండ్స్‌లో మరో 6 కొత్త స్కీమ్స్

స్టాక్ మార్కెట్లో నేరుగా పెట్టుబడి పెట్టలేని వారికి మ్యూచువల్ ఫండ్స్ సరైన ఎంపిక. మ్యూచువవల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయడం సులభంగా ఉండడమే కాకుండ నష్ట భయం తక్కువగా ఉంటుంది. నిపుణులైన ఫండ్ మేనేజర్ల ఆధ్వర్యంలో నిర్వహణ ఉంటుంది. ఇటీవలి కాలంలో చాలా మంది ముఖ్యం యువత ఎక్కువగా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులను పెడుతున్నారు. దీంతో నెల నెల కోట్ల రూపాయలు మ్యూచవల్ ఫండ్స్‌లోకి వస్తున్నాయి. అలాగే కొత్త వారితో పాటు ఇప్పటికే ఇన్వెస్ట్ చేస్తున్న వారిలో చాలా మంది న్యూ ఫండ్ ఆఫర్ కోసం చూస్తుంటారు. అసెట్ మేనేజ్మెంట్ సంస్థలు సైతం మార్కెట్ పరిస్థితులను బట్టి హైరిటర్న్స్ అందించేలా సరికొత్త ఫండ్స్‌తో వస్తుంటాయి. అదే విధంగా ఈ వారం సైతం 6 కొత్త ఫండ్స్ అందుబాటులోకి వస్తున్నాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

నిప్పాన్ ఇండియా యాక్టివ్ మూమెంటమ్ ఫండ్.. నిప్పాన్ ఏఎంసీ నుంచి కొత్త ఫండ్ నిప్పాన్ ఇండియా యాక్టివ్ మూమెంటమ్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ కోసం వచ్చింది. ఈ న్యూ ఫండ్ ఆఫర్ సబ్‌స్క్రిప్షన్ ఫిబ్రవరి




10వ తేదీన మొదలై ఫిబ్రవరి 24వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది.యూనియన్ మ్యూచువల్ ఫండ్స్ నుంచి రెండుప్రముఖ ఏఎంసీ యూనియన్ మ్యూచవల్ ఫండ్స్ నుంచి రెండు కొత్త ఫండ్స్ అందుబాటులోకి వచ్చాయి. యూనియన్ గోల్డ్ ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ యూనియన్ గోల్డ్ ఈటీఎఫ్ ఫండ్స్ సబ్‌స్క్రిప్షన్ ఫిబ్రవరి 10వ తేదీనే మొదలవుతోంది. ఈ స్కీమ్స్‌లో ఒకటి ఫిబ్రవరి 17వ తేదీ వరకు అందుబాటులో ఉండగా మరొకటి ఫిబ్రవరి 20వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది.

**ఎడెల్వైస్ నుంచి న్యూ ఫండ్ ఆఫర్:**

ద ఎడెల్వైస్ క్రిసిల్ ఐబీఎక్స్ ఏఏఏ బాండ్ ఎన్‌బీఎఫ్‌సీ హెచ్‌ఎఫ్‌సీ జూన్ 2027 ఇండెక్స్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఫిబ్రవరి 10వ తేదీన మొదలవుతోంది. ఈ స్కీమ్ సబ్‌స్క్రిప్షన్ ఫిబ్రవరి 17వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది.ఏంజెల్ వన్ నుంచి రెండుఇక ప్రముఖ ఏఎంసీ ఏంజెల్ వన్ నుంచి రెండు కొత్త స్కీమ్స్ వస్తున్నాయి. ఈ స్కీమ్స్ సబ్‌స్క్రిప్షన్ ఫిబ్రవరి 10వ తేదీనే మొదలవుతోంది.

### ఉద్యోగులకు

## దిగ్గజ టెక్ సంస్థ షాక్

### ఒక్కసారే 4000 మంది తొలగింపు!




దిగ్గజ టెక్ సంస్థ మెటా ప్లాట్ ఫామ్స్ మరోసారి షాకింగ్ నిర్ణయం తీసుకుంది. భారీగా ఉద్యోగుల తొలగింపులకు సిద్ధమైంది. ఈసారి ఏకంగా 4 వేల మందికి పింక్ స్లిప్స్ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 10నే ఉద్యోగులకు మెమోలు అందించనుందని పలు మీడియా నివేదికుల చెబుతున్నాయి. ఆ వివరాలు తెలుసుకుందాం. ప్రపంచ స్థాయి టెక్ దిగ్గజం, ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా ప్లాట్ ఫామ్స్ తమ ఉద్యోగులకు షాకిచ్చింది. మరోసారి భారీగా తొలగింపులకు సిద్ధమైంది. ఈసారి సంస్థలోని మొత్తం ఉద్యోగుల్లో 5 శాతం మేర తొలగిస్తున్నట్లు తెలుస్తోంది. అంటే దాదాపు 4000 మందిపై ప్రభావం పడనుందని అంతర్జాతీయ మీడియాలు పేర్కొంటున్నాయి. ఫిబ్రవరి 10వ తేదీనే లేఆఫ్స్‌కి సంబంధించిన మెమోలు ఉద్యోగులు అందించనున్నారని సమాచారం. ఇందుకు సంబంధించిన ఓ మెమో లీకైనట్లు బిజినెస్ ఇన్‌సైడర్ న్యూస్ సంస్థ ఓ కథనం ప్రచురించింది.కంపనీలో పని తీరు సరిగా లేని ఉద్యోగులను తొలగిస్తున్నట్లు మెటా వర్గాలు తెలిపినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ ఏడాది మెటో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోసం భారీగా పెట్టుబడి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ కారణంగానే ఒక్కసారిగా భారీ లేఆఫ్స్‌కి తెరతీసినట్లు టెక్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ నిర్ణయంతో కంపెనీలోని 5 శాతం మంది ఉద్యోగులపై ప్రభావం పడనుంది. ఈ విషయంపై గత నెలలో సిబ్బందితో మాట్లాడిన కంపెనీ సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ క్లారిటీ ఇచ్చారు. సరైన పని తీరు లేని వారిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆసియా, ఆఫ్రికా, యూరప్ సహా అంతర్జాతీయంగా మొత్తం 12 దేశాల్లో ఈ లేఆఫ్స్ ఉంటాయని కంపెనీ వర్గాలు తెలిపాయి. అయితే, ఉద్యోగాలు కోల్పోయిన వారికి సంస్థ నుంచి అందాల్సిన ఆర్థిక, వృత్తి పరమైన సహాయం అందుతుందని మార్క్ జుకర్‌బర్గ్ తెలిపారు. ఈసారి 3000 మంది ఉద్యోగులను తొలగిస్తున్నారని తొలుత వార్తలు వచ్చాయి. ఆ తర్వాత ఆ సంఖ్య 4 వేలకు చేరినట్లు తెలుస్తోంది. భారీగా లేఆఫ్స్ చేపట్టడం టెక్ ఉద్యోగుల్లో మళ్లీ ఆందోళనలు పెంచుతోంది.కోవిడ్-19 మహమ్మారి విజృంభణ తర్వాత టెక్, ఐటీ ఇండస్ట్రీలో భారీగా లేఆఫ్స్ జరిగిన సంగతి తెలిసిందే. అయితే, గతేడాది నుంచి కాస్త కోలుకున్నప్పటికీ ఉద్యోగుల్లో మాత్రం ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే దిగ్గజ టెక్ సంస్థలైన మైక్రోసాఫ్ట్, అమెజాన్, సేల్స్ ఫోర్స్ వంటి ఇతర సంస్థలు వేలాది మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించడం గమనార్హం. దీంతో మరోసారి టెక్ ఉద్యోగుల భవిష్యత్తు అయోమయంలో పడిపోయిందని చెప్పవచ్చు. చాలా సంస్థలు ఉద్యోగుల పనితీరుపై ఫోకస్ పెట్టాయి. సరిగా లేని ఉద్యోగులను ఇళ్లకు పంపించేస్తున్నాయి.

## పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని ఫిబ్రవరి 11(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని పట్టణానికి చెందిన మంథని ప్రభాకర్ గుండె( బైపాస్ సర్జరీ) వైద్య చికిత్సకు సంబంధించి 2 లక్షల50వేలు ఎల్ ఓ సి మంజూరు చేయించారు. మంథని ప్రభాకర్ నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తము వీరికి 2,50,000 రూపాయలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు మంగళవారం వారికి ఎల్ ఓ సి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## శారీరక, మానసిక దృఢత్వంతో ఛాంపియన్ షిప్ మెడల్స్ సాధ్యం...!!!

### -రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి

### -ట్రూ ఫిట్" పర్ఫెక్ట్ ప్లేస్ ఫర్ బాడీ ఫిట్




**గోదావరిఖని: ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** బాడీబిల్డింగ్ ప్రయాణం.. గమ్యం కాదు అని రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి అన్నారు. ఈ మేరకు మంగళవారం రామగుండంలోని ట్రూ ఫిట్ జిమ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంధ్యారాణి పాల్గొని బాడీ బిల్డర్, విజేత ముజమ్మిల్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ.ఈనెల 10వ తేదీ సోమవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో షఫీ సమీ క్లాసిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో ముజమ్మిల్ పాల్గొని ఐదవ స్థానంలో నిలివడం అభినందనీయమని అన్నారు. శారీరక, మానసిక దృఢత్వంతో ఛాంపియన్ షిప్ మెడల్స్ సాధ్యమని తెలిపారు. ఓర్పు, అభిరుచి, పట్టుదలతో కాంపిటీషన్లలో విజేతలుగా నిలవవచ్చని అన్నారు. "ట్రూ ఫిట్" పర్ఫెక్ట్ ప్లేస్ ఫర్ బాడీ ఫిట్ అని జిమ్ కోచ్, నిర్వాహకులను ప్రశంసించారు బిజెపి నేత సంధ్యారాణి. ఈ కార్యక్రమంలో షకీల్,సుధాకర్,దాసరి రాయలింగు,సింగం కిరణ్,ఆముల శ్రీనివాస్,ఆముల చరణ్,ప్రణయ్ గౌడ్,సమీర,ప్రవళిక,స్మీత,ప్రణయ తదితరులు పాల్గొన్నారు...

## జిల్లా కేబినెట్ జాయింట్ సెక్రెటరీగా రాచకట్ల నరసింహస్వామి ఎన్నిక



**పెద్దపల్లి ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** వాకర్స్ ఇంటర్నేషనల్ కేబినెట్ ఎన్నికల్లో 19 జిల్లాలకు జాయింట్ సెక్రటరీగా పెద్దపల్లి పట్టణానికి చెందిన రాచకట్ల నరసింహస్వామి ఎన్నికైనందుకు పట్టణంలోని పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఇందులో భాగంగా 19 జిల్లాల కేబినెట్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని టి.టి.డి,కళ్యాణ మండపంలో నిర్వహించారు.ఈ డిస్టిక్ కేబినెట్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు ఎం.భారతి చే ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ చీఫ్ కో, ఆర్డినేటర్స్ దేశిని లక్ష్మీనారాయణ, తటాక కుమారస్వామి,కూరాకుల భారతి,వాకర్స్ ఇంటర్నేషనల్ 303 వరంగల్ గవర్నర్ వాకర్ ఇంటర్నేషనల్ 303,19 జిల్లాల పరిధిలోని వాకర్ సంఘాల కార్యవర్గ ప్రతినిధులు వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ సెషన్ ఫలితాలలో రేస్ ప్రభంజనం



**కోదాడ ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** జాతీయస్థాయిలో ఇంజనీరింగ్ కోర్సుల ప్రవేశాల కొరకై జరిగిన జేఈఈ మెయిన్స్ సెషన్ఫలితాలు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మంగళవారం ప్రకటించింది. ఈ ఫలితాలలో కోదాడ రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ విద్యార్థులు ర్యాంకుల పరంగా ప్రభంజనం సృష్టించారు. 100 పర్సంటేలుకు గాను కళాశాలకు చెందిన ఎస్. దీక్షిత 98.79, పి. సూర్య ప్రకాష్, 98.43, ఎస్ డి హుజఫా98.34, టి.రోహిత్ రెడ్డి 98.02సాధించారు. ఈ సందర్భంగా అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి మాట్లాడుతూ మూడు జిల్లాల స్థాయిలో కార్పొరేట్ విద్యను అందిస్తూ ఎందరో విద్యార్థులను గత ఎనిమిది సంవత్సరాల నుండి రేస్ అకాడమీ నుండి ఐఐటి, ఎన్ఐటి, కళాశాలలో ఎందరో విద్యార్థులు సీట్లు పొందే విధంగా విద్యను అందిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులను, అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు.. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షునికి సత్కారం



**8ఇంక్లైన్ కాలనీ, ఫిబ్రవరి 11, నినాదం న్యూస్.:** ఆర్యవైశ్య మహాసభ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన నల్లమాచ ప్రభాకర్ ప్రమాణ స్వీకారోత్సవంలో చిరు సత్కారం చేసిన ఆర్యవైశ్య మహాసభ ఎనిమిదవ కాలనీ పట్టణ అధ్యక్షులు అనంతల రాజు, తాటి పెల్లి దేవయ్య మహాసభ నాయకులు.

## టీబీపై అవగాహన



**మంథని ఫిబ్రవరి 11( నినాదం న్యూస్):** ముత్తారం మండలం మచ్చుపేట సబ్ సెంటర్ పరిది లోని మచ్చుపేట లక్కారం గ్రామాలలో ప్రజలకు టీ బి పైన మంగళవారం అవగాహన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా టీబీ అనే వ్యాధి ఏ విధంగా వ్యాపిస్తుంది వ్యాధిని గుర్తించడం ఎలా వ్యాధి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రజలకు పోస్టర్ లు డిస్ప్లే చేసి ఒక్కొక్కటి గా వివరించారు. ముఖ్యం గా 60 సంవత్సరాలు పైబడిన వారికి షుగర్, వెయిట్ లాస్ గుట్కా, ఆల్కహాల్ వంటివి వాటిపై అవగాహన కల్పించారు. పౌష్టిక ఆహారం లోపం ఉన్న వారు సరైన ఆహారం తీసుకోవాలి.ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి బొల్లం దీప్తి,హెల్త్ అసిస్టెంట్ ఎం శ్రీనివాస్, ఏఎన్ఎం పుష్పలత, ఎస్ టి ఎస్ వరలక్ష్మి, వైద్య సిబ్బంది లతా కల్పన ప్రజలు పాల్గొన్నారు.

## సొంత అవసరాలకు అతి తక్కువ ధరకు మట్టి, మోరం తీసుకునేందుకు అనుమతి

- మట్టి,మోరం తరలింపుకు ట్రాక్టర్ రూ.200, టిప్పర్ కు రూ,800 వందల రుసుముతో అనుమతి మంజూరు
- ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అనుమతి
- దరఖాస్తు చేసుకున్న 24 గంటలలో అనుమతి మంజూరు



**పెద్దపల్లి,ఫిబ్రవరి11(నినాదం)**సామాన్య ప్రజలకు సొంత అవసరాల కోసం అవసరమైన మట్టి,మోరం తీసుకునేందుకు తహసీల్దారుల ద్వారా అతి తక్కువ ధరకు అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలకు సొంత ఇండ్ల నిర్మాణానికి అవసరమైన మట్టి,మోరం సరఫరాకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకున్నామని అన్నారు. జిల్లాల్లో మట్టి,మోరం తీసుకునేందుకు ఒక ట్రాక్టర్ 200 రూపాయలు,టిప్పర్ రూ,800 వందల రుసుము తహసిల్దార్ లకు చెల్లించి అనుమతి పొందాలని కలెక్టర్ తెలిపారు. మట్టి,మోరం అవసరమైన వారు మండల తహసిల్దార్ కార్యాలయంలో మట్టి అవసరం,ట్రిప్పుల వివరాలు, వాహన వివరాలు,డ్రైవర్ లైసెన్స్ కాపీ ను జత చేస్తూ దరఖాస్తు చేసుకుని ట్రాక్టర్ కు రూ,200 వందలు,టిప్పర్ రూ,800 వందల చొప్పున రుసుము చెల్లించిన 24 గంటల్లో అనుమతులు జారీ అవుతాయని అన్నారు.మట్టి తరలింపు స్థలం,తేదీ,సమయం, అనుమతించిన వాహనాలు వివరాలతో తహసిల్దార్ అనుమతులు జారీ చేస్తారని, తహసిల్దార్ జారీ చేసిన అనుమతి పత్రంతో సంబంధిత మండలంలో గుర్తించిన లోకల్ రిసోర్స్ వద్ద నుంచి మట్టి, మోరం ను తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు.మట్టి సొంత అవసరాలకు మాత్రమే వాడాలని, ఎక్కడా డంప్ లు సృష్టించడానికి వీలు లేదని,డంప్ చేసి ఇతర ప్రాంతాలకు తరలించాలని చూస్తే కఠిన చర్య లు తీసుకుంటామని,ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే మట్టి తరలించాలని, సాయంత్రం 5 తరువాత మట్టి తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.మట్టి తరలింపు కోసం వినియోగించే ట్రాక్టర్, టిప్పర్ ఓవర్ లోడ్ కావడానికి వీలు లేదని,డ్రైవర్ కు తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని,డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడానికి వీలు లేదని,వాహనానికి తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు అన్ని వైపులా అంటించాలని కలెక్టర్ అన్నారు.మండలాల్లో గుర్తించిన మట్టి లోకల్ రీసోర్స్ లలో సంబంధిత తహసిల్దార్లు ప్రత్యేకంగా సిబ్బంది కేటాయించి,ప్రతి రోజు తరలించే మట్టి వాహన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు.ప్రతి నెలా మట్టి తరలింపు వివరాలతో నివేదికను సంబంధిత తహసిల్దార్లు అందించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని టౌన్ ఫిబ్రవరి 11 (నినాదంన్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ తనదైన శైలిలో సహాయం చేస్తున్నారు. మంగళవారం మంథని పట్టణానికి చెందిన మంథని ప్రభాకర్ కు గుండె బైపాస్ సర్జరీ సమస్యకి సంబంధించి నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సహాయం నిమిత్తం తెలంగాణ ఐటీశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి బాధితుడి కి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి చెక్కును మంజూరు చేయించారు. మంత్రి ఆసుపత్రి సహాయకులు మహేందర్ ఆ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. వెంటనే స్పందించి ఆదుకున్నందుకు మంత్రి శ్రీధర్ బాబుకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు పైన ప్రశంసల వర్షం కురిపించారు.

## ఏటిసి సెంటర్ నిర్మాణాన్ని మార్చి 1 నాటికి పూర్తి చేయాలి



**పెద్దపల్లి, ఫిబ్రవరి11(నినాదం న్యూస్):** పెద్దపల్లి ఐటిఐ సెంటర్ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను మార్చి 1నాటికి పూర్తి చేయాలని లేబర్, ఎంప్లాయిమెంట్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ అన్నారు.మంగళవారం లేబర్, ఎంప్లాయి మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పెద్దపల్లి ఐటిఐ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా లేబర్ ,ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ మాట్లాడుతూ,6 ట్రేడ్ లతో యువతకు ఉపాధి శిక్షణ అందించేందుకు ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఏటిసి(అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్)భవన నిర్మాణ పనులను మార్చి 1,2025 నాటికి పూర్తి చేయాలని, నిర్మాణ పనులు పూర్తి చేసిన తర్వాత పరికరాలను అమర్చేందుకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ తెలిపారు.6 ట్రేడ్ కోర్సులకు సంబంధించి పరికరాలు ఐటిఐ కు చేరుకున్నాయని,భవన నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే సంబంధిత పరికరాలను ఇన్ స్టాల్ చేసి యువతకు శిక్షణ తరగతులు ప్రారంభించవచ్చని అన్నారు.భవన నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.పెద్దపల్లి ఐటిఐ కేంద్రం విద్యార్థులతో ఆయన ముచ్చటించారు.ఐటిఐ సెంటర్ కు ఉన్న విద్యుత్ బకాయిలు 15 లక్షల 80 వేల రూపాయలను త్వరలో మంజూరు చేస్తామని అన్నారు.ఐటిఐ సెంటర్ ప్రహరి కూడా మరమ్మత్తులకు ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.అనంతరం ఎటిసి సెంటర్ ప్రాంగణంలో కలెక్టర్ తో కలిసి ప్రిన్సిపల్ సెక్రెటరీ మొక్కలు నాటారు. ఈ పర్యటనలో ప్రిన్సిపాల్ సెక్రెటరీ వెంట ఐటిఐ ప్రిన్సిపాల్ బుచ్చిరెడ్డి వెంకటరెడ్డి,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నీటి కొరత, మౌళిక వసతులకోసం జీఎంకు నాయకుల వినతి



**8ఇంక్లైన్ కాలనీ, ఫిబ్రవరి 11, నినాదం న్యూస్ :** వేసవి నీటి దృశ్య ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో నీటి కొరత రాకుండా ఏర్పాట్లు చేయాలని మరియు ఇతర మౌలిక సౌకర్యాలపై ఆర్జీ టు జి ఎం బి వెంకటయ్య కి తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆర్జీ టు ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది. గత కొన్ని రోజులుగా 8ఇంక్లైన్ కాలనీ కార్మిక కుటుంబాలకు నీటి సరఫరా లో తీవ్రమైన అంతరాయం ఏర్పడి కార్మిక కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నాయని వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టి శుద్ధమైన తాగునీటిని రోజు సరఫరా అయ్యే విధంగా చూడాలని కోరారు, గోదావరిఖని నుండి 8 లైన్ కాలనీకి కోల్ కారిడార్ మరియు కాలనీ అంతర్గత రోడ్లు పూర్తిస్థాయిలో దెబ్బతిని డ్యూటీకి వచ్చేవారు ఇబ్బందులకు గురవుతున్నందున వెంటనే మరమ్మత్తులు చేయాలని మరియు బరియల్ గ్రౌండ్ లో నీటి సౌకర్యం లైటింగ్ ఏర్పాటు చేయాలని, మరియు పోతన కాలనీ కమ్యూనిటీ హాల్లో ఆరు గెస్ట్ రూమ్ లు నిర్మించి త్వరితగతిన కార్మిక కుటుంబాల శుభకార్యాలకు అందుబాటులోకి తీసుకురావాలని, కాలనీ పోతన కాలనీలోని ఆర్వో ప్లాంట్ మెయింటెనెన్స్ లేకపోవడం వలన శుద్ధ జలం సరఫరా పూర్తిస్థాయిలో కాక ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే మరమ్మత్తులు చేపట్టే విధంగా చర్యలు గైకొనాలని కోరారు. కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు చెరుకు ప్రభాకర్ రెడ్డి ,కేంద్ర జాయింట్ సెక్రెటరీ బేతి చంద్రయ్య, అబ్బు శ్రీనివాసరెడ్డి, కేంద్ర కమిటీ సభ్యులు కూర తిరుపతి అనిల్ రెడ్డి, బేతి రవితేజ, దాసరి శ్రీనివాస్, వెంకటేష్, ఏరియా కమిటీ సభ్యులు శ్రీకాంత్, కమలాకర్ పాల్గొన్నారు.

### పోలీస్ స్టేషన్ పక్కన

## అక్రమ కట్టడం కూల్చినా కట్టేస్తున్నారు






### అక్రమ కట్టడాలకి అడ్డుకట్టేది?

**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** ఎన్నికల విధుల్లో అధికారులంతా నిమగ్నమయ్యారు. ఇదే అదునుగా భావించి అక్రమార్కులు ప్రభుత్వ భూములను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణంలోని ప్రభుత్వ స్థలంలో జోరుగా అక్రమాలు కొనసాగు తున్నాయి. పలుమార్లు కూల్చివేతలు చేపట్టిన కబ్జాదారులు తమ పని చేసుకుంటూ పోతున్నారు. కూల్చివేసిన నిర్మాణాల స్థానంలోనే నూతన కట్టడాలు చేపడుతూ కోట్ల విలువైన స్థలాలను అన్యాక్రాంతం చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలను కాపాడటంలో అధికారులు విఫలమవుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జాతీయ రహదారి 63 ఆనుకొని పోలీస్ స్టేషన్ పక్కన ప్రభుత్వం స్థలం సర్వే నం.64లో గతంలో ప్రహరీ ఏర్పాటు చేశారు. దీంతో రెవెన్యూ అధికారులు స్పందించి కూల్చివేశారు. కూల్చి వేసిన ప్రదేశంలో మళ్లీ జనవరి 29న రాత్రికి రాత్రి మళ్లీ ప్రహరీ నిర్మించారు. 31న అధికారులు స్పందించి కూల్చివేశా రు. అయినప్పటికీ రెండు రోజుల తర్వాత మళ్లీ ప్రహరి నిర్మించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ స్థలాల చుట్టూరా కంచెలు ఏర్పాటు చేసి కాపాడాలని కోరుతున్నారు.

**పోలీస్ స్టేషన్ పక్కన..**

నస్పూర్ లోని సర్వే నెంబర్ 64 లో ఏర్పాటు చేసిన ప్రహరీ పోలీస్ స్టేషన్ పక్కనే జాతీయ రహదారికి అనుకోని రాత్రికి రాత్రి దర్జాగా ఏర్పాటు చేయడం చర్చనీయాంశమైంది. అక్రమ కట్టడాలు కూల్చివేతలో టాస్క్ ఫోర్స్ టీం సభ్యుల్లో పోలీసులు సైతం ఉన్నారు. కట్టడాలు కూల్చివేతలో ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా రక్షణ కల్పిస్తూ ప్రముఖ పాత్ర వహిస్తారు. పోలీస్ స్టేషన్ పక్కనే రాత్రి రాత్రి నిర్మాణం జరిగితే పోలీసులకు ఎలాంటి అనుమానాలు రాలేదని ప్రజల ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ చూస్తే కనీసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అంటున్నారు. జాతీయ రహదారిపై నిత్యం రాకపోకలు సాధించే ప్రధాన రహదారి పక్కన బహిరంగంగా అక్రమ కట్టడం చేపట్టి వారం రోజులు గడిచిన ఇప్పటివరకు ఏలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలంలో వెలిసిన ప్రహరిని తొలగించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బైండోవర్..

**మంథని ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** ముత్తారం మండల తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి ఎదుట నాటు సారా విక్రయిస్తున్న ముగ్గురిని బైండోవర్ చేశారు. ఎక్సైజ్ ఎస్సై సాయికుమార్ తెలిపిన వివరాల ప్రకారం ముత్తారం మండలంలో ని అడవి శ్రీరాంపూర్ మచ్చుపేట మైదా బండ ఇప్పలపల్లి కేసనపల్లి పారుపల్లి సీతంపల్లి గ్రామాల్లో దాడులు నిర్వహించామని ఈ దాడుల్లో గుడుంబా విక్రయిస్తున్న వారిని అదుపులోకి తీసుకోనీ వారిని మంగళవారం తహసిల్దార్ ఎదుట లక్ష రూపాయల పూచీకత్తుతో బైండవర్ చేసినట్లు తెలిపారు. మండలంలో నాటుసారా బెల్ట్ షాపులు నడిపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సృజనాత్మకత పెంపొందించుకోవాలి



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 11(నినాదం న్యూస్):** విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలని నస్పూర్ మండల విద్యాధికారి దామోదర్ పేర్కొన్నారు. సీసీసీలోని రెయిన్ బో పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన పలు నమూనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదిలో నేర్చుకున్న విజ్ఞానాన్ని ఉపయోగించి విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పరిశోధన, ప్రాజెక్టులు రూపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ముఖ్య వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ఆసక్తిగల వారిని ప్రోత్సహిస్తే అద్భుత ఆవిష్కరణలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించిన పాఠశాల ప్రిన్సిపాల్ రజని, కరెస్పాండెంట్ అమన్ ప్రసాద్ ను అభినందించారు.

## సాఫ్ట్వేర్ కోర్సులపై అవగాహన సదస్సు




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సాఫ్ట్వేర్ కోర్సులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సదస్సుకు ముఖ్యవక్తగా హాజరైన సెంటర్ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయ్మెంట్,హైదరాబాద్, టెక్నికల్ డైరెక్టర్ మంచికట్ల అనిల్ కుమార్(ఐఐటి,రూర్కి) మాట్లాడుతూ లేటెస్ట్ సాఫ్ట్వేర్ కోర్సులైన పైథాన్,మెషిన్ లర్నింగ్ ,డాటా సైన్స్ మొదలగు వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం సాఫ్ట్వేర్ రంగంపై ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రభావం ఎక్కువగా ఉందని, రాబోయే రోజుల్లో ఆధునిక కంప్యూటర్ కోర్సులు అభ్యసిస్తేనే సాఫ్ట్వేర్ రంగంలో రాణించగలుగుతామని సూచించారు. ఈ సందర్భంగా సాఫ్ట్వేర్ రంగం- కెరీర్ పై విద్యార్థుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కే శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్ కెరీర్ గైడెన్స్ సెల్ ఇంచార్జ్ డాక్టర్ డి. లక్ష్మీనరసింహం అకాడమిక్ కోఆర్డినేటర్, డి. జనార్దన్,వసుంధర డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు జాడి శ్యాంరావ్, రాజనర్సయ్య విద్యార్థులు పాల్గొన్నారు.



